మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్ నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )
Ph: 9440032006

| రాజన్న సిరిసిల్ల | సోమవారం | 24.08.2026 | సంపుటి : 01 | సంచిక : 235 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | MONDAY | 24.08.2026 | Volume : 01 | Issue : 235 | Pages : 12 | Cost : 2/- |

## తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను
# ప్రచారం చేయండి

**● లండన్‌లో తెలుగు ప్రవాసులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు**




**హైదరాబాద్, ఆగస్టు 23:** తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేయాలని లండన్‌లోని తెలుగు ప్రవాసులకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి ఆదివారం లండన్‌లోని తెలుగు ప్రవాసులతో సమావేశమయ్యారు. తెలంగాణ అభివృద్ధి, భవిష్యత్ ప్రగతిపై ఈ సందర్భంగా వారితో చర్చించారు. తెలంగాణ అభివృద్ధిలో ప్రవాసులు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రచారం చేస్తూ, రాష్ట్రానికి రాయబారులుగా నిలవాలని కోరారు. డిసెంబర్‌లో హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌కు హాజరుకావాలని కోరారు. పెట్టుబడుల కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతున్నామన్నారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రవా సాంధ్రులు సహకారాన్ని అందించాలని కోరారు.అన్ని విషయాలపై మాట్లాడుతూ కేంద్ర విదేశీ వ్యవహారాల మిగతా2లో...

## కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్
# సమరభేరి



- సెప్టెంబర్ 2 నుంచి రాష్ట్రవ్యాప్త నిరసనలు
- బాకీ కార్డు పేరుతో వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు

**హైదరాబాద్, ఆగస్టు 23:** వంద రోజుల్లోనే ఆరుగ్యారంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులైనా అమలు చేయకుండా ప్రజలను దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ సమరభేరి మోగించనుంది. కాంగ్రెస్ మోసాన్ని ప్రజల్లో ఎండగట్టేందుకు కార్యాచరణను సిద్ధం చేసింది. వచ్చేనెల రెండు నుంచి వారంరోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ సీనియర్ నాయకులు, మిగతా2లో...



## లిక్కర్ రవాణా కేసు..

**ఎపి మాజీ మంత్రి కారుమూరి అరెస్టు**

**హైదరాబాద్, ఆగస్టు 23:** వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం రవాణా కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ మంత్రి వైసిపి నేత కారుమూరి నాగేశ్వరరావు అరెస్ట్ అయ్యారు. ఇడి అధికారులు ఆయన్ను అరెస్ట్ చేశారు.
మిగతా2లో...

## మళ్లీ దేశవ్యాప్త
# ఆందోళనకు సిద్ధం

**కేంద్రం ఇచ్చిన హామీల అమలుపై నేడు సమీక్ష**

**ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణ, పరిహారం అంశాల్లో పురోగతి లేదు : సీజేపీ**




**ముంబయి ఆగస్టు 23:** కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై అసంతృప్తి వ్యక్తం చేసిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)మరోసారి ఉద్యమ బాట పట్టేందుకు సిద్ధమవుతోంది. జులై 25న దేశవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనను విరమించినప్పటికీ... కేంద్రం నుంచి హామీల అమలుపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి
మిగతా2లో...

## జమిలికి ఎన్డీఏ
# కసరత్తు!

● కూటమి అధికారంలో ఉన్న 22 రాష్ట్రాలు, యూటీల్లో అసెంబ్లీలు ముందుగానే రద్దు ● ప్రణాళికలు రచిస్తోన్న బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ● ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల నుంచి తీవ్ర వ్యతిరేకత ● రాజకీయ వర్గాల్లో మరోసారి తీవ్ర చర్చ ● ఈ ఏడాది శీతాకాల సమావేశాల్లో నివేదిక సమర్పించే అవకాశం ● 2029లోనే 'వన్ నేషన్.. వన్ ఎలక్షన్'కు సమాలోచనలు


2లో

## ఆటో కార్మికుల సమస్యలు
# పరిష్కరిస్తాం

- సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తున్నాం : మంత్రి పొన్నం



2లో

## నాసిరకం యూనిఫారాలపై
# విచారణ జరపాలి

- మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్



**హైదరాబాద్, ఆగస్టు 23:** నాసిరకం యూనిఫారాల పంపిణీపై విచారణ జరపాలని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి టి హరీశ్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాట్లాడితే ప్రపంచ స్థాయి విద్యా వ్యవస్థ అనే సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీసం నాణ్యమైన యూనిఫారాలు ఇవ్వలేని దుస్థితిలో ఉన్నారా?అని ప్రశ్నించారు. విద్యార్థులకు నాసిరకం యూనిఫారాల పంపిణీపై హరీశ్‌రావు ఆదివారం ఎక్స్ ద్వారా స్పందించారు. ఇదేనా అంతర్జాతీయ ప్రమాణాలు రేవంత్ రెడ్డి?అని అడిగారు. ఒకచోట యూనిఫారాలు అందలేదనీ, అందినచోట కొలతలు సరిగ్గా లేవనీ, కుట్లు ఊడిపోతున్నా యని తెలిపారు. ఉతికితే రంగులు వెలిసిపోతున్నాయనీ, రెండు జతలు ఇవ్వాల్సి ఉండగా, చాలా చోట్ల ఒక్క జత కూడా పూర్తిగా అందలేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి గుజరాత్ దళారులపై ఉన్న ప్రేమ తెలంగాణ చేనేత కార్మికులపై లేదని తెలిపారు. చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేలా స్థానికంగా యూనిఫారాల తయారీకి ప్రాధాన్యత ఇవ్వాల్సింది పోయి కమీషన్ల కోసం మిగతా2లో...

## తెలంగాణలో మూడు రోజులపాటు
# భారీ వర్షాలు..


2లో



2లో

# దక్షిణాదికి ధరల దడ

**నిత్యం పెరుగుతున్న బియ్యం, పాలు, చక్కెర, సన్‌ఫ్లవర్ ఆయిల్ ధరలు**

**గత రెండేండ్లలో భారీగా పెరుగుదల**

**సామాన్యుడి జేబుకు భారీ చిల్లు**

# కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాప్రతినిధులు, రాష్ట్ర కమిటీతో ఆదివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులంతా ఏకతాటిపైకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఎండగట్టేలా కార్యాచరణను విజయవంతం చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. వంద రోజుల్లో అమలు చేస్తామన్న హామీలేవీ సంపూర్ణంగా నెరవేర్చలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు 420 హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. వెయ్యి రోజులు పూర్తయినా హామీలను సంపూర్ణంగా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.

ప్రభుత్వ పరిపాలనా వైఫల్యం, అవినీతి, అరాచకాల పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా ప్రజలను మోసం చేసిందో ప్రతి వర్గానికి అర్థమయ్యేలా వివరించేందుకు వచ్చేనెల రెండు నుంచి భారీ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

కార్యక్రమాలు కేవలం హామీల చుట్టూ కాకుండా ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక చోటుచేసుకున్న వైఫల్యాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ప్రధానంగా ప్రస్తావించాలని సూచించారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీల బకాయిలను మరోసారి 'బాకీ కార్డుల' రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. రైతు కూలీలు, వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, యువతకు ప్రతి నెలా ఇస్తామన్న ఆర్థిక సహాయం ఎంత మేరకు పేరుకు పోయిందో ఈ బాకీ కార్డుల ద్వారా ప్రజలకు గుర్తు చేయాలని పిలుపునిచ్చారు.

వారం రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ల మాజీ చైర్మెన్లు, జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్లు సహా అన్ని స్థాయిల నాయకులు పాల్గొనాలని కోరారు. నిరసన కార్యక్రమాలను వినూత్నంగా నిర్వహించాలని సూచించారు.

# మళ్లీ దేశవ్యాప్త ఆందోళనకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం అందలేదని పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలో సోమవారం జాతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించి తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకోనున్నట్టు వెల్లడించింది. జులై 25న ఆందోళన విరమించే సమయంలో కేంద్రం తమకు పలు హామీలు ఇచ్చిందని సీజేపీ తెలిపింది. వాటి అమలు విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అధికారికంగా తమకు తెలియజేయలేదని పేర్కొంది. ప్రభుత్వం ఇచ్చిన మాటను నమ్మి ఉద్యమాన్ని విరమించామనీ, తమ విశ్వాసాన్ని బలహీనతగా భావించొద్దని సీజేపీ హెచ్చరించింది. హామీల అమలుకు అవసరమైన అన్ని చర్యలనూ పరిశీలిస్తామనీ, అందులో మరోసారి శాంతియుత మరోసారి శాంతియుత దేశవ్యాప్త ఆందోళన చేపట్టే అవకాశమూ ఉందని స్పష్టం చేసింది. కేంద్రం ఇచ్చిన హామీలను ఆలస్యం చేయడం, వేరే అర్థం చెప్పడం లేదా విస్మరించడం వంటి చర్యలను సహించబోమని హెచ్చరించింది. అలా జరిగితే దేశ యువతకు చేసిన వాగ్దానానికి ద్రోహంగా భావిస్తామని స్పష్టం చేసింది. **ఎఫ్ఐఆర్‌లపై సుప్రీంకోర్టులో విచారణ** ఇటీవల ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు జోక్యం కూడా కీలకంగా మారింది. ఆగస్టు 18న దేశవ్యాప్తంగా విద్యార్థులు, ఆందోళనకారులపై నమోదైన ఎఫ్ఐఆర్‌ల సమగ్ర జాబితాను సమర్పించాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని కోరినట్టు సీజేపీ తెలిపింది. సుప్రీంకోర్టు ఈ జాబితాను మూడుసార్లు కోరిందనీ, కేసులను కొట్టివేసేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద తన అధికారాలను వినియోగించే అంశాన్ని పరిశీలించేందుకు ఈ వివరాలు అవసరమని వివరించింది. అయితే కోర్టు పదేపదే కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆ జాబితాను అందజేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వలేదని ఆరోపించింది. **'యువతను మోసం చేస్తున్నారా?'** సుప్రీంకోర్టు విచారణ అనంతరం సీజేపీ ప్రతినిధి సౌరవ్ దాస్, న్యాయ వ్యవహారాల విభాగం బాధ్యురాలు రత్నా సింగ్ ప్రభుత్వ వైఖరిపై ఆందోళన వ్యక్తం చేసినట్టు పార్టీ తెలిపింది. కేంద్రంతో చర్చల సందర్భంగా ఇచ్చిన హామీల ఆధారంగానే ఉద్యమాన్ని విరమించామని, ఇప్పుడు వాటి అమలులో జాప్యం జరుగుతుండటం యువతను మోసం చేసినట్లేనని వారు అభిప్రాయపడినట్టు పేర్కొంది. ముఖ్యంగా నిరసనలకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించడం, విద్యార్థులు లేదా శాంతియుత ఆందోళనకారులపై భవిష్యత్తులో శిక్షాత్మక చర్యలు తీసుకోకుండా హామీ ఇవ్వడం వంటి అంశాలపై స్పష్టత కావాలని సీజేపీ కోరుతోంది. **నీట్ బాధిత కుటుంబాలకు పరిహారం** సీజేపీ డిమాండ్లలో మరో కీలక అంశం నీట్ యూజీ వివాదం. పేపర్ లీక్ కారణంగా మేలో పరీక్ష రద్దు కావడం, దాని తర్వాత కొందరు అభ్యర్థులు ఆత్మహత్యలకు పాల్పడిన నేపథ్యంలో మృతుల కుటుంబాలకు పరిహారం అందించాలని పార్టీ డిమాండ్ చేసింది. ఈ అంశంపైనా కేంద్రం హామీ ఇచ్చిందని చెప్తోంది. అయితే పరిహారం, ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణ సహా లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం తమను అధికారికంగా సంప్రదించలేదని ఆరోపించింది. ఇక ఇటీవల నిరసనల సందర్భంగా పోలీసుల చర్యపై విచారణ జరిపేందుకు హైపవర్డ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు సుప్రీంకోర్టు పేర్కొంది. ఆ రోజు జరిగిన మార్చ్ ఫుటేజీని కమిటీ పరిశీలిస్తుందని తెలిపింది. అలాగే మహిళా ఆందోళనకారుల్ని లక్ష్యంగా చేసుకున్నారంటూ వచ్చిన ఆరోపణలపై కూడా దర్యాప్తు జరుగుతుందని వెల్లడించింది. ఈ ప్యానెల్‌లో మాజీ న్యాయమూర్తులు, సీబీఐ మాజీ డైరెక్టర్, రాష్ట్ర మాజీ డీజీపీ సభ్యులుగా ఉంటారని చెప్పింది.

# జమిలికి ఎన్డీఏ కసరత్తు!

**న్యూఢిల్లీ:ఆగస్టు 23:** 'వన్ నేషన్.. వన్ ఎలక్షన్' (ఒకే దేశం.. ఒకే ఎన్నిక)ను 2034 నుంచి అమలు చేయాలన్న ప్రస్తుత ప్రతిపాదనను కాస్త ముందుకు జరిపి 2029కి తీసుకురావడంపై బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏలో చర్చలు జరుగుతున్నట్టు సమాచారం. ఇందుకోసం ఎన్డీఏ పాలనలో ఉన్న 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతా(యూటీ)ల అసెంబ్లీలను వాటి పూర్తి పదవీకాలం ముగియకముందే రద్దు చేసి, 2029 లోక్‌సభ ఎన్నికలతో పాటు ఎన్నికలు నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే పలు రాష్ట్రాల ప్రభుత్వాల పదవీకాలం గణనీయంగా కుదించాల్సి ఉంటుంది.

మరికొన్ని రాష్ట్రాలు మాత్రం లోక్‌సభ ఎన్నికలతోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అయితే జమిలి ఎన్నికలను ఆది నుంచీ వ్యతిరేకిస్తున్న ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు ఎన్డీఏ ప్రయత్నాలకు సహకరించే పరిస్థితులు మాత్రం కనబడటం లేవు. దీంతో 'వన్ నేషన్.. వన్ ఎలక్షన్'పై రాజకీయ వర్గాల్లో మరోసారి తీవ్ర చర్చ నడుస్తోంది. ప్రస్తుతం జమిలి ఎన్నికలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వివిధ వర్గాలతో సంప్రదింపులు జరుపుతోంది. రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రజాప్రతినిధులు, న్యాయ నిపుణులు, విద్యావేత్తలు, పారిశ్రామిక వర్గాలతో కమిటీ చర్చలు కొనసాగిస్తోంది. ఈ కమిటీ ఈ ఏడాది శీతాకాల సమావేశాల్లో తన నివేదికను సమర్పించే అవకాశం ఉంది. **22 రాష్ట్రాలపై దృష్టి** ఎన్డీఏ పాలనలో ఉన్న 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 11 చోట్ల 2029 లోక్‌సభ ఎన్నికలకు ముందు వచ్చే రెండేండ్లలో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. మరో నాలుగు రాష్ట్రాలు ఇప్పటికే లోక్‌సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించుకునే షెడ్యూల్‌లో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం, ఒడిశా రాష్ట్రాల్లో లోక్‌సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఈ నాలుగు రాష్ట్రాల్లోనూ ఎన్డీఏ పాలనలో ఉంది. మిగిలిన రాష్ట్రాల అసెంబ్లీలను కూడా 2029 నాటికి ఒకే ఎన్నికల చక్రంలోకి తీసుకు రావడమే తాజా ఆలోచనగా తెలుస్తోంది.

# దక్షిణాదికి ధరల దడ

**న్యూఢిల్లీ : ఆగస్టు 23:** నిత్యావసర సరుకుల ధరలు దక్షిణాది రాష్ట్రాల్లో భారీగా పెరుగుతుండటం సంచలనంగా మారింది. గత రెండేండ్లలో బియ్యం, పాలు, చక్కెర, ధనియాలు, సన్‌ఫ్లవర్ ఆయిల్ ధరలు పైపైకి ఎగబాకుతున్నాయి. ఉప్పు ధర మాత్రం ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉంది. వినియోగదారుల వ్యవహారాల శాఖకు చెందిన ధరల పర్యవేక్షణ విభాగం డాటాను విశ్లేషించి సౌత్ ఫస్ట్ నివేదిక విడుదల చేసింది. తెలంగాణ, ఏపీ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోనే ఈ ధరల ప్రభావం ఎక్కువగా ఉన్నట్టు నివేదిక చెప్పింది. కేరళలో ప్రతి ఏడాది సరిపోయే డాటా లేకపోవడంతో ఆ రాష్ట్రాన్ని కొన్నింటికే పరిమితం చేస్తున్నట్టు సౌత్‌ఫస్ట్ తెలిపింది.సన్‌ఫ్లవర్ నూనె ధరల్లో భారీ పెరుగుదల..సన్‌ఫ్లవర్ నూనె ధరలు అంచనాలకు మించి పెరిగిపోయాయి. 2024 నుంచి 2026 వరకు పరిశీలిస్తే ఒక్కో రాష్ట్రంలో తేడా గణనీయంగా పెరిగింది. తెలంగాణలో కిలో నూనె రూ.110 నుంచి రూ.192కి, కర్ణాటకలో రూ.114.38 నుంచి రూ.192.25కి, తమిళనాడులో రూ.115.71 నుంచి రూ.19 3.58కి, ఏపీలో రూ.115.50 నుంచి **రూ.18 8.67కి పెరిగింది.చేదెక్కిన చక్కెర..** సౌత్‌ఫస్ట్ నివేదిక ప్రకారం చక్కెర ధరల్లోనూ గణనీయంగా పెరుగుదల కనిపించింది. కర్ణాటకలో కిలో చక్కెర రూ.43 నుంచి రూ.53.34కి, తమిళనాడులో రూ.44.28 నుంచి రూ.53.58కి, ఏపీలో రూ.43.50 నుంచి రూ.49కి, తెలంగాణలో రూ.40.50 నుంచి రూ.45కి పెరిగింది.**అన్ని రాష్ట్రాల్లో పెరిగిన పాల ధరలు..** పాల ధరలు నాలుగు రాష్ట్రాల్లోనూ గణనీయంగా పెరిగాయి. లీటరు పాల ధర కర్ణాటకలో రూ.43.50 నుంచి రూ.51.97కి, తెలంగాణలో రూ.57.20 నుంచి రూ.67.64, ఏపీలో రూ.56 నుంచి రూ.60.52కి, తమిళనాడు రూ.41.67 నుంచి రూ.44.53కి పెరిగింది.బియ్యం ధరల్లో **భారీ మార్పులు** బియ్యం ధరలు కూడా సామాన్యులకు షాక్ ఇస్తున్నాయి. తెలంగాణలో కిలో బియ్యం ధర రూ.41.80 నుంచి రూ.57.64కి పెరిగింది. కర్ణాటకలో రూ.48.25 నుంచి రూ.61.72కి, తమిళనాడులో రూ.48.44 నుంచి రూ.60.25కి, ఏపీలో రూ.51 నుంచి రూ.55.44కి పెరిగింది.పెరిగినవి ఎక్కువ.. **తగ్గినవి తక్కువ** 2024 నుంచి 2026 వరకు కందిపప్పు, ఎర్ర మిరపకాయలు, పసుపు రేట్లు కొద్ది మేర తగ్గాయి. ఉప్పు మాత్రం రాష్ట్రాన్ని బట్టి పెరగడం, తగ్గడం జరిగింది. పంటల ఉత్పత్తి, సాగు విస్తీర్ణం, నిల్వలు, సేకరణ, దేశీయ, అంతర్జాతీయ ధరలు ఈ నాలుగు రాష్ట్రాల్లో వంటింటి సరుకుల ధరలపై ప్రభా వం చూపించాయని సౌత్‌ఫస్ట్ వెల్లడించింది. **తెలంగాణలో పెరుగుతున్న ఉల్లి ధరలు.. మహారాష్ట్ర నుంచి తగ్గిన సరఫరా** తెలంగాణలో ఉల్లి ధరలు ఒక్కసారిగా రెట్టింపు అయ్యాయి. మొన్నటి వరకు రూ.20- రూ.30 ఉన్న కిలో ఉల్లి ధర ప్రస్తుతం రిటైల్ మార్కెట్లో రూ.40 నుంచి రూ.50 వరకు పలుకుతుండగా, కొన్ని ప్రాంతాల్లో రూ.60 నుంచి రూ.70 వరకు విక్రయిస్తున్నారు. నగరంలోని మలక్‌పేట్ మార్కెట్‌లో క్వింటాల్ గతంలో రూ.2,500- రూ. 3,000 వరకు ఉండగా, ప్రస్తుతం రూ.4,500-రూ.5,000కు చేరింది. మహారాష్ట్ర , కర్నూల్, గుజరాత్ తదితర రాష్ట్రాల నుంచి తెలంగాణకు ఉల్లి సరఫరా తగ్గిందని వ్యాపారులు పేర్కొన్నారు.దీంతో పాటు ఖరీఫ్‌లో ఎల్ నినో ప్రభావం, వర్షాకాలంలో పంట సాగు ఆలస్యం కావడం వల్ల అన్ని ప్రాంతాల్లో దిగుబడి తగ్గింది. దీంతో మార్కెట్‌కు సరుకు రాక తగ్గిపోవడంతో డిమాండ్ పెరిగి ధరలపై తీవ్ర ప్రభావం పడింది. ఉల్లి ధరలు పెరుగుతుండటంపై వినియోగదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిత్యావసరమైన ఉల్లిని కిలోకు రూ.60, రూ.70 చెల్లించి కొనుగోలు చేయడం భారంగా మారిందని వాపోతున్నారు. ఉల్లి ధరలు పెరగడంతో హోటళ్ళు, రెస్టారెంట్లపై కూడా ప్రభావం పడుతున్నది. వంటల తయారీలో ఉల్లి వినియోగం ఎక్కువగా ఉండటంతో.. రెస్టారెంట్లలో ఉల్లిపాయకు ప్రత్యేక ధరలు వసూలు చేస్తున్నారు.




# తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రచారం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రిత్వ శాఖ ఆయనను అమెరికా వెళ్లకుండా అడ్డుకుందని, రాజకీయ కారణాలతో అనుమతి నిరాకరించిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. దీనికి సంబంధించిన అన్ని విషయాలనూ ఆయన హైదరాబాద్ వచ్చాక మాట్లాడుతానని తెలిపారు.ఆదివారం ఎక్స్ వేదికగా స్పందించారు. అనుమతి నిరాకరణ నేపథ్యంలో ఆయనకు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు, పార్టీ నాయకులకు, ప్రజలకు కృతజ్ఞతలు చెప్పారు. షెడ్యూల్ ప్రకారం లండన్‌లో తన సమావేశాలు ముగిశాయని వెల్లడించారు. మూడు రోజుల పర్యటనలో అద్భుతమైన మద్దతు లభించిందని రేవంత్ రెడ్డి తెలిపారు. షెడ్యూల్ ప్రకారం లండన్ నుంచి బోస్టన్ వెళ్లాల్సి ఉందనీ, అయితే కేంద్రం నిరాకరించడంతో తిరిగి హైదరాబాద్ కు బయలుదేరుతున్నట్టు వివరించారు.

# లిక్కర్ రవాణా కేసు..

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో ఇడి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మద్యం రవాణా టెండర్లలో అక్రమాలు, నగదు లావాదేవీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు నిందితులు అరెస్టు అయ్యారు.
అరెస్టు అయిన వారిలో కారుమూరి నాగేశ్వర రావు కుమారుడు సునీల్ కుమార్, ఎపి బేవరేజెస్ మాజీ ఎంపి వాసుదేవ రెడ్డి, రాజ్‌కెసి రెడ్డి ఉన్నారు. లిక్కర్ రవాణా టెండర్లలో సిగ్మా సప్లై చైన్ సొల్యూషన్స్‌ను ఫ్రంట్ కంపెనీగా ఉపయోగించినట్లు ఇడి అనుమానిస్తోంది. ఈ కేసులో హవాలా లావాదేవీలపై కూడా దర్యాప్తు ముమ్మరం చేసింది.

# ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

**హైదరాబాద్, ఆగస్టు 23:** ఆటో కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తామనీ, వారు తమ సమ్మెను వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. డీజిల్,పెట్రోల్ ఆటోలను రెటిరోఫిట్మెంట్ చేసుకోవడా నికి రూ.1.50 లక్షలు ఆర్థిక సహాయం చేయడానికి కొత్త పథకం తీసుకొస్తున్నామని తెలిపారు. 2015 తర్వాత ఆటో చార్జీలను పెంచలేదనీ, పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు, వాహనాల ధరలు, నిర్వహణ ఖర్చులను పరిగణనలోకి తీసుకుని ఆటో చార్జీల పెంపుపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు.ఆ కమిటీలో ఆటో కార్మికుల ప్రతినిధులు, రవాణా శాఖ అధికారులు, సంబంధిత వర్గాలను భాగస్వామ్యం చేసి, అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించి న్యాయమైన నిర్ణయం తీసుకుంటామని భరోసానిచ్చారు. ఇప్పటికే క్యాబినెట్‌లో ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని తీసుకున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ఆటో కార్మికులపై ఆర్థిక భారం తగ్గించేందుకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ఆటోలను ఎలక్ట్రిక్ ఆటోలుగా మార్చే రెట్రోఫిట్మెంట్‌కు రూ.1.50 సహాయం అందించాలని నిర్ణయం జరిగిందని వివరించారు. పాత ఆటోలను స్క్రాప్ చేసి కొత్త ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేసుకునే వారికి కూడా ప్రభుత్వం సహకరిస్తుందని హామీనిచ్చారు.హైదరాబాద్‌లో దశలవారీగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ఆటోల స్థానంలో ఎలక్ట్రిక్ ఆటోలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఆటో కార్మికుల సమస్యలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని హామీనిచ్చారు.

# నాసిరకం యూనిఫారాలపై విచారణ జరపాలి

(మొదటి పేజీ తరువాయి)

బడా కార్పొరేట్ల నుంచి నాసిరకం యూనిఫారాలు తెప్పించి విద్యార్థులకు, చేనేత కార్మికులకు అన్యాయం చేశారని విమర్శించారు. "మఫత్‌లాల్ ముద్దు.. చేనేత వద్దు" అన్నదే ప్రభుత్వ వైఖరిగా మారిందా?అని ప్రశ్నించారు. చేనేత కార్మికుల ఉపాధికి గండి విద్యార్థులకు నాసిరకం యూనిఫారాలు అని తెలిపారు.

# తెలంగాణలో మూడు రోజులపాటు భారీ వర్షాలు..

**హైదరాబాద్: ఆగస్టు 23:**వాయవ్య బంగాళాఖాతం పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులపాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీనికి అనుబంధంగా సగటు సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, ఎత్తుకు వెళ్లేకొద్దీ ఇది నైరుతి దిశగా వంగి ఉందని అధికారులు తెలిపారు. అలాగే రుతుపవన ద్రోణి కూడా వాయవ్య బంగాళాఖాతంలోని అల్పపీడన ప్రాంతం మీదుగా కొనసాగుతుండటంతో రాష్ట్రంలో వర్షాల తీవ్రత పెరిగింది.ఈ నేపథ్యంలో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే సూచనలు ఉండటంతో కొమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు వాతావరణ శాఖ 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. వీటితో పాటు ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ములుగు, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో 'ఎల్లో అలర్ట్' ప్రకటించారు. రాష్ట్రంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. హైదరాబాద్ నగరంలో రాగల 48 గంటల పాటు ఆకాశం సాధారణంగా మేఘావృతమై ఉంటుందని, నగరంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 30 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 22 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉంది. రాబోయే వారంలోనూ రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కొనసాగుతాయని, ఆగస్టు 24, 25 తేదీల్లో కొన్ని ప్రాంతాల్లోనూ, ఆగస్టు 26 నుంచి 29 వరకు అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

# ఖర్గే చెంతకు కొండా పంచాయతీ

- సిఎం రేవంత్‌రెడ్డిపై సురేఖ కుమార్తె వ్యాఖ్యలను తప్పుపట్టిన ఖర్గే

**ఈ విషయంలో తాను ఏమీ చేయలేనని చెప్పినట్లు సమాచారం**



**హైదరాబాద్, ఆగస్టు 23:**రాష్ట్రంలో కొండా కుటుంబానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మధ్య నడుస్తున్న రాజకీయ వివాదంలో భాగంగా ఆదివారం మంత్రి కొండా సురేఖ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేతో ఆదివారం బెంగుళూరులో భేటీ అయ్యారు. తాజా పరిణామాలపై ఆమె మల్లిఖార్జున ఖర్గేకు వివరణ ఇచ్చారు. దాదాపు అరగంటకుపైగా సాగిన సమావేశంలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత వ్యాఖ్యల వివాదంపై ఖర్గెకు వివరించారు. సిఎం రేవంత్‌రెడ్డిపై కొండా సురేఖ కుమార్తె చేసిన వ్యాఖ్యలపై మల్లిఖార్జున ఖర్గే తప్పుపట్టినట్లు తెలిసింది.సమాచారం. తనకు ఇచ్చిన నోటీసుకు వివరణ ఇచ్చినప్పటికీ అందరూ తనను ఏకాకిని చేసి దాడిచేస్తున్నట్లు మంత్రి వాపోయినట్లు తెలిసింది. కుమార్తె వ్యాఖ్యలు వ్యక్తిగతమని సురేఖ చెప్పినప్పటికీ, కమిటీ దానితో ఏకీభవించలేదని వివరణ ఇచ్చినట్ల సమాచారం. అయితే, ఈ వ్యవహారం తన వద్దకు రాలేదని, టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చర్యల తర్వాత చూద్దామని కొండా సురేఖకు మల్లిఖార్జున ఖర్గే చెప్పినట్లు తెలిసింది.

# యాదగిరిపల్లి గ్రామంలో ఘనంగా బోనాల మహోత్సవం లో పాల్గొన్న MLA -BLR





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 23**మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామంలో నిర్వహించిన బోనాల మహోత్సవంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి --BLR పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని, ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటలు సమృద్ధిగా కలగాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బోనాల మహోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పేర్కొన్నారు...తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని, మన ఆచార వ్యవహారాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న

- మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 23** మిర్యాలగూడ: మిర్యాలగూడ టౌన్ 28వ వార్డు శాంతినగర్ కౌన్సిలర్ గంగుల బిక్షం యాదవ్ నూతన గృహ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి మరియు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, గంగుల బిక్షం యాదవ్ కి నూతన గృహ నిర్మాణానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో పాటు నూతన గృహంలో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉద్యమ నాయకులు ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, అన్నభీమోజు నాగార్జున చారి, ఎండి. షోయబ్,తుమ్మల ఫణికుమార్, వల్లపట్ల వినోద్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ లో ది బడ్జెట్ కార్స్ గ్రాండ్ ఆఫీస్ ప్రారంభం

- ప్రారంభించిన ఎం ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 23 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్‌లో ది బడ్జెట్ కార్స్ గ్రాండ్ ఆఫీస్ ప్రారంభం ఉప్పల్ భగాయత్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ది బడ్జెట్ కార్స్ గ్రాండ్ ఆఫీస్‌ను ఆదివారం నాడు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంస్థ నిర్వాహకులకు పరమేశ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. నాణ్యమైన ప్రీ–ఓన్డ్ కార్లను వినియోగదారులకు అందించడంతో పాటు, సులభమైన ఫైనాన్స్, కొనుగోలు విక్రయ సేవలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. ఉప్పల్ ప్రాంతంలో నూతన వ్యాపార సంస్థలు ఏర్పడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, స్థానిక ఆర్థిక అభివృద్ధికి దోహదపడటం సంతోషకరమైన విషయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం చేయడమే కాంగ్రెస్ లక్ష్యం: పామేన భీమ్ భరత్



**మొయినాబాద్, ఆగస్టు 23:** మొయినాబాద్ మండలం ఎల్కగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తికావడంతో ఇద్దరు లబ్ధిదారుల నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామేన భీమ్ భరత్ ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహాలను ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న దామరపల్లి రాజు (తండ్రి చంద్రయ్య), మాజిదా బేగం (భర్త ఒముక్తదిర్) నూతన గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పామేన భీమ్ భరత్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల సాకారం అవుతోందన్నారు. ఇళ్ల నిర్మాణం పూర్తిచేసుకుని లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చేవెళ్ల నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, మొయినాబాద్ మండల మాజీ అధ్యక్షుడు మానయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ, బిక్షపతి, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ (INTUC) ప్రధాన కార్యదర్శి భానూరి శివశంకర్ గౌడ్, మీనాజుద్దీన్, అల్తాఫ్, కుద్బుద్దీన్ గూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేరాజ్, విజయ్ కుమార్, జి. ప్రభాకర్, కె. భిక్షపతి, తోలుకట్ట యాదయ్య, నిసర్ అలీ, షమీ, ఏ. యాదయ్య తదితర సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్రం లోని 70 లక్షల మాదిగలంతా మన ఓటు మనం వేసుకొని రాజులం కావాలి

- మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 23 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** బేగంపేట్ లో మాజీ మంత్రి మాదిగ మహా శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు మోత్కుపల్లి నరసింహులు నివాసంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశం సందర్భంగా మోత్కుపల్లి నరసింహులు మాట్లాడుతూ మాదిగ లు అభివృద్ధి కావాలని రాజ్యాంగ దిశగా ప్రయాణించాలని మాదిగలంతా 70 లక్షల మంది ఏకం కావాలని మన ఓటు మనమే వేసుకొని రాజులం కావాలని మనమే రాజ్యాన్ని పరిపాలించాలని రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలంతా ఏకం కావాలని రాబోయే రోజుల్లో హైదరాబాద్ నడిబొడ్డున మాదిగలతో లక్షలాది మందితో హైదరాబాద్ నడిబొడ్డున బహిరంగ సభను ఏర్పాటు చేస్తామని తెలపడం జరిగింది రాష్ట్రవ్యాప్తంగా నా మాదిగ జాతిని మేల్కొల్పడం కోసం పట్టణ ప్రాంతాల్లో గ్రామీణ ప్రాంతాల్లో సదస్సులు సమావేశాలు కమిటీలు ఏర్పాటు చేస్తామని మాదిగ మహా శక్తి జెండాలను ఎగరేవేస్తామని చెప్పారు వ్యవస్థాపకులు విజయ్ కుమార్ అనంతరం దళిత జన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జ యాదగిరి మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులంతా ఏకమై రాజ్యాధికారం సాధించుకోవాలని మన ఓటు మనమే వేసుకొని రాజులం కావాలని మన హక్కులు మనం సాధించుకోవాలని దళితులకు అందరికీ వ్యవసాయం చేసుకొనుటకు మూడెకరాల భూమిని ఇవ్వాలని దళిత విద్యార్థులకు కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అవకాశాలు కల్పించాలని రాష్ట్రంలో ఉన్న పేదలందరికీ హెల్త్ కార్డులు ఇచ్చి కార్పొరేట్ హాస్పటల్లో నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలని నివాసం ఉండటం కోసం తెలంగాణ ఉద్యమకారులకు హైదరాబాద్ నగరంలో 2 వందల గజాల ఇంటి స్థలం ఇవ్వాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న దళిత మేధావులు దళిత ప్రొఫెసర్లు దళిత అడ్వకేట్లు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం..

- ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు లక్ష్మీ సారయ్య



**ప్రజావాణి,నెల్లికుదురు:** ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇల్లు కట్టుకునేలా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని మండలంలోని శ్రీరామగిరి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మద్దెల లక్ష్మీ సారయ్య దంపతులతో పాటు కుమారుడు కోడలు యాకన్న రజితలు వర్షం వ్యక్తం చేస్తూ తెలిపారు. సంబంధిత లబ్ధిదారులు ఇల్లు నిర్మాణం పూర్తి కావడంతో శ్రావణమాసం పురస్కరించుకొని ఆదివారం గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఇల్లు కట్టుకొని తీరాలనే కోరిక కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరిందని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని తమ వంటి పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ఇండ్లు కేటాయించడం మాలో ఆత్మగౌరవాన్ని పెంపొందించిందన్నారు. పేదలు కూడా పక్కా ఇల్లు కట్టుకోవాలనే కల ఈ పథకం నెరవేరుస్తోందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంతో ఒకేసారి కాకున్నా దఫాల వారీగానైనా ఇండ్లు లేని పేదలు ఇండ్లు కట్టుకోవచ్చనే భరోసా నమ్మకం కలుగుతోందని తెలిపారు. శ్రీ రామగిరి లో తమలాంటి పేదలకే ఇందిరమ్మ పథకంలో ఇల్లు కేటాయించడం సంతోషాన్ని కలిగిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలోని ఇందిరమ్మ కమిటీతోపాటు మండల కాంగ్రెస్ నాయకులు అధికారులు ఎమ్మెల్యే డా.భూక్యం మురళి నాయక్ ఆదేశాలను పాటిస్తూ పేదలకు న్యాయం చేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల తో పాటు అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ పథకాలను పొందుతూ సంతోషంగా ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటామని తెలిపారు.

# ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కామళ్ళ నవీన్ అకాల మృతి

- కార్మిక ఉద్యమానికి తీరని లోటు --- సిఐటియు నాయకుల నివాళి



**గరిడేపల్లి, ఆగస్టు 23 (ప్రజావాణి )**సూర్యాపేట జిల్లా ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు, కార్మిక ఉద్యమ నాయకులు కామళ్ళ నవీన్ అకాల మరణం చెందడం పట్ల సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామానికి చెందిన కామళ్ళ నవీన్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన అకాల మరణం కార్మిక వర్గానికి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. నవీన్ మరణవార్త తెలుసుకున్న సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు లకావత్ బాలాజీ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు కొమర రాజు, వెలిదండ గ్రామ అధ్యక్షులు కామళ్ళ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కందుల ప్రశాంత్, నాయకులు గండు స్వామి, బాజీ, ప్రసాద్, నరసింహారావు, నూతన్, నారాయణ, గోపి, సైదిరెడ్డి, పాపారావు, వీరస్వామి, బిక్షం, ఉదయ్ మరియు పార్థివదేహాన్ని కార్మికులు పెద్ద ఎత్తున హాజరై సందర్శించారు. ఈ సందర్భంగా నాయకులు పార్థివదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కామళ్ళ నవీన్ మరణం కార్మిక ఉద్యమానికి తీరని లోటు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. మృతునికి భార్య భాగ్యమ్మ (42), కుమారుడు బాలు (22), కుమార్తె మానస (20) ఉన్నారు. దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం అండగా ఉంటుందని నాయకులు తెలిపారు.

# విప్లవ నాయకుడికి కడసారి కన్నీటి వీడ్కోలు....






**గరిడేపల్లి ఆగస్టు 23 (ప్రజావాణి):**ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ కామళ్ళ నవీన్ అన్న అంత్యక్రియలు వెలిదండ గ్రామంలో ఈ రోజు జరిగాయి. సంతాప సభ కూడా నిర్వహించారు. ఈ సభకు పార్టీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి పి.సూర్యం పాల్గొని మాట్లాడుతూ చిన్న వయసు నుండి విప్లవ రాజకీయాలను ఉనికిపుచ్చుకొని ఈ దేశంలోని పీడిత ప్రజలను విముక్తి చేయడానికి తన పోరాట ప్రయాణాన్ని కొనసాగిస్తూ చివరి శ్వాస వదిలే వరకు ఎర్రజెండా నీడలో కొనసాగడని అన్నారు. అనేక పోలీసు నిర్బంధాలను, కుట్ర కేసులను, చిత్రహింసలను ఎదుర్కొంటూ ఈ ప్రాంతంలో కార్మిక ఉద్యమాన్ని నిర్మిస్తూ కార్మిక సమస్యలపై పనిచేస్తూ అనేక మందిని నాయకత్వ స్థాయిలోకి తీసుకువచ్చాడని కొనియాడారు. కడు పేదరికంలో జన్మించిన ప్రాథమిక విద్య కూడా లేని నవీన్ తన పోరాటపటమను వదలకుండా నిలబడడం గొప్ప విషయం అని అన్నారు. ఆయన మృతి చెందటం పార్టీకి కార్మికోద్యమాలకు తీరని లోటని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని, నవీన్ కి విప్లవ జోహార్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మదన్న,బండారి ఐలయ్య, ఎ ఐ కె ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బిక్షపతి, ఎ ఐ కె ఎం ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వరరావు,సూర్యాపేట జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్ జనార్ధన్,పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఇందూరి సాగర్,తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్యా, పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్, ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఎ ఐ కె ఎం ఎస్ రాష్ట్ర నాయకులు పోటు లక్ష్మయ్య,ప్రజావేదిక నాయకులు చిన్ని,కాంగ్రెస్ నాయకులు కందుల వెంకటేశ్వర్లు,పాల్గొని మాట్లాడారు. ఇంకా దీనిలో ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కునుకుంట్ల సైదులు,కార్యదర్శి బొడ్డు శంకర్,పోలేబోయిన కిరణ్, వి నరసింహారావు, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత రవి, అరుణోదయ జిల్లా నాయకులు గండు నగేష్, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, ఐ ఎఫ్ టు యు జిల్లా ఉపాధ్యక్షులు కామల్ల శ్రీనివాస్, పార్టీ శ్రేణులు, ఐ ఎఫ్ టి యు నాయకులు,కార్యకర్తలు,కార్మికులు కుటుంబ సభ్యులు,బంధు మిత్రులు పెద్దఎత్తున భౌతికకాయం పై పూల మాలలు వేసి నివాళులర్పించి,అంత్యక్రియల్లో అరుణోదయ కళాకారులు డబ్బు చప్పులతో పాటలతో నివాళులర్పిస్తూ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

- గృహప్రవేశంలో డిసిసి ప్రెసిడెంట్ ఉమా మురళి నాయక్





**ప్రజావాణి,నెల్లికుదురు:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని డిసిసి అధ్యక్షురాలు డా.భూక్య ఉమా మురళి నాయక్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు మద్దెల లక్ష్మీ సారయ్య గృహప్రవేశ క్రతువులో పాల్గొని ఇంటి లబ్ధిదారుల తో పాటు,స్థానిక సర్పంచి మాదరి ప్రశాంత్, కాంగ్రెస్ నూతన మండల అధ్యక్షులు ఎదల్లయాదవ రెడ్డి ప్రభృతులతో కలిసి ఆదివారం నూతన గృహప్రవేశ ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలు ఆత్మగౌరవంతో పక్కా ఇండ్లలో నివసించేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇండ్లు ఇస్తుందన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గానికి తొలి విడతలో 3500 ఇండ్లు కేటాయించగా ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ సీఎం రేవంత్ రెడ్డి ని ఒప్పించి మరో 1000 ఇండ్లు తీసుకువచ్చారని గుర్తు చేశారు. పేదలతో పాటు అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందటమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఇందుకోసం 6 గ్యారంటీలను సంపూర్ణంగా అమలు చేస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ,గృహాలకు ఉచిత విద్యుత్, మహిళల ప్రయానికి బస్సు ఫ్రీ, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ పథకంలో ఇండ్ల కేటాయింపు వంటి ఎన్నో ప్రజోపయోగమైన పథకాలను ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. వీటిని గడపగడపకు చేరవేసి రాబోయే అన్ని ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని కార్యకర్తలకు నాయకులకు సూచించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు వీరన్న నాయక్,పద్మ సత్యపాల్ రెడ్డి చైతన్య నాగరాజు,హేమలత శ్రీను,మమతా ప్రశాంత్, కళ్యాణి యాకాంతం, పార్టీ జిల్లా మండల గ్రామ నాయకులు బాలాజీ నాయక్,ప్రభాకర్ గౌడ్,మద్దెల సమ్మయ్య,బెల్లి నరసయ్య,పత్తిపాక తిరుపతా చారి, మద్ది రాజేష్,కొప్పు శ్రీను,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైదాపూర్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన మండల కమిటీలు

● కరీంనగర్ ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జిబి మంద రాజు మాదిగ

**కరీంనగర్ సైదాపూర్ ప్రజావాణి ఆగస్టు 23** సైదాపూర్: పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సైదాపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన మండల కమిటీలను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఇన్‌చార్జి మిట్టపల్లి రాజేష్ మాదిగ, సహ ఇన్‌చార్జి మొలుగూరి అశోక్ మాదిగ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి మంద రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచందర్ మాదిగ, ఎంఈఎఫ్ జాతీయ నాయకులు తాండ నరసయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మట్టెల రవీందర్ మాదిగ, ఎంఎస్పీ మాజీ మండల అధ్యక్షుడు కాదపాక అశోక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు సంఘాల తిరుపతి మాదిగ, వీఎచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు జక్కోజు బిక్షపతి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

**ఎమ్మార్పీఎస్ మండల కమిటీ**




అధ్యక్షుడిగా పొడిశెట్టి అజయ్ మాదిగ, అధికార ప్రతినిధిగా బోరగాల రమేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శులుగా కొంకట సునీల్ మాదిగ, అందె ప్రవీణ్ మాదిగ, ఉపాధ్యక్షులుగా బోనగిరి స్వినోజ్ మాదిగ, మొలుగురు రాజ్‌కుమార్ మాదిగ, పొడిశెట్టి విజయ్ మాదిగ, కోశాధికారిగా కొమ్ముల శ్రీనివాస్ మాదిగ ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా నమిండ్ల సాగర్ మాదిగ, బొజ్జ ప్రశాంత్ మాదిగ, బత్తుల తిరుపతి మాదిగ, బత్తుల కమలాకరం మాదిగ, సహాయ కార్యదర్శిగా కాశపాక కుమారస్వామి మాదిగను ఎన్నుకున్నారు.

**ఎంఎస్పీ మండల కమిటీ**

అధ్యక్షుడిగా ఎలుకపెల్లి పోలు మాదిగ, అధికార ప్రతినిధిగా కనకం తిరుపతి మాదిగ, ప్రధాన కార్యదర్శులుగా కొమ్ముల సమ్మయ్య మాదిగ, రుద్రారపు శ్రీధర్ మాదిగ, ఉపాధ్యక్షులుగా మిడిదొడ్డి జనార్ధన మాదిగ, కాశపాక సదానందం మాదిగ, నమిండ్ల బాబు మాదిగ, కోశాధికారిగా బోడిక సుకుమార్ మాదిగ ఎన్నికయ్యారు.

కార్యదర్శులుగా లంక దాసరి తిరుపతి మాదిగ, కాశపాక వెంకటేశం మాదిగ, అందె అనిల్ మాదిగ, ఫారునంది తిరుపతి మాదిగ, సహాయ కార్యదర్శిగా కొయ్యడ సమ్మయ్య మాదిగను ఎన్నుకున్నారు.

నూతనంగా ఎన్నికైన మండల కమిటీ సభ్యులను నాయకులు అభినందించారు. కార్యక్రమంలో నూతన గ్రామ శాఖల అధ్యక్షులు, సభ్యులు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి నుంచి ఆటోలు బందు మంత్రి కీలక ప్రకటన



**ప్రజావాణి ఆగస్టు 23** ఇవాళ అర్ధరాత్రి నుంచి ఆటోల క్యాబ్ స్కూల్ వ్యాన్ల బందుకు డ్రైవర్లు సిద్ధమవడంతో మంత్రి పున్నం ప్రభాకర్ స్పందించారు సమస్యలను పరిష్కరిస్తామని సమ్మెను విరమించుకోవాలని కోరారు ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తాం పెరిగిన ఖర్చులను పరిగణలోకి తీసుకొని చార్జీల పెంపుకు కమిటీ వేస్తాం ఎలక్ట్రానిక్ ఆటోల కొనుగోలుకు సహకరిస్తాం అని ప్రకటించారు

# నింగికి ఎగసిన విప్లవ కెరటం

**గరిడేపల్లి ఆగస్టు 23. (ప్రజావాణి)** ఐఎఫ్టియు,కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు,కామల్ల నవీన్ అకాల మరణం,కార్మిక లోకానికి తీరనిలోటు ,గరిడేపల్లి ఐఎఫ్టియు తరఫున,ఘనంగా నివాళులర్పించడం జరిగింది,ఈ కార్యక్రమంలో,కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మాజీ,పిట్ట గణేష్ పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో,బుడిగ వెంకన్న,మచ్చ సురేష్,పిట్ట సైదులు,పిట్ట శ్రీను,తదితరులు పాల్గొన్నారు,



# హుజూరాబాద్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన మండల కమిటీల ఎన్నిక

● కరీంనగర్ జిల్లా ఇన్చార్జి ఎమ్మార్పీఎస్ మందరాజు మాదిగ

**జమ్మికుంట హుజురాబాద్ ప్రజావాణి ప్రతినిధి ఆగస్టు 23** హుజూరాబాద్, ఆగస్టు 23: పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హుజూరాబాద్ మండల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన కమిటీలను ఆదివారం ఎన్నుకున్నారు. జమ్మికుంట రోడ్డులోని సాయి రూప గార్డెన్‌లో ఎమ్మార్పీఎస్ హుజూరాబాద్ మండల బాధ్యుడు ఎర్ర ఆదిత్య మాదిగ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా బాధ్యుడు మంద రాజు మాదిగ, విశిష్ట అతిథులుగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు రుద్రారపు రామచంద్రం మాదిగ, ఎంఈఎఫ్ జాతీయ నాయకుడు తాండ్ర నరసయ్య మాదిగ, మాజీ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంద రాజు మాదిగ మాట్లాడుతూ సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన మండల అధ్యక్షుల జాతీయ సదస్సును విజయవంతం చేయాలని



పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ: మండల అధ్యక్షుడిగా బొడ్డు క్రాంతి మాదిగ, అధికార ప్రతినిధిగా కనుకం రాజేందర్ మాదిగ, ప్రధాన కార్యదర్శులుగా ఎడ్ల కుమార్ మాదిగ, ఎలుకపల్లి కార్తిక్ మాదిగ, ఉపాధ్యక్షులుగా తునికి ప్రశాంత్ మాదిగ, పులి రాజు మాదిగ, కోశాధికారిగా తునికి నరేష్ మాదిగ ఎన్నికయ్యారు. ఎంఎస్పీ నూతన కమిటీ: మండల అధ్యక్షుడిగా మొలుగూరి యాదగిరి మాదిగ, అధికార ప్రతినిధిగా అంబాల కుమార్ స్వామి మాదిగ, ప్రధాన కార్యదర్శులుగా ఎలుకపల్లి కాంతారావు మాదిగ, శనిగరపు కుమార్ మాదిగ, ఉపాధ్యక్షులుగా



బొడ్డు సురేష్ మాదిగ, శనిగరపు శ్రీనివాస్ మాదిగ, కోశాధికారిగా పుల్ల అనిల్ కుమార్ మాదిగ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మారపెల్లి శ్రీనివాస్ మాదిగ, ఆడెపు నరసయ్య మాదిగ, జిల్లా నాయకులు, శంకరపట్నం మండల బాధ్యుడు దేవునూరి రవీందర్ మాదిగ, పోచంపల్లి సదయ్య మాదిగ, కాలేశ్వరపు సల్మాన్ మాదిగతో పాటు హుజూరాబాద్ మండలంలోని వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పెంచికల్పేటలో ఘనంగా ఇందిరమ్మ గృహప్రవేశం





**పెంచికల్పేట:** గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తికావడంతో గృహప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరై నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు శ్రీనివాస్‌రావు, రమేష్ అన్న, మండల నాయకులు జలేందర్‌రెడ్డి, గ్రామ నాయకులు ఈగతే లింగయ్య, మండల యువజన అధ్యక్షుడు మంగరాజు, గ్రామ సీనియర్ కార్యకర్త నర్సయ్య, గ్రామ యువజన అధ్యక్షుడు కుందే కృష్ణంరాజు, ఇందిరమ్మ కమిటీ నాయకుడు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

# డీఎల్-6 కాలువ పనులు వెంటనే ప్రారంభించాలి

● రైతులకు పరిహారం చెల్లించి భూసేకరణ పూర్తి చేయాలి: సీపీఐ నాయకులు

**తంగళ్లపల్లి ప్రజావాణి ఆగస్టు 23** డీఎల్-6 కాలువ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, కాలువ కోసం భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం చెల్లించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం తంగళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి గుంటి వేణు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లా రంగనాయకసాగర్ నుంచి ప్రారంభమైన డీఎల్-6 ఆరవ కాలువ పనులు ఇల్లంతకుంట మండలం బోటిమీదిపల్లి గ్రామపంచాయతీ వరకు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కాలువ పూర్తయితే ఇల్లంతకుంట మండలంలోని బోటిమీదిపల్లి, దాచారం, పెద్దలింగాపూర్, రామోజీపేట, వెల్లిపూర్ శివారు ప్రాంతాలతో పాటు తంగళ్లపల్లి మండలంలోని చిన్నలింగాపూర్, నర్సింహుల పల్లె, బస్వాపూర్, రామన్నపల్లె, అంకుసాపూర్, పాపయ్యపల్లె,



తాడూరు, గోపాల్‌రావుపల్లె తదితర గ్రామాల్లోని చెరువులు, కుంటలు నిండే అవకాశం ఉందన్నారు. డీఎల్-6 కాలువ ద్వారా సుమారు 10 వేల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాలు సమృద్ధిగా పెరిగే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. ఈ కాలువ కోసం గత రెండేళ్లుగా రెండు మండలాల పరిధిలో రైతులు తీవ్ర ఆందోళనలు, పోరాటాలు నిర్వహించారని తెలిపారు. రైతుల పోరాటాల ఫలితంగా కాలువ నిర్మాణానికి అవసరమైన భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం చెల్లించేందుకు రూ. 3.19 కోట్ల నిధులు కేటాయించినప్పటికీ, నిధులు కేటాయించి నాలుగు నెలలు గడుస్తున్నా పరిహారం చెల్లించడంలో జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. పరిహారం చెల్లించి భూసేకరణ పూర్తి చేసి, డీఎల్-6 కాలువ నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రైతులకు పరిహారం చెల్లించడంలో జరుగుతున్న జాప్యం కారణంగానే కాలువ పనులు పెండింగ్‌లో పడుతున్నాయని అన్నారు. జిల్లా మంత్రి, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో రెండు మండలాల పరిధిలోని 16 గ్రామాల రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని సీపీఐ నాయకులు హెచ్చరించారు. ఈ పాత్రికేయ సమావేశంలో తంగళ్ళపల్లి మండల సిపిఐ కార్యదర్శి సోమ నాగరాజు, సిపిఐ నాయకులు ఎలగందుల రాజు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

# గగ్గుపల్లిలో కన్నులపండువగా ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠా మహోత్సవం





**ఆర్మూర్ టౌన్, ఆగస్టు 23 (మన సమగ్ర ప్రజావాణి):** ఆర్మూర్ మండలం గగ్గుపల్లి గ్రామంలోని శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవాలయంలో ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠా మహోత్సవాన్ని ఆదివారం దేవాంగ సంఘం, గగ్గుపల్లి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. శుక్లపక్ష శుభతిథిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. మహోత్సవంలో భాగంగా అమ్మవారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల వేదమంత్రోచ్చారణల నడుమ మహా యజ్ఞాన్ని నిర్వహించి, ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠా కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయానికి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు, అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అమ్మవారి ఆశీస్సులతో ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠా మహోత్సవం విజయవంతంగా నిర్వహించామని గగ్గుపల్లి దేవాంగ సంఘం సభ్యులు తెలిపారు.

# ఫీజుల బకాయిలు చెల్లించాలి -- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం వద్దు

**చిలుకూరు ఆగస్టు23(ప్రజావాణి)::** విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి" ధర్నా కార్యక్రమానికి చిలుకూరు మండలం నుంచి విద్యార్థులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్తున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు పారెల్లి మహేష్ తెలిపారు. బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షురాలి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలంలోని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. సుమారు రూ. 1,500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందుల్లోకి నెట్టడం సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ఆధ్వర్యంలో ఆగస్టు 24, 25 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం రెండు రోజుల నిరాహార దీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా, చిలుకూరు మండలం నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మహేష్ పిలుపునిచ్చారు. "ప్రపంచాన్ని



జయించగలిగిన శక్తి చదువుకు ఉంది. విద్యను అందించే విద్యాసంస్థలకు ప్రభుత్వం బకాయిలు చెల్లించకుండా జాప్యం చేయడం వల్ల విద్యార్థులు, వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలి" అని మహేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు, జడ్పీటీసీ ఎన్నికల కన్వీనర్ తిపిరిశెట్టి బసవయ్య, బోడ అనిల్ కుమార్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు రామినేని నరసింహ వర్మ, కొండ శ్రీను, గ్రామ శాఖల అధ్యక్షులు బాదే మల్లికార్జున్, పాండు నాయక్, ముక్క ఎల్లయ్య, బానోత్ సందీప్, లిక్కి మహేష్, నునావత్ నరేష్, పిట్టల కార్తీక్, యశ్వంత్, మొగిలిచర్ల నిరంజన్, పుట్టపాక నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం తో మరొకరికి జీవనదనం బన్నాల

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 23 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** కళ్యాణ్ పూరి బ్రహ్మకుమారిస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ కళ్యాణపురి శాఖ బ్రహ్మకుమారీస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యూనివర్సల్ బ్రదర్ హుడ్ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ ని ముఖ్య అతిథులుగా విచ్చేసి లాంచనంగా ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూబ్రహ్మకుమారిస్ వారి 19వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన బ్రహ్మకుమారిస్ కళ్యాణ్పురి శాఖ వారిని అభినందిస్తూ ప్రతి సంవత్సరం గ్యాన్ పాన్, యోగ్దాన్, రక్తదానం అన్న ఒక బృహత్తరమైన కార్యక్రమాన్ని చేపడుతూ ముందుకు సాగు తున్నారని తెలుపుతూ రక్తదానం ఒకరి జీవితాన్ని కాపాడుతుందని తెలుపుతూ రక్తదానానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ముఖ్యంగా యువతలో ఈ ఆలోచన విధానాన్ని పెంపొందించాలని వారు కొనియాడారు అనంతరం దీదీ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ కి రాఖీ కడుతూ మీరు నాకు రక్ష నేను మీకు రక్షగా ఉంటూ మనందరం కలిసి దేశానికి రక్షగా ఉంటూ ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని తెలిపారు అనంతరం రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న వారికి బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది కార్యక్రమంలో కళ్యాణపురి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వికాస్ ప్రధాన కార్యదర్శి గణేష్, బ్రహ్మకుమారిస్ వారి సభ్యులు మొదలగు వారి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా లోని కూకట్ పల్లి లో బయోడైవర్సిటీ పార్క్ప్రారంభం

# తాగునీటి సమస్యపై చొరవ.. ఇంటింటికీ మంచినీరు

● జిన్నారం ఐదో వార్డులో సొంత నిధులతో నీటి సరఫరా చేసిన కౌన్సిలర్ స్వప్న రాజేందర్ రెడ్డి





**జిన్నారం, ఆగస్టు 23 (ప్రజావాణి):** జిన్నారం మున్సిపాలిటీ ఐదో వార్డులో నెలకొన్న తాగునీటి సమస్యపై కౌన్సిలర్ స్వప్న రాజేందర్ రెడ్డి చొరవ చూపారు. ఐదో వార్డు ప్రజల విజ్ఞప్తి మేరకు తన సొంత నిధులతో ఇంటింటికీ మంచినీటిని సరఫరా చేసి ప్రజలకు అండగా నిలిచారు. తన వార్డు కాకపోయినప్పటికీ ఐదో వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులను గుర్తించిన కౌన్సిలర్ స్వప్న రాజేందర్ రెడ్డి వెంటనే స్పందించి నీటి సరఫరా ఏర్పాటు చేశారు. దీంతో స్థానిక ప్రజలు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ స్వప్న రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందన్నారు. వార్డు పరిధితో సంబంధం లేకుండా ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కారానికి ముందుంటానని తెలిపారు. ప్రజల అవసరాలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

# లింగంపల్లి గ్రామంలో ఘనంగా బోనాల పండుగ మహోత్సవంలో పాల్గొన్న మారబోయిన రవి యాదవ్





**శేరిలింగంపల్లి,ఆగస్టు 23(మన సమగ్ర ప్రజావాణి):-** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని లింగంపల్లి గ్రామంలో నిర్వహించిన బోనాల మహోత్సవంలో శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని,ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో,శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు.రవి యాదవ్ తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు మరియు స్థానిక భక్తులు బోనాల మహోత్సవంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలంతా ఐక్యంగా,భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం ఆనందదాయకమని నాయకులు పేర్కొన్నారు.అమ్మవారి ఆశీస్సులు శేరిలింగంపల్లి ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ.

# అరసం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మృతి పట్ల సంతాపం



**చిలుకూరు,ఆగస్టు 23 (ప్రజావాణి):** అభ్యుదయ రచయితల సంఘం (అరసం) సూర్యాపేట జిల్లా కార్యదర్శి గండేలా చంద్రశేఖర్ ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన భౌతిక దేహానికి అరసం జిల్లా అధ్యక్షుడు పుట్టపాక అంజయ్యతో పాటు సీపీఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయంలో చంద్రశేఖర్ తెలుగు పరిశోధకుడిగా పనిచేశారు. తెలుగు సాహిత్యంపై ఆసక్తితో ఎన్నో పద్యాలు, కవితలు రచించి సాహిత్యాభిమానులకు పరిచయం చేశారు. ఆయన మృతి తెలుగు సాహితీ రంగానికి తీరని లోటని పలువురు పేర్కొన్నారు.చంద్రశేఖర్ మృతికి అరసం జిల్లా అధ్యక్షుడు పుట్టపాక అంజయ్య, సీపీఐ నాయకులు చిలువేరు ఆంజనేయులు, కస్తూరి సైదులు, చేపూరి కొండలు, కస్తూరి సత్యనారాయణ, శ్రీరాపురపు శ్రీనివాస్, సుల్తాన్ వెంకటేశ్వర్లు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# చిన్నారికి జన్మదిన వేడుకలకు మాజీ ఎమ్మెల్యే చల్లధర్మారెడ్డి ఆశీస్సులు

● రాష్ట్ర రుణ విమోచన కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు







**దామెర ప్రతినిధి ప్రజావాణి ఆగస్టు 23** దామెర: మండలంలోని ఊరుగొండ గ్రామానికి చెందిన ఉద్యమ నాయకుడు గొల్లపల్లి కొమురయ్య మనువడు, బీఆర్ఎస్వీ నాయకుడు గొల్లపల్లి వేణు--కావ్యశ్రీ దంపతుల కుమారుడి మొదటి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించి, తల్లిదండ్రుల కు శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా రాష్ట్ర రుణ విమోచన కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వరరావు కూడా వేడుకల్లో పాల్గొని చిన్నారికి ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కుటుంబ సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. ఊరుగొండతో తనకు ఎప్పటి నుంచో ప్రత్యేక అనుబంధం ఉందని, గ్రామ ప్రజలతో కలిసి ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొన్నానని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.నాగూర్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఊరుగొండ గ్రామంతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, గ్రామ ప్రజల ఆప్యాయత మరువలేనిదని అన్నారు. చిన్నారి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మీయ వేడుకల్లో పాల్గొన్న చల్లా ధర్మారెడ్డి







**ఆత్మకూర్ ప్రజావాణి ప్రతినిధి ఆగస్టు 23**పరకాల: పరకాల నియోజకవర్గ పరిధిలో ఆదివారం నిర్వహించిన పలు వివాహ, పుట్టినరోజు వేడుకల్లో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడంతో పాటు చిన్నారులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన వెంగలదాసు విజయలక్ష్మి--కీ.శే. హరిశంకర్ దంపతుల కుమారుడు రణధీర్--ఆశాశైని వివాహానికి, లింగమడుగుపల్లి గ్రామానికి చెందిన వక్కల ఎల్లమ్మ--మల్లయ్య యాదవ్ దంపతుల కుమార్తె రవళి--నవీన్ వివాహానికి ఆయన హాజరయ్యారు. అలాగే తిరుమలగిరి గ్రామ బీఆర్ఎస్ యువజన నాయకుడు మిరియాల రాజు యాదవ్--అనూష వివాహంలో పాల్గొన్నారు. అక్కంపేట గ్రామానికి చెందిన కడుదుల రేవత--అశోక్ దంపతుల కుమార్తె రియాన్షిక పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. +జీవీజ 15వ డివిజన్ మొగిలిచెర్ల గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఆడెపు రజిత--శ్రీధర్ దంపతుల కుమారుడు పవన్ తేజ--శ్రవణసాహితీ వివాహానికి హాజరయ్యారు. దామెర మండలం ఊరుగొండ గ్రామానికి చెందిన గోలపల్లి కావ్యశ్రీ--వేణు దంపతుల కుమారుడి పుట్టినరోజు వేడుకలోనూ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయా కుటుంబ సభ్యులను ఆత్మీయంగా కలుసుకుని వారి సంతోషాల్లో భాగస్వాములయ్యారు. నూతన దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని చల్లా ధర్మారెడ్డి ఆకాంక్షించారు.

# అరుదైన హైడాటిడ్ సిస్ట్ శస్త్రచికిత్స విజయవంతం

● ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో డాక్టర్ మహిపాల్ ఆధ్వర్యంలో విజయవంతమైన ఆపరేషన్







**జమ్మికుంట ఆగస్టు 23 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణంలో అరుదైన క్లిష్టమైన శస్త్రచికిత్సను ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో జనరల్ సర్జన్ డాక్టర్ మహిపాల్ విజయవంతంగా నిర్వహించారుసిరిసేడు గ్రామానికి చెందిన 70 ఏళ్ల రైతు 16 సంవత్సరాల క్రితం హనుమకొండలోని ప్రముఖ ఆసుపత్రిలో కాలేయంలోని హైడాటిడ్ సిస్ట్‌ల తొలగింపునకు లాపరోటమీ శస్త్రచికిత్స చేయించుకున్నారు. అయితే ప్రస్తుతం ఆయనకు కాలేయంతో పాటు పొత్తికడుపులోని పెరిటోనియం ప్రాంతానికి కూడా హైడాటిడ్.వ్యాధివిస్తరించిందిఆపరేషన్ చేయడానికి దాదాపు 8 ఆసుపత్రులు నిరాకరించడంతోరోగి కుటుంబ సభ్యులు పలు ఆసుపత్రులను సంప్రదించిన అనంతరం చివరకు జమ్మికుంటలోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఆశ్రయించారు రోగిని పరీక్షించిన డాక్టర్ మహిపాల్ కాలేయంలో సుమారు 12 హైడాటిడ్ పరాన్నజీవి తిత్తులు ఉన్నట్లు గుర్తించారుపరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి ఎక్స్‌ప్లోరేటరీ లాపరోటమీ ద్వారా శస్త్రచికిత్స చేయాలని రోగిబంధువులకువివరించారుశస్త్రచికిత్స సమయంలో కాలేయంపొత్తికడుపు ప్రాంతంలో ఉన్న హైడాటిడ్ తిత్తులనువాటి గోడలను జాగ్రత్తగా తొలగించారు తిత్తుల్లోని పరాన్నజీవులు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా ఉండేందుకు ప్రత్యేకమైన స్కోలిసైడల్ ఏజెంట్ ఉపయోగించారు. క్లిష్టమైన పరిస్థితుల్లో డాక్టర్ మహిపాల్ తన అనుభవాన్ని ఉపయోగించి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారుఅరుదైన సాధారణంగా అధిక వ్యయంతో కూడుకున్న ఈ శస్త్రచికిత్సను అతి తక్కువ ఖర్చుతో విజయవంతంగా నిర్వహించడంపై రోగి కుటుంబ సభ్యులు డాక్టర్ మహిపాల్ మరియు ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారుగ్రామీణ ప్రాంతాల్లో కూడా క్లిష్టమైన అరుదైన శస్త్రచికిత్సలను అనుభవజ్ఞులైన వైద్యుల ఆధ్వర్యంలో అందుబాటులోకి తీసుకురావడం ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి

# వారసంత అంగడి పాత వ్యవసాయ మార్కెట్ రోడ్డు కు మార్చుపడినది

● పనులను పరిశీలించినమున్సిపల్ చైర్మన్
● జమ్మికుంట పట్టణంలో మంగ ళవారం జరిగే వారసంత (అంగడి) కొండూరీ కాంప్లెక్స్ నుండి పాత వ్యవసాయ మార్కెట్ తప్వకు





**జమ్మికుంట ఆగస్టు 23 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణ పరిధిలో ప్రతి మంగళవారం జరిగే వారసంత (అంగడి) కొండూరీ కాంప్లెక్స్ నుండి పాత వ్యవసాయ మార్కెట్ రోడ్డు కు మార్చుట పనులు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో ప్రతి మంగళ వారం జరిగే వారసంత (అంగడి) వల్ల కొండూరీ కాంప్లెక్స్ లో పాఠశాలలు హాస్పిటల్స్ బొమ్మల గుడి ప్రాంతంలో వర్షం వల్ల భురదమయం అవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మొన్న జరిగినటువంటి మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో అంగడి కొండూరీ కాంప్లెక్స్ నుండి పాత వ్యవసాయ మార్కెట్ రోడ్డుకు వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం వరకు లైటింగ్ పరిశుద్యంచెట్ల కొమ్మల తొలగింపు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలుపుతూ జమ్మికుంట పట్టణ పరిసర ప్రాంత ప్రజలు గ్రహించి సహకరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్ బోళ్ళ సదానందం కొలుగురి కిరణ్, మహేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ స్థాయిలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ బీజేపీ నేతలు

■ ఇంచార్జి వొడితల ప్రణ వ్ ఆధ్వర్యంలో భారీగా చేరికలు
■ బీఆర్ఎస్,బీజేపీ పార్టీలకు బిగ్ షాక్
■ ప్రతి కష్టంలో తోడుంటా,ప్రతి ఒక్కరికి అండగా ఉంటా
■ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరవేయాలి







కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామం నుండి పెద్ద ఎత్తున బీఆర్ఎస్,బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్.అనంతరం వారు మాట్లాడుతూ ఒకవైపు సంక్షేమ పథకాలు,మరొకవైపు అభివృద్ధి రెండు సమపాళ్ళలో ప్రభుత్వం అందిస్తుందని,నియోజవర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి ప్రజలకు ఇంచార్జి గా ప్రణవ్ బలంగా తీసుకువెళ్తున్నారని వారి ఆధ్వర్యంలో పని చేయడానికి ముందుకు వచ్చామని తెలిపారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు స్థానిక నాయకులతో కలిసి ప్రజలకు చేరవేస్తామని, మరిన్ని నిధులు తీసుకొచ్చి హుజురాబాద్ అభివృద్ధికి తోడ్పడతా మని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు సదానందం,మండల అధ్యక్షుడు పరశురామ రావు,గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్,యాదవ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్,డివైసి సెక్రటరీ సజ్జు,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సాగర్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు భాస్కర్,వార్డు సభ్యులు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రిజర్వేషన్లను ప్రశ్నించే ముందు అసమానతలను ప్రశ్నించాలి

- తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన
- మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు శంకర్ మాదిగ
- కాంస్టిట్యూఎన్సీ ఇంచార్జి దొడ్డే రాజేందర్ మాదిగ






**జమ్మికుంట ఆగస్టు 23 (ప్రజావాణి)**జమ్మికుంట లో నిర్వహించిన జిల్లా సమావేశంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ పాల్గొన్నారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఇటీవల జరిగిన రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళనలపై మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ తీవ్రంగా స్పందించారు దేశంలో కుల వివక్ష, సామాజిక అసమానతలు పూర్తిగా తొలగిపోకముందే రిజర్వేషన్లు తొలగించాలనే డిమాండ్ చేయడం సామాజిక న్యాయాన్ని తిరస్కరించడమేనని అన్నారు రిజర్వేషన్లు ఎవరి దయతో వచ్చినవి కావు రాజ్యాంగం కల్పించిన హక్కు. కుల వివక్షను నిర్మూలించకుండా రిజర్వేషన్లను నిర్మూలించాలని కోరడం ఎంతవరకు న్యాయంఅని ప్రశ్నించారు. కాబట్టి దేశ ఎస్సీ,ఎస్టీ,బీసీ ప్రజలారా మన వెనుక గోతులు తీసే ప్రయత్నం జరుగుతుంది.దీని వెనక బీజేపీ పార్టీ,ఆర్.ఎస్.ఎస్ ఉంది కాబట్టి ఎస్సీ,ఎస్టీ,బీసీ ప్రజలు గమనించాలిఅందరూ సంఘటితం అయ్యి అల్లర్ గా ఉండికుట్రలనుతిప్పికొట్టాలిభారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశమనిచెప్పుకుంటున్నామనికానీ పేదలకు అందుబాటులో నాణ్యమైన విద్య, ఉచిత వైద్యంఉపాధి ఆర్థిక భద్రత ఎందుకుకల్పించలేకపోతున్నారని ప్రశ్నించారు. లక్షల కోట్ల రూపాయల బడ్జెట్లో ఎంత ప్రజలకు చేరుతుందో ప్రభుత్వాలు ప్రజలకు లెక్క చెప్పాలనిడిమాండ్.చేశారుతెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించినశంకర్.మాదిగతెలంగాణలో దళితుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎన్ని సబ్సిడీ రుణాలు ఇచ్చింది ఎంతమంది దళిత యువతకు స్వయం ఉపాధి కల్పించింది ఎన్ని దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయిఎంత నిధులు విడుదలయ్యాయిఅనే పూర్తి వివరాలను ప్రభుత్వం ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారుదళితుల పేరుతో బడ్జెట్లు కేటాయించడం కాదు ఆ నిధులు దళిత కుటుంబాల జీవితాల్లో ఎంత మార్పు తీసుకొచ్చాయో చూపించాలి దళిత యువతకు రుణాలు ఉపాధివిద్య, భూమి వ్యాపార అవకాశాలు కల్పించి ఆర్థికంగా బలోపేతం చేయాలిఅన్నారు అదేవిధంగా కాంగ్రెస్ చేవెళ్ల ఎస్సీఎస్టిడిక్లరేషన్అమలుచేయాలిరిజర్వేషన్లను కాపాడు కోవడంతో పాటు దళితుల హక్కులు ఆత్మగౌరవంఆర్థిక సాధికారత కోసం మాదిగ హక్కుల దండోరా నిరంతరం పోరాడుతుంది.రిజర్వేషన్స్ వ్యతిరేక శక్తులను బొంద పెట్టడానికి తెలంగాణ నుండి మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యం లో బయలుదేరుతాం అని కొంగరి శంకర్ మాదిగ స్పష్టం చేశారుఈ కార్యమం లో జిల్లా అధ్యక్షులు రేణికుంట్ల కుమార స్వామి మాదిగ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి శ్రీనివాస్ మాదిగ హుజురాబాద్ కాంస్టిట్యూఎన్సీ ఇంచార్జి దొడ్డే రాజేందర్ మాదిగమోతె స్వామి మాదిగ మందమర్రి పట్టణ అధ్యక్షుడు కొలుగురి విజయ్ కుమార్ మాదిగ మోతె స్వామిఇల్లందు మండల అధ్యక్షుడు స్వామిదాస్ మాదిగ జమ్మికుంటా పట్టణ అధ్యక్షుడు దొడ్డే రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు

# పరకాల ఎక్సైజ్ స్టేషన్లో వాహనాల వేలం..



**ప్రజావాణి శాయంపేట**పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ నేరాలకు సంబంధించి పట్టుబడిన వాహనాలను ఈ నెల 25న (మంగళవారం) ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ పి. తాతాజీ తెలిపారు.పరకాల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్లో నిర్వహించే ఈ వేలంలో ఆసక్తి ఉన్న వారు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. వేలంలో పాల్గొనే వారు సంబంధిత వాహనం అప్సెట్ ప్రైస్లో 50 శాతం మొత్తాన్ని డిపాజిట్గా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు నిర్ణీత సమయానికి పరకాల ఎక్సైజ్ స్టేషన్కు చేరుకుని వేలంలో పాల్గొనాలని సీఐ పి. తాతాజీ సూచించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చందుపట్ల కీర్తి రెడ్డి



**ప్రజావాణి శాయంపేట** లలిత కన్వెన్షన్ హాల్లో శాయంపేట మండల వాస్తవ్యులు దుంపల సరోజన--రాజిరెడ్డి కుమారుడు తిరుపతి రెడ్డి, పావని రెడ్డి వివాహ మహోత్సవానికి హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నూతన దంపతుల వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా సాగాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాయరాకుల మొగిలి మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ జిల్లా కౌన్సిల్ సభ్యులు కానుగుల నాగరాజు బూత్ అధ్యక్షులు కడారి చంద్రమౌళి , సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్తి పారవశ్యంలో పెద్దతండా గ్రామప్రజలు

- ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించిన పెద్దతండా ఆడపడుచులు





**లక్ష్మీదేవిపల్లి/మన ప్రజావాణి (23 ఆగస్టు 26):** ఉమ్మడి రేగళ్ళలోని పెద్దతండ గ్రామ ఆడపడుచుల భక్తి శ్రద్ధలకు ప్రతీకగా ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించే కార్యక్రమం అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. బోనం ఎత్తుకున్న గ్రామ ఆడపడుచులు సంప్రదాయ వస్త్రధారణలో, ఆటపాటలతో, డీజే సౌండ్ హోరుతో ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ నిర్వహించిన బోనాల ఊరేగింపు భక్తి, ఆనందం, ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. గ్రామ వీధులన్నీ ముత్యాలమ్మ తల్లి నామస్మరణతో మార్మోగగా, ప్రతి అడుగులో భక్తి, ప్రతి ముఖంలో ఆనందం, ప్రతి హృదయం లో అమ్మవారి ఆశీస్సులపై నమ్మకం కనిపించింది మన పూర్వీకుల సంప్రదాయాలను కాపాడుకుంటూ, భావితరాలకు మన సంస్కృతి గొప్పతనాన్ని చాటిచెప్పేలా ఈ బోనాల పండుగను ఇంత ఘనంగా నిర్వహించడం అందరికీ గర్వకారణం. ముత్యాలమ్మ తల్లి కరుణాకటాక్షాలు పెద్దతండా గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో కళకళలాడాలని ముత్యాలమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా భక్తులు, గ్రామపెద్దలు, ప్రజలందరూ పాల్గొని బోనాలు సమర్పించారు.

# అనంతారంలో ఘనంగా బోనాల పండుగ



**గుమ్మడిదల, ఆగస్టు 23 (ప్రజావాణి):** గుమ్మడిదల మండలం అనంతారం గ్రామంలో పోచమ్మ బోనాల పండుగను గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు, బోనాలు సమర్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హాజరై పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, సర్పంచ్ కొమ్ము శ్రీను, ఉప సర్పంచ్ యాదిరెడ్డి, మాజీ సర్పంచ్ కిష్టయ్య, నాయకులు గోపాల్, రాములు, అశోక్, ప్రభాకర్, శ్రీకాంత్, లక్ష్మణ్, నర్సింలు, మానయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ లో ఘనంగా బోనాల ఉత్సవాలకు

- అమ్మవారికి బోనాలు సమర్పించాడానికి పోటెత్తిన మహిళలు
- శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారికి బోనం సమర్పించిన మాజీ సర్పంచ్ తోటకూర లక్ష్మి జంగయ్య యాదవ్
- అమ్మవారిని దర్శి ంచుకున్న డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్





**మేడిపల్లి ఆగస్టు 23( మన ప్రజావాణి)** శ్రావణమాసం బోనాలను పురస్కరిం చుకొని బోడుప్పల్ లో బోనాల సంబురాలు అంబరాన్నంటాయి.తెలం గాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నగరంలో ఎక్కడ చూసినా పండుగ వాతావరణం నెలకొంది. బోనాల పండుగను పురస్కరించుకొని ఆదివారం ఉదయం నుంచే అమ్మవారి ఆలయాలకు చేరుకున్న భక్తులు, బోడుప్పల్ మాజీ సర్పంచ్ తోటకూర లక్ష్మి జంగయ్య యాదవ్ భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు.బోనాల ఉత్సవాల సందర్భంగా బంగారు మైసమ్మ అమ్మవారి ఆలయంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తమ కుటుంబ సభ్యులతో కలిసి బంగారు మైసమ్మ అమ్మవారిని దర్శించుకొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ బొబ్బల లక్ష్మారెడ్డి వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాల తో ఉండాలని ప్రార్థించారు. బోడుప్పల్ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో,ఐకమత్యంతో ఘనంగా జరుపుకోవాలని కోరారు.ఈ సందర్భంగా బోడుప్పల్ ప్రజలతో పాటు తెలంగాణ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బొడుప్పల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పోగుల నర్సింహ్మారెడ్డి,బొడుప్పల్ డివిజన్ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్,చెంగిచెర్ల డివిజన్ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ చీరాల నర్సింహ్మా, నాయకులు దానగాళ్ళ యాదగిరి,కొత్త కిరణ్ గౌడ్, సత్యమూర్తి యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్పంచుల సంఘం అధ్యక్షులుగా బోయిని శంకర్




**బీర్కూర్ :**బీర్కూర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులుగా దామరంచ గ్రామ సర్పంచ్ బోయిని శంకర్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బీర్కూర్ మండలంలోని రైతు నగర్ లో గల సామూహిక కళ్యాణ మండపంలో మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు ఆదివారం సమావేశమయ్యారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా బోయిని శంకర్ (దామరాంచ), ఉప అధ్యక్షులుగా బాన్సువాడ మాణేవ్వ (కిష్టపూర్), ప్రధాన కార్యదర్శిగా దేవి సింగ్ (తిమ్మాపూర్ తండా)లను మండలంలోని సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. అనంతరం బోయిని శంకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్, నిజామాబాద్ డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డిల సహకారంతో మండలంలోని సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బీర్కూరు మండల సర్పంచుల కార్యవర్గాన్ని సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# పేద విద్యార్థులకు జనసేన నేత చేయూత.. 43 మందికి దుప్పట్లు పంపిణీ





**పెనుమూరు ( ప్రజావాణి ప్రతినిధి) ఆగస్ట్ 23** కార్వేటినగరం గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని కార్వేటినగరం మండలంలో జనసేన పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీ మాల వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ యుగంధర్ పొన్న విద్యార్థులకు అండగా నిలిచారు.కార్వేటినగరం మండలంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలుర వసతి గృహంలో ఇంటర్మీడియట్, ఐటీఐ, డిగ్రీ చదువుతున్న 43 మంది విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన సహాయాన్ని అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ యుగంధర్ పొన్న మాట్లాడుతూ విద్యార్థులు విద్యపై పూర్తి దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్వేటినగరం మండల ఉపాధ్యక్షురాలు సెల్వి, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి అన్నామలై, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ చంద్రబాబుతో పాటు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లాపల్లవి





**అనంత పురం ఆగస్టు 23 ప్రజా వాణి** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి స్పష్టం చేశారు. అనంతపురం నగర సమీపంలో ఉన్న మార్కెట్ యార్డ్ ను చైర్ పర్సన్ పరిశీలించి అనంతరం రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ఇవ్వడం జరుగుతోందన్నారు. ప్రతి ఏటా రైతులకు 20 వేల చొప్పున రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయడం జరుగుతోందన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు కేవలం 7వేల నుండి 9 వేల రూపాయలు మాత్రమే అందేదన్నారు. టిడిపి ప్రభుత్వంలో రైతులకు ఉచితంగా డ్రిప్పులు ,స్ప్రింకర్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ పథకాలను మొదట ప్రవేశపెట్టింది టిడిపి నే అన్నారు. అనంతరం మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ బల్లా పల్లవి తన ఇద్దరు కుమారులతో, కలిసి మార్కెట్యార్డ్లో రైతులకు ఉచితంగా భోజనాలు వడ్డించి, వారితో ఆప్యాయంగా పలకరించారు. వారితో కాసేపు ముచ్చటించారు.

# రాయలసీమను హార్టికల్చర్ హబ్ చేస్తామని చంద్రబాబు అంటున్నారు

■ పండ్ల తోటలు ఎండిపో తుంటే ప్రభుత్వం ఏమి చేస్తోంది
■ నీటి సమస్యపై కాల్వ శ్రీనివాసులు మాత్రమే మాట్లాడారు మిగతా ఎమ్మెల్యేలు ఏమి చేస్తున్నారు
■ కరువు సీమ గురిం చి ఆలోచించే బి బాధ్యత ఎవరికీ లేదా?
■ ఇప్పటికే రెండేళ్ల వ్యవధిలో 200 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు
■ శ్రీశైలం నుంచి రాయలసీమకు ఎక్కువ నీటిని తీసుకొచ్చేలా చర్యలు తీసుకోండి
■ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



**అనంత పురం బ్యూరో ఆగస్టు 23 ప్రజా వాణి** ఎల్‌నినో ప్రభావం ఆగస్టుకు తగ్గిపోతుందని అంతా అనుకున్నారు. కానీ ఇది సూపర్ ఎల్‌నినో అని, ఏడాది అంతా ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రభుత్వం ఎల్‌నినోపై ప్రచారం చేయడమే గానీ ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడంలో విఫలమైంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో తాగు, సాగునీటితో పాటు పశుగ్రాసం కొరత తీవ్రంగా ఉండనుంది. గత ఖరీఫ్‌లో కూడా పంటల సాగు తగ్గిపోవడంతో ప్రస్తుతం పశుగ్రాసానికి ఇబ్బందులు వస్తున్నాయి. ఏ గ్రామంలోనూ గడ్డివాములు కనిపించని పరిస్థితి వచ్చింది. ఇప్పటికే మార్కెట్ యార్డులకు పశుసంపద తరలిపోతోంది. దేశంలోనే అత్యల్ప వర్షపాతం నమోదయ్యే జిల్లాల్లో మనది రెండోది. గతంలో ఈ ప్రాంతంలో డొక్కల కరువు వచ్చింది. మళ్లీ అలాంటి పరిస్థితులు వచ్చేలా ఉంది. ఈ ఖరీఫ్ సీజన్‌లో అనంతపురం జిల్లాలో 45 శాతం లోటు వర్షపాతం, శ్రీసత్యసాయి జిల్లాలో 53 శాతం లోటు వర్షపాతం నమోదైంది. అనంతపురం జిల్లాలో 55 శాతం, సత్యసాయి జిల్లాలో 45 శాతం మాత్రమే పంటలు సాగులోకి వచ్చాయి. ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు కూడా వాడుముఖం పడుతున్నాయని కొన్ని చోట్ల ఎండిపోతున్నాయనీ వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని హెచ్ ఎల్ సి కాలనీ వద్ద ఉన్న వైసీపీ కార్యాలయంలో అనంత వెంకటరామిరెడ్డి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.

తుంగభద్ర డ్యాం నుంచి జిల్లాకు 27 టీఎంసీలు రావాల్సి ఉంటే ఈ ఏడాది 16 టీఎంసీలు మాత్రమే అని చెబుతున్నారు. శ్రీశైలంలో ప్రస్తుతం 167 టీఎంసీలు అందుబాటులో ఉన్నాయి. పరిస్థితి ఆశాజనకంగా ఉన్నా రాయలసీమకు తగినన్ని నీళ్లు తీసుకురావడంలో విఫలం అవుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్ట్ రాయలసీమ, కోస్తాకు ఆయువుపట్టు. ప్రభుత్వం అన్ని ప్రాంతాలను సమానంగా చూడాలి. కానీ రాయలసీమను గాలికి వదిలేస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ముగ్గురు మంత్రులు, ఇద్దరు ఎంపీలు, ఎమ్మెల్యేలంతా అధికార పార్టీ వాళ్లే. ఎవరూ నీటి సమస్య, పంటల గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు.
తుంగభద్ర నుంచి 16 టీఎంసీలు, హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా 4 టీఎంసీలు వస్తాయని చెబుతున్నారు.హంద్రీనీవాకు ఏడాదిలో 3800 కోట్లు ఖర్చు చేశాం.. 3850 క్యూసెక్కులకు సామర్థ్యాన్ని పెంచాం అని ప్రభుత్వం చెబుతున్నా పరిస్థితి అలా లేదు. కేవలం 2800--3000 క్యూసెక్కులకే వస్తున్నాయి.పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ సామర్థ్యం 40 వేల క్యూసెక్కులకు ఉన్నా కేవలం 7000 క్యూసెక్కులే వదులుతున్నారు.రాయలసీమ పరిస్థితి ఇలా ఉంటే తెలంగాణ మాత్రం నీటిని తరలించుకుపోతోంది.
శ్రీశైలంలో ఇలాగే పరిస్థితి కొనసాగితే మరో పది రోజుల్లో నీళ్లు ఖాళీ అవుతాయి. గోదావరి జలాలను పట్టిసీమ ద్వారా పోలవరం కుడి కాలువలోకి పంపి.. ఆ నీటిని కృష్ణా డెల్టాకు, ఆ తర్వాత ప్రకారం బ్యారేజీకి పంపుతాం.. తద్వారా కృష్ణా జలాలను రాయలసీమకు పంపుతామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఇప్పటికే గోదావరి నుంచి పట్టిసీమ ద్వారా 27 టీఎంసీలను డ్రా చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో శ్రీశైలం నుంచి మళ్లీ కృష్ణా జలాలను అక్కడికి తీసుకెళ్తే రాయలసీమ పరిస్థితి ఏంటి? అనంతపురం జిల్లాలో సాగు కోసం నీటిని వాడుకుంటే చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు. గస్తీలు పెడుతున్నారు. కర్ణాటకలో ఆరుతడి పంటలకు నీళ్లు అందిస్తున్నారు. కానీ ఇక్కడ మాత్రం హెచ్ఎల్‌సీ కింద పంటలు వద్దు.. హంద్రీనీవా నీటిని వాడుకోవద్దు అంటున్నారు. సాగుకు అవసరం మేరకు నీటిని ఎలా వాడుకోవాలో కనీసం ఆలోచన చేయరా? రాయలసీమను హార్టికల్చర్ హబ్ చేస్తామని చంద్రబాబు అంటున్నారు. ముందుగా పండ్ల తోటలను కాపాడు స్వామీ అని చంద్రబాబును కోరుతున్నాం. మరో రెండు నెలలు ఇదే పరిస్థితి కొనసాగితే చెట్లకు ట్యాంకర్లతో నీటిని పెట్టాల్సి వస్తుంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ప్రజాప్రతినిధులు స్పందించి సీఎంను కలవాలి. రాయలసీమకు ఎక్కువగా నీరు విడుదల చేయాలని కోరాలి. కలెక్టర్, ఇరిగేషన్ అధికారులు ఈ విషయంలో ఏమీ చేయలేరునీటి సమస్యపై కాలవ శ్రీనివాసులు మాత్రమే మాట్లాడారు. మిగిలిన వాళ్లకు బాధ్యత లేదా? ఉరవకొండ, శింగనమల, తాడిపత్రి, రాప్తాడు, ధర్మవరం పరిధిలో హెచ్ఎల్‌సీ నీళ్లు అవసరం అవుతాయి. అలాంటప్పుడు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలుగా మీరు మాట్లాడలేరా? చరిత్రలో ఎన్నడూ లేని విధంగా హంద్రీనీవా ద్వారా గత ఏడాది 52 టీఎంసీలు తెచ్చామంటున్నారు. అందులో 25 టీఎంసీల వరకు ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే వాడామని అంటున్నారు. మార్చిలో హంద్రీనీవా ద్వారా నీటి విడుదల ఆగింది. మరి వచ్చిన నీళ్లన్నీ ఎక్కడకు వెళ్లాయి? రూ.3800 కోట్లతో హంద్రీనీవా సామర్థ్యం పెంచాం. 3850 క్యూసెక్కులు తెస్తున్నాం అంటున్నారు. కానీ ఈ రోజుకీ 12 పంపులు ఆడడం లేదు. మరి 3850 క్యూసెక్కులకు ఎలా తీసుకొస్తున్నారు?హంద్రీనీవా ద్వారా 3850 క్యూసెక్కులను ఎందుకు తీసుకురావడం లేదు? పోతిరెడ్డిపాడు ద్వారా 40 వేల క్యూసెక్కులను కాకుండా 7 వేలకే ఎందుకు పరిమితం అవుతున్నారు? ఈ రెండు ప్రాజెక్టుల సామర్థ్యం మేరకు నీటిని విడుదల చేయాలి.కరువు సీమ గురించి ఆలోచించే బాధ్యత ఎవరికీ లేదా? హెచ్ఎల్ఎంసీ, నార్త్ కెనాల్, సౌత్‌కెనాల్, జీబీజీ కింద 80 వేల ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగయ్యాయి. కనీసం ఆ పంటలకు నీరు అందిస్తే రైతులు, పశువులకు గ్రాసం కోసం ప్రయోజనం చేకూరుతుంది. హంద్రీనీవా ద్వారా 25 టీఎంసీలు తీసుకువచ్చేందుకు ప్రజాప్రతినిధులంతా కలిసికట్టుగా సీఎంను కలవండి. ఉద్యాన పంటలు ఎండిపోకుండా రక్షక తడులు అందించండి. వీబీజీరాంజీ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి.పశుగ్రాసం కొరత రాకుండా ఉండేందుకు ఇప్పటికే బోర్లు ఉన్న రైతులకు పరిహారం అందజేసి అక్కడ పశుగ్రాసం పెంచండి.ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయి. చాలా మంది రైతులు అన్నీ సిద్ధం చేసుకుని పంటలు వేయలేదు. ఆ రైతులందరికీ ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా ఇస్తామన్న భరోసాను ఇవ్వండి. జిల్లాలో మళ్లీ వలసలు కొనసాగకుండా చర్యలు తీసుకోండి. ఇప్పటికే రెండేళ్ల వ్యవధిలో 200 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆ కుటుంబాలకు పరిహారం అందజేండి. శ్రీశైలం నుంచి రాయలసీమకు ఎక్కువ నీటిని తీసుకొచ్చేలా చర్యలు తీసుకోండి.

# ఇంటింటికీ 'ఇందిరమ్మ' కుట్టుమిషన్లు



● బీసీ మహిళలకు ఉపాధి

**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 23, ప్రజావాణి:**తెలంగాణ ప్రభుత్వం మహిళల సాధికారత, ఆర్థికాభివృద్ధికి ఇందిరా మహిళా శక్తి ద్వారా అనేక సంక్షేమ పథకాలు, ఉపాధి అవకాశాలను అనిపిస్తోందని గంగాపురి నాలుగవ వార్డు కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు తెలిపారు. ఇందులో భాగంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పించే ఉద్దేశంతో 'ఇంటింటికీ ఇందిరమ్మ కుట్టుమిషన్' పథకాన్ని అమలు చేయనుంది.ఈ పథకం ద్వారా అర్హులైన బీసీ మహిళలకు రూ.12 వేల విలువైన ఆటోమేటిక్ కుట్టుమిషన్లను 100 శాతం సబ్సిడీపై ఉచితంగా అందించనున్నారు. అర్హత కలిగిన మహిళలు ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.గంగాపురి గ్రామంలోని అర్హులైన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము.

# డ్రోన్‌తో విద్యుత్ పనులు.. జిల్లాలో వినూత్న ప్రయోగం

● తంగళ్లపల్లి మండల కేంద్రంలో ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో ప్రయోగాత్మకంగా డ్రోన్ వినియోగం





**తంగళ్లపల్లి ప్రజావాణి ఆగస్టు 23** విద్యుత్ పనుల్లో ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఎస్పీడీసీఎల్ అధికారులు వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో తొలిసారిగా ప్రమాదకర ప్రాంతాల్లో విద్యుత్ లైన్ల ఏర్పాటుకు డ్రోన్ సాంకేతికతను వినియోగించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని మల్లప్పకుంట సమీపంలో విద్యుత్ తీగలను డ్రోన్ సహాయంతో తరలించి లైన్ ఏర్పాటు చేసే ప్రక్రియను ప్రయోగాత్మకంగా చేపట్టారు.సాధారణంగా విద్యుత్ తీగలను ఏర్పాటు చేసే సమయంలో సిబ్బంది ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లాల్సి రావడంతో సమయం, శ్రమతో పాటు భద్రతపరమైన ఇబ్బందులుఎదురవుతుంటాయి. ఈ సమస్యలకు పరిష్కారంగా డ్రోన్ సాంకేతికతను వినియోగించారు. సుమారు 200 మీటర్ల దూరం వరకు విద్యుత్ తీగను డ్రోన్ ద్వారా సురక్షితంగా తరలించి అవసరమైన ప్రాంతానికి చేర్చారు.డ్రోన్ వినియోగంతో విద్యుత్ పనుల్లో సిబ్బంది శ్రమ తగ్గడంతో పాటు పనులు వేగంగా పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా కొండలు, చెరువులు, కాలువలు, ఇతర ప్రమాదకర ప్రాంతాల్లో విద్యుత్ లైన్ల ఏర్పాటు, తీగల తరలింపు వంటి పనులకు ఈ సాంకేతికత ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.విద్యుత్ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించడం ద్వారా పనుల్లో వేగం, భద్రత, సామర్థ్యం పెంచే దిశగా ఎస్పీడీసీఎల్ చేపడుతున్న చర్యల్లో భాగంగానే ఈ ప్రయోగాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. భవిష్యత్‌లో అవసరమైన ప్రాంతాల్లో డ్రోన్ సాంకేతికతను మరింతగా వినియోగించే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు.

# ఎస్ఐఆర్ ఫేజ్--2పై బీఎల్ఏలకు అవగాహన





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 23, ప్రజావాణి:** పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని పాలకుర్తి, కమాన్‌పూర్, రామగిరి, ముత్తారం, మంథని మండలాలకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్లకు (బి ఎల్ ఏ) ఎస్ఐఆర్ (ఎస్ ఐ ఆర్) ఫేజ్--2 ప్రక్రియపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంథని మంత్రి శ్రీధర్‌బాబు క్యాంపు కార్యాలయంలో టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు స్క్రీన్ ద్వారా సమగ్రంగా వివరించారు.ఫేజ్--2లో చేపట్టాల్సిన ప్రక్రియ, బూత్ స్థాయిలో బీఎల్ఏల బాధ్యతలు, ఓటర్ల వివరాల పరిశీలన, ఓటరు జాబితాలో తప్పులు, మార్పులు, సవరణలను గుర్తించే విధానాన్ని ప్రదర్శన ద్వారా వివరించారు. ఓటరు జాబితా సక్రమంగా ఉండేలా బీఎల్ఏలు బాధ్యతగా పనిచేయాలని సూచించారు.

# నడికూడా మండలం లో కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభం



**నడికూడ ప్రజావాణి ప్రతినిధి ఆగస్టు 23** నడికూడా మండలం: కౌకొండ గ్రామంలో కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభమైందని గ్రామ మాజీ ఎంపీటీసీ సతీష్ తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.01 అక్టోబర్ 2008 లేదా అంతకు ముందు జన్మించిన వారు ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. ఓటరు నమోదు కోసం ఆధార్ కార్డు, జనన ధృవీకరణ పత్రం లేదా పదో తరగతి మెమో, బదిలీ ధృవీకరణ పత్రం, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, కుటుంబ సభ్యుల్లో ఒకరి ఓటరు గుర్తింపు కార్డు, మొబైల్ నంబర్ వంటి వివరాలు అవసరమని పేర్కొన్నారు.అదేవిధంగా గత ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఓటు తొలగిపోయిన వారు, కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు, నూతనంగా వివాహం చేసుకున్న వారు తమ వివరాలను పరిశీలించుకుని అర్హతకు అనుగుణంగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సతీష్ సూచించారు.గ్రామ, వార్డు సచివాలయాలు, మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో పరిశీలించుకుని అవసరమైతే నూతనంగా నమోదు చేసుకోవాలని కోరారు."మీ ఓటు -- మీ హక్కు. ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలి" అని కౌకొండ గ్రామ మాజీ ఎంపీటీసీ సతీష్ అన్నారు.

# పలాస ఉద్దానము లో ఎయిర్ పోర్టు నిర్మాణానికి రంగం సిద్ధం

■ ఈ నెల 25 న డిల్లీ లో ప్రత్యేక సమావేశం జరగనుంది.
■ ఎయిర్ పోర్టు నిర్మాణానికి అవ సరమైనా భూమిని ఎంపిక ప్రక్రియ పూర్తి చేసిన అధికారులు
■ 246 కోట్లు వ్యయము తో ఎయిర్ పోర్టు కు నిర్మాణానికి అవసర మంటున్న అధికారులు







**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలోని పలాస ఉద్దానము లో ఎయిర్‌పోర్టుకు నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. వీటి నిర్మాణంపై ఈనెల 25న ఢిల్లీలో జరిగే భేటీలో కేంద్ర విమానయాన మంత్రిత్వశాఖ తుది నిర్ణయం తీసుకోనుంది.పలాస డివిజన్ లో ఉద్దనము గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. వీటి నిర్మాణంపై ఈనెల 25న ఢిల్లీలో జరిగే భేటీలో కేంద్ర విమానయాన మంత్రిత్వశాఖ తుది నిర్ణయం తీసుకోనుంది. ఈ సమావేశానికి రాష్ట్ర మౌలిక సదుపాయాల కల్పనా శాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ బృందం హాజరవుతోంది. శ్రీకాకుళం జిల్లా పలాస డివిజన్‌లో 1,270.50 ఎకరాల పట్టాభూమి, 117.27 ఎకరాల డి-పట్టా భూమి, 254.53 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ఎంపిక చేశారు. మందస మండలంలోని బిడ్మి, బేతాళపురం, లక్ష్మీపురం, వజ్రపుకొత్తూరు మండలం చీపురుపల్లి,మెట్టూరులో భూ సేకరణకు రాష్ట్ర విమానాశ్రయాభివృద్ధి సంస్థ ప్రతిపాదనలను సిద్ధం చేసింది. ఈ భూసేకరణకు 246 కోట్ల వ్యయం అవుతుందని ఏపీఏడీసీఎల్ అంచనా వేసింది. అదేవిధంగా కుప్పం విమానాశ్రయం కోసం 1,848 ఎకరాలను సేకరించాలని ఏపీఏడీసీఎల్ నిర్ణయించింది. ఈ రెండు గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలకూ భూములు గుర్తించడంతో నిర్మాణానికి ఆమోదం తెలపాలంటూ కేంద్ర విమానయాన మంత్రిత్వ శాఖను రాష్ట్ర ప్రభుత్వం కోరనుంది. అనువైన భూమిని గుర్తించినందున కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

# బోయకొండలో పేకాట శిబిరంపై పోలీసుల దాడి

● 24 మంది అరెస్ట్.. రూ.5.03 లక్షల నగదు, వాహనాలు స్వాధీనం





**మన ప్రజావాణి చౌడేపల్లి, ఆగస్టు 23**బోయకొండ భవానీనగర్ పరిసరాల్లో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై చౌడేపల్లి పోలీసులు మెరుపుదాడి చేశారు. పేకాట ఆడుతున్న 24మందిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. వారి నుంచి భారీగా నగదు, వాహనాలు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం దిగువపల్లి పంచాయతీ పరిధిలోని బోయకొండ భవానీనగర్‌లో కొందరు వ్యక్తులు బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో చౌడేపల్లి ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు, సిబ్బంది అక్కడికి చేరుకుని పేకాట శిబిరంపై ఆకస్మికంగా దాడి చేశారు. పోలీసులను చూసి తప్పించుకునే అవకాశం లేకుండా శిబిరాన్ని చుట్టుముట్టి పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు.

**రూ.5.03 లక్షలు స్వాధీనం**

పోలీసుల దాడిలో 24 మంది పేకాటరాయుళ్ల నుంచి రూ.5,03,000 నగదు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు ద్విచక్ర వాహనాలు, 18 సెల్‌ఫోన్లు, మూడు కార్లు పోలీసుల స్వాధీనమయ్యాయి. పేకాట నిర్వహణకు సంబంధించిన సామగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

**ఏపీ గేమింగ్ యాక్ట్ కింద కేసు**

ఈ ఘటనపై చౌడేపల్లి పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 76/2026, సెక్షన్ 9(1) ఏపీ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. పట్టుబడిన 24 మందిని అరెస్టు చేసి తదుపరి చర్యల కోసం కోర్టుకు హాజరుపరచనున్నట్లు పోలీసులు వెల్లడించారు. పేకాట శిబిరాల నిర్వహణపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు పోలీసులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బోయకొండ పరిసరాల్లో ఇంత పెద్ద సంఖ్యలో వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# ఆధునిక పద్ధతులతో పట్టు సాగు.. అధిక దిగుబడులే లక్ష్యం

- పెనుమూరులో 'నా పట్టు.. నా అభిమానం' కార్యక్రమం -- రైతులకు సాంకేతిక సూచనలు

**పెనుమూరు (ప్రజావాణి ప్రతినిధి)ఆగస్ట్ 23** పట్టు సాగులో ఆధునిక పద్ధతులను అవలంబిస్తూ నాణ్యమైన మల్బరీ ఆకులు, పట్టుగూళ్ల ఉత్పత్తిని పెంచుకోవాలని పట్టు పరిశ్రమ శాఖ, సెంట్రల్ సిల్క్ బోర్డు అధికారులు రైతులకు సూచించారు. చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం గంగుపల్లెలో రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ, సెంట్రల్ సిల్క్ బోర్డు ఆధ్వర్యంలో 'నా పట్టు.. నా అభిమానం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టు రైతులకు మల్బరీ తోటల నిర్వహణ, పట్టు పురుగుల పెంపకం, పురుగుల పెంపక గదుల పరిశుభ్రత, నాణ్యమైన పట్టుగూళ్ల ఉత్పత్తి తదితర అంశాలపై అధికారులు, శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. పాత పద్ధతులకు స్వస్తి పలికి శాస్త్రీయ, ఆధునిక విధానాలను పాటిస్తే తక్కువ వ్యయంతో మెరుగైన దిగుబడులు సాధించవచ్చని వివరించారు.





**పురుగుల పెంపకంలో పరిశుభ్రత కీలకం**

పట్టు పురుగుల పెంపకం గదులను శుభ్రం చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా ఫేస్ మాస్కులు ధరించాలని అధికారులు సూచించారు. రైతుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని రాయితీపై ఫేస్ మాస్కులు అందజేస్తామని తెలిపారు.
నాణ్యమైన మల్బరీ ఆకుల దిగుబడి కోసం పోషకాలను పిచికారీ చేసే విధానాన్ని రైతుల సమక్షంలో ప్రదర్శించి, దాని ఉపయోగాలను వివరించారు. పట్టు పురుగులకు నాణ్యమైన మల్బరీ ఆకులను అందిస్తే ఆరోగ్యవంతమైన పురుగులు పెరిగి, నాణ్యమైన పట్టుగూళ్ల ఉత్పత్తి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

**మార్కెట్‌లోనూ అప్రమత్తత అవసరం**

పట్టుగూళ్ల మార్కెట్‌లో విక్రయించే సమయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా అధికారులు సూచనలు చేశారు. గూళ్ల నాణ్యతకు అనుగుణంగా సరైన ధర పొందేందుకు పాటించాల్సిన విధానాలను వివరించారు. నాణ్యత పెంచుకోవడం ద్వారా మార్కెట్‌లో మెరుగైన ధరను పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.

**వేరుకుళ్లుపై ముందస్తు జాగ్రత్తలు**

సెంట్రల్ సిల్క్ బోర్డు శాస్త్రవేత్త తంగరోజా మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ప్రభావంతో మల్బరీ పంటకు వేరుకుళ్లు తెగులు సోకే అవకాశం ఉందని హెచ్చరించారు. రైతులు ముందస్తు నివారణ చర్యలు చేపట్టి పంటను కాపాడుకోవాలని సూచించారు. ఆధునిక సాగు పద్ధతులను పాటించడం ద్వారా నాణ్యమైన మల్బరీ ఆకులు, పట్టుగూళ్ల ఉత్పత్తిని పెంచుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ శాఖ జిల్లా అధికారి వాణి, సెంట్రల్ సిల్క్ బోర్డు శాస్త్రవేత్త తంగరోజా, అసిస్టెంట్ డైరెక్టర్ గీత, సెరికల్చర్ ఆఫీసర్ వెంకటలక్ష్మి, టెక్నికల్ అసిస్టెన్స్ ు. తులసి, పట్టు పరిశ్రమ శాఖ సిబ్బంది, మండలంలోని పట్టు రైతులు పాల్గొన్నారు.

రైతులకు క్షేత్రస్థాయిలో సాంకేతిక సహకారం అందిస్తూ, ఆధునిక పద్ధతులపై నిరంతర అవగాహన కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

# పాఠశాలల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి..

- బాలికకు నిమ్స్ లో మెరుగైన వైద్య చికిత్స చేయిస్తా..
- బిఆర్ఎస్ పార్లమెంటరీ లీడర్ రవిచంద్ర

**ప్రజావాణి,ఇనుగుర్తి:** మండల కేంద్రం ఇనుగుర్తి లోని జిల్లా పరిషత్ హై స్కూల్, పిఎస్ ల అభివృద్ధి పనులలో వేగం పెంచాలని బిఆర్ఎస్ పార్లమెంటరీ లీడర్,ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సంబంధిత అధికారులను గుత్తేదారులను ఆదేశించారు. రవిచంద్ర తనకు విద్యాబుద్ధులు నేర్పిన స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రం లోని పిఎస్,జడ్పిహెచ్ఎస్ ను ఆదివారం సందర్శించారు. సంబంధిత ప్రాథమిక,ఉన్నత పాఠశాలలు శిథిలావస్థకు చేరుకోవడాన్ని చూసి చలించిన ఎంపీ రవిచంద్ర 7 కోట్ల రూపాయలతో వాటికి నూతన భవనాల నిర్మాణాలను నిర్మింపజేస్తున్న విషయం తెలిసిందే. ఎంపీ రవిచంద్ర తన కుటుంబం తరపున కోటి రూపాయలు విడుదల చేసి,చమురు సంస్థల నుంచి 6 కోట్ల రూపాయలు మంజూరు చేయించారు. ఈ నిధులతో ప్రస్తుతం ఉన్న చోటనే రాష్ట్రంలోనే ఆధునిక నూతన భవనాల నిర్మాణానికి జూన్ 26 న,భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన పెద్దన్న వద్దిరాజు కిషన్ తదితర గ్రామ ప్రముఖులతో కలిసి పాఠశాల సందర్శించి,పరిశీలించి పనులను మరింత వేగవంతం చేయాల్సిందిగా పలు సూచనలు చేశారు,సలహాలిచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట స్థానిక సర్పంచి తమ్మడపల్లి కుమార్,సన్నిహితులు వేం రాంచంద్రారెడ్డి, ఉపసర్పంచి సత్తూరి యాదగిరి,దిశ కమిటీ సభ్యులు బాబురావు,ధీకొండ వెంకన్న గౌడ్,గోపం దాసు కృష్ణ, గుజ్జునూరి వెంకన్న,కొలిపాక నారాయణ,యాదగిరి తదితరులు ఉన్నారు.





**బాలికకు నిమ్స్ లో మెరుగైన వైద్యం అందచేయిస్తా..**

ఇనుగుర్తి గ్రామపంచాయతీలో డ్రైవర్ గా పనిచేస్తున్న గుజ్జునూరి ప్రసాద్ సంతోష దంపతుల కూతురు మౌనిత (6 సం.లు)తల సేమియా వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎంపీ రవిచంద్ర చిన్నారిని పరామర్శించి ఆరోగ్యంపై ఆరా తీశారు. కేషీట్స్ పరిశీలించారు. మెరుగైన వైద్య చికిత్స అందించడానికి హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం అన్ని ఏర్పాట్లు చేయిస్తానని హామీ ఇచ్చారు. అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు. దీంతో బాలిక తల్లిదండ్రులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# బిజ్జూర్ అభివృద్ధికి బాటలు వేస్తున్న సర్పంచ్ అల్మా లక్ష్మీ వెంకట్‌రెడ్డి

- భారీ మెజార్టీతో విజయం.. మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం, ఎమ్మెల్యే రామారావు పటేల్ సహకారంతో పలు అభివృద్ధి పనులు సంక్షేమ ల పథకాలు అర్హులందరికీ అందేలా కృషి

**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, ఆగస్టు 23:--**నిర్మల్ జిల్లా బైంసా మండలం బిజ్జూర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి సర్పంచ్ అల్మా లక్ష్మీ వెంకట్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారు. 2025 సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల్లో 785 మంది ఓటర్లకు గాను 584 ఓట్లు సాధించి భారీ మెజార్టీతో సర్పంచ్‌గా ఎన్నికైన ఆమె.. గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతున్నారు. గతంలో 2019 నుంచి 2024 వరకు బిజ్జూర్ గ్రామానికి ఎంపీటీసీగా పనిచేసిన అల్మా లక్ష్మీ వెంకట్‌రెడ్డికి గ్రామ సమస్యలపై అవగాహన ఉండటంతో అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సహకారంతో వివిధ అభివృద్ధి పనులకు నిధులు సమకూర్చి పనులను చేపట్టారు.

**మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట**

గ్రామంలో రూ.33 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టగా.. రూ.10 లక్షలతో వీఓ బిల్డింగ్, మరో రూ.10 లక్షలతో వీఓ షెడ్, రూ.30 లక్షలతో అగ్రికల్చర్ గోదాం, రూ.20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం, రూ.12 లక్షలతో అంగన్‌వాడీ భవనం నిర్మాణానికి చర్యలు చేపట్టారు. అదేవిధంగా పాడైన విద్యుత్ స్తంభాలను మార్చించడం, శేషన్న వాటికకు పానది రోడ్డు ఏర్పాటు చేయడం వంటి పనులు కూడా చేపట్టారు.




**ఇళ్లు, సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మొదటి విడతలో 10 ఇళ్లు, రెండో విడతలో 6 ఇళ్లు గ్రామానికి మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ నిర్మాణం చేయించారు. పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, పింఛన్ల కోసం దరఖాస్తులను సేకరించి అర్హులను గుర్తించి ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయించేందుకు కృషి చేస్తున్నారు. మహిళా సంఘాలకు రుణాలు అందేలా కూడా సహకరిస్తున్నారు.

**ప్రజలకు అందుబాటులో ఉంటూ..**

గ్రామంలోని పారిశుద్ధ్యం, దేవాలయాలు, విద్య, రహదారులు, హరితహారం వంటి అంశాలపై సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. గ్రామ సర్పంచ్ అల్మా లక్ష్మీ వెంకట్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులకు ఉపసర్పంచ్ ఆనందరావు పటేల్‌తో పాటు పాలకవర్గ సభ్యులు సహకరిస్తున్నారు. గ్రామ పెద్దలు బి.సాయి రెడ్డి, రామారెడ్డి, దేవిదాస్ పటేల్, బద్దం వెంకట్‌రెడ్డి తదితరులు గ్రామాభివృద్ధికి సర్పంచ్ చేస్తున్న కృషిని అభినందిస్తున్నారు. సర్పంచ్ భర్త వెంకట్‌రెడ్డితో పాటు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకుకృషి చేస్తున్నారని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

# భువనగిరిలో ఘనంగా బోనాల పండుగ...

- పాల్గోన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

**ఆగస్టు 23 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అర్బన్ కాలనీ , హనుమాన్ వాడ లో నిర్వహించిన సామూహిక బోనాల వేడుకల్లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్బన్ కాలనీ ప్రజలు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కుంభం అనిల్. ప్రజ లందరూ సుఖ సంతోషా లతో , ఆయు రారోగ్యా లతో ఉండాలని అమ్మ వారిని ప్రార్థించారు. బోనాల పండుగ సందర్భంగా కాలనీ ప్రజలకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి , జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ , నాయకులు రవికుమార్ , వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్లు , కో-ఆప్షన్ సభ్యులు , సీని యర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు , మహిళలు , స్థానిక ప్రజలు , ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పులిచింతల జెన్‌కో కాంట్రాక్ట్ ఉద్యోగుల దీక్షకు ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు

- 11వ రోజుకు చేరిన ఆమరణ నిరాహార దీక్షం
- సమస్య పరిష్కరించ కపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు ఎమ్మార్పీఎస్ హెచ్చరిక



**చింతలపాలెం ఆగస్టు 23( ప్రజావాణి)** :పులిచింతల జెన్‌కో ప్రాజెక్టులో విధులు నిర్వహిస్తున్న ఆన్‌ఫర్ ఆర్టిజన్ కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు డిమాండ్ చేశారు. ఉద్యోగులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఆదివారం నాటికి 11వ రోజుకు చేరుకుంది. జాతీయ అధ్యక్షుడు మేడిగడ్డ పాపయ్య ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు పల్లేటి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకుల బృందం దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించింది. ఈ సందర్భంగా చింత బాబు మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ ఉద్యోగుల పోరాటానికి ఎమ్మార్పీఎస్ పూర్తి మద్దతుగా నిలుస్తుందని స్పష్టం చేశారు. స్థానిక మంత్రి వెంటనే చొరవ తీసుకుని, ఉద్యోగులతో చర్చలు జరిపి న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేసి, రాష్ట్రవ్యాప్తంగా దీక్షలు, ధర్నాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి రావూరి విజయభాస్కర్, రాష్ట్ర కార్యదర్శి మిద్దె వెంకన్న, నాయకులు కనుకు జానయ్య, మేళ్లచెరువు మండల అధ్యక్షుడు కుక్కల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లాలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ పర్యటన

- లక్ష్మీదేవిపల్లి , అశ్వాపురం పాల్వంచ మండలాలలో వివిధ కార్యక్రమాలలో పాల్గొననున్న ఎస్టి కమిషన్
- భద్రాచ లం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్





**భద్రాచలం/మన ప్రజావాణి (23 ఆగస్టు 26):** సోమవారం 24వ తేదీ రోజు జాతీయ ఎస్సీఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు రోజులపాటు పర్యటిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదివారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30కు కొత్తగూడెంలోని సింగరేణి గెస్ట్ హౌస్ కి చేరుకొని ఉదయం 11:30 వరకు లక్ష్మీదేవిపల్లి మండలం కూనారం గ్రామంలో రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారని అన్నారు. మధ్యాహ్నం 3:30 నుండి సాయంత్రం 5:30 వరకు అశ్వాపురం మండలం హెవీ వాటర్ బోర్డ్ కాన్ఫరెన్స్ హాల్లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సీనియర్ అధికారులు, గిరిజన ఉద్యోగులు, గిరిజన సంఘాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారని అన్నారు. 25వ తేదీ మంగళవారం రోజు ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గిరిజనులకు సంబంధించిన ఇతర పెండింగ్ కేసుల గురించి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహిస్తారని అన్నారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ పర్యటన సందర్భంగా విధులకు కేటాయించిన తహసిల్దార్ ఎంపీడీవో, ఇతర అధికారులు ప్రత్యేక బాధ్యతలు తీసుకొని ఎటువంటి లోటుపాట్లు జరగకుండా చూడాలని ఆయన కోరారు.

# చేనేత సహకార సంఘం నూతన ఉపాధ్యక్షుడు బెనికి గంగామోహన్ కి ఘన సత్కారం

- ఘనంగా సన్మానించిన కోటార్మూర్ దేవాంగ సంఘ సభ్యులు
- చేనేత రంగం అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్ష



**ఆర్మూర్ టౌన్, ఆగస్టు 23(మన సమగ్ర ప్రజావాణి):** ఆర్మూర్ చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షుడిగా బెనికి గంగామోహన్ ఎన్నికైన సందర్భంగా కోటర్మూర్ దేవాంగ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు, సభ్యులు గంగామోహన్‌ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాంగ సంఘం అధ్యక్షుడు సోముల రాజేశ్వర్, నూతన అధ్యక్షుడు తొగర్ల రవి, మాజీ ఉపాధ్యక్షుడు గడ్డి కార్తీక్, శుక్రవారం దేవి అధ్యక్షుడు ఆరే లింబాద్రి, నూతన అధ్యక్షుడు తొగర్ల రాజేశ్వర్‌తో పాటు సంఘ సభ్యులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు గంగామోహన్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, చేనేత సహకార సంఘం అభివృద్ధితో పాటు చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

# బోనం ఎత్తిన బోడుప్పల్

- శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు
- తెల్లవారుజాము నుంచే మొక్కుల సమర్పణ





**మేడిపల్లి ఆగస్టు 23(మన ప్రజావాణి)**బోడుప్పల్ పరిధిలో ఆదివారం బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పండుగ నేపథ్యంలో డప్పుల చప్పుళ్లతో బోనాల సంబరాలు వాడవాడిలా ఆనందోత్సవాలనునింపింది. బోనాల ఉత్సవాల సందర్భంగా ఉదయం నుంచే శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ ఆలయం భక్తులతో కిటకిటలాడాతు, వందలాది మంది మహిళలు అమ్మవారికి బోనం సమర్పించారు. బోడుప్పల్ నాయకులు ఆహ్వానం మేరకు బోనాల పండుగ ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్ర మంత్రి ఎస్సీ,ఎస్టీ అడ్లూరు లక్ష్మణ్,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,డివిజన్ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ లతో కలిసి శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే బోనాల పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. గ్రామ దేవతల ఆరాధన, పూజల వల్ల ఎటువంటి దుష్ట శక్తుల బాధలు లేకుండా,ఏవిధమైన ఉపద్రవాలు చోటుచేసుకోకుండా మనలను ఆయురారోగ్యాలతో ఉంచుతామన్నారు. అమ్మవాఅమ్మావారి దయతో బోడుప్పల్ కార్పొరేషన్ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చీరాల నర్సింహ్మా,నాయకులు దానగాళ్ళ యాదగిరి రాపోలు ఉపేందర్,నత్తి దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# రైతుల సంక్షేమం కోసం సమృద్ధిగా వర్షాలు కురవాలి

● ముత్యాల నల్ల పోచమ్మ తల్లిని ప్రార్థించిన మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి



**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 23:** రైతుల సంక్షేమం, రాష్ట్ర వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు పుష్కలంగా పండాలని నంగునూరు మండల మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి ఆకాంక్షించారు.ఆదివారం నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామంలో గ్రామస్తులు నూతనంగా నిర్మించిన ముత్యాల నల్ల పోచమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం సమృద్ధిగా వర్షాలు కురవాలని, చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండి సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ముత్యాల నల్ల పోచమ్మ తల్లిని ప్రార్థించినట్లు తెలిపారు.

తెలంగాణలో ప్రతి రైతు కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.“తెలంగాణ రైతన్నల కష్టమే మన కష్టం. రైతు పంట పండితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది. ఈ వానాకాలంలో రైతులు ఎంతో ఆశతో పంటలు సాగు చేస్తున్నారు. వారికి అవసరమైన సమయంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పుష్కలంగా పండాలి. ప్రతి రైతు ఇంట సంతోషం వెల్లివిరియాలన్నదే మా ఆకాంక్ష” అని యాదగిరి అన్నారు.

రైతుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి

వర్షాల విషయంలో రైతుల్లో ఆందోళన నెలకొన్న సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మహావరుణ యాగం నిర్వహించడం ఆధ్యాత్మిక విశ్వాసంతో పాటు రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుతోందని దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలకు, సాగునీటి వనరులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందన్నారు.

చెరువులు, ప్రాజెక్టులు నిండాలి

సమృద్ధిగా వర్షాలు కురిస్తే చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండడంతో పాటు భూగర్భ జలాలు పెరుగుతాయని ఆయన అన్నారు. తద్వారా రైతులకు సాగునీరు అందుబాటులోకి వచ్చి పంటలు పుష్కలంగా పండుతాయని పేర్కొన్నారు. రైతు ఆర్థికంగా బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు. రైతులకు అండగా నిలిచేందుకు వ్యవసాయ శాఖ ద్వారా పంటల ప్రణాళిక, ప్రత్యామ్నాయ పంటలు, నీటి వినియోగం తదితర అంశాలపై అవసరమైన సూచనలు అందిస్తున్నట్లు తెలిపారు.

రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది

“ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. రైతు బాగుంటేనే తెలంగాణ బాగుంటుంది. రైతు పంటకు ప్రకృతి సహకరించాలి. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సమృద్ధిగా నీరు అందాలి. ప్రతి రైతు కుటుంబం సంతోషంగా ఉండాలి” అని దేవులపల్లి యాదగిరి ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాకాల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎనగందుల యాదగిరి, రాగుల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

త్యాగాల వారసత్వం కమ్యూనిస్టులదే

# భగత్ సింగ్ స్ఫూర్తితో కమ్యూనిస్టు ఉద్యమంలో యువత పాల్గొనాలి

● సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** అమరవీరుల రక్తంతో ఏర్పడిన కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు పిలుపునిచ్చారుస్థానిక బోసు బొమ్మ సెంటర్ ఆదిలక్ష్మి కోల్డ్ స్టోరేజ్ లో జరుగుతున్న సిపిఎం పార్టీ త్రీ టౌన్ రాజకీయ శిక్షణ తరగతులు రెండో రోజు క్లాసు భారత్ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర నిర్మాణం ప్రణాళిక పని పద్ధతులు అనే సబ్జెక్టుపై సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాస్ రావు బోధించారు రెండో రోజు క్లాసులకు ప్రిన్సిపాల్ గా సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు వీరబాబు గారు వ్యవహరించారు క్లాసు ఉద్దేశించి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమానికి గర్వించదగిన చరిత్ర ఉందని స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా కార్మిక వర్గ సమరశీల పోరాటాలు నిర్వహించింది కమ్యూనిస్ట్ పార్టీ అని కొనియాడారు బ్రిటిష్ వారి కాలంలో కమ్యూనిస్టు ఉద్యమంలో అనేక ఆట పోట్లు నిర్బంధాలు జైలు జీవితం గడిపిన చరిత్ర కమ్యూనిస్టుల అని కొనియాడారు దేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని గట్టిగా పోరాడింది నినాదించింది కమ్యూనిస్టులే అని భూస్వాములకి దోపిడి వ్యవస్థకి జమీందారులకు జాగీర్దార్ల పాలనకి వ్యతిరేకంగా రైతులని కార్మికులను సమీకరించి పోరాడింది కమ్యూనిస్టులే అని ఈ సందర్భంగా గుర్తు చేశారు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో ఎంతో మంది అమరవీరులు అసువులు బాసింది కమ్యూనిస్టులే అని వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల ది ఈ సందర్భంగా చెప్పారు స్వాతంత్ర ఉద్యమ కాలం నుంచి నేటి వారికి ప్రజా సమస్యలపై కార్మిక సమస్యలపై గట్టిగా పోరాటాలు నిర్వహించింది కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు ఇంత ఘనమైన కమ్యూనిస్టు త్యాగాల చరిత్రని యువతరానికి తెలియకుండా పాలకులు దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు నేడు కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రని యువత అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలిపారుసాయంత్రం రెండో క్లాసు పార్టీ భవిష్యత్ కర్తవ్యాలు పని విధానం క్లాస్ పైన సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు బోధించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఖమ్మం 320 ప్రాంతాల్లో ప్రజలకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా సిపిఐ పార్టీ ముందు వరసనా ఉండి పోరాడుతుందని అదేవిధంగా నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద కూడా అనేక పోరాటాలు నిర్వహిస్తుందని ఈ సందర్భంగా మాట్లాడారు ఈ క్లాసుల్లో సిపిఎం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యురాలు పత్తిపాక నాగ సులోచన , 31 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యర్రా గోపి 35వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు, డివిజన్ కమిటీ సభ్యులు ఎస్ కే హిమం,త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ కే సైదులు, శీల వీరబాబు, యర్రా మల్లికార్జున్, తోపాటు త్రీ టౌన్ కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శి 300 మంది పార్టీ సభ్యులు సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు

# చదువుతో పాటు పౌల్ట్రీ రంగంలోనూ దూసుకుపోతున్న యువ పారిశ్రామికవేత్త కదం ఓంకార్ పటేల్

● ఎంఏ, బీ ఈడీ, హోటల్ మేనేజ్‌మెంట్‌తో విద్యాభ్యాసం.. రెండేళ్లపాటు పౌల్ట్రీపై అధ్యయనం
రూ.1.60 కోట్ల సొంత పెట్టుబడితో 23 వేల బర్డ్స్ సామర్థ్యం కలిగిన ఆర్వి ఈసీ పౌల్ట్రీ ఫామ్
ఆధునిక సాంకేతికతతో నాణ్యమైన చికెన్ ఉత్పత్తి
ఐబీ సంస్థ నుంచి ‘ఐబీ సూపర్ స్టార్-- ఈ. సి షెడ్ అవార్డ్’
ఏడాదికి ఆరు బ్యాచ్‌ల వరకు బాయిలర్ బర్డ్స్ పెంపకం

**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో , ఆగస్టు 23:--**చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా విద్యతో సంపాదించిన విజ్ఞానాన్ని వ్యాపార రంగంలో పెట్టుబడిగా మలుచుకుని విజయపథంలో . నిర్మల్ జిల్లా కుంటాల మండలం సూర్యపూర్ గ్రామానికి చెందిన యువ పారిశ్రామికవేత్త కదం ఓంకార్ పటేల్. ఉన్నత విద్యను అభ్యసించిన ఆయన సంప్రదాయ ఉద్యోగాన్ని ఎంచుకోకుండా తనకు ఆసక్తి ఉన్న పౌల్ట్రీ రంగంలో అడుగుపెట్టి.. కష్టపడి నేర్చుకున్న పరిజ్ఞానం, ఆధునిక సాంకేతికత, నాణ్యతకు ప్రాధాన్యంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు.

ఓంకార్ పటేల్ ఎంఏ, బీఈడీతో పాటు హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సును పూర్తి చేశారు. అనంతరం పౌల్ట్రీ రంగంపై ఆసక్తి పెరగడంతో ఆ రంగాన్ని లోతుగా అధ్యయనం చేయాలని నిర్ణయించుకున్నారు. సోషల్ మీడియా, ఆన్‌లైన్ వేదికల ద్వారా ఆధునిక పౌల్ట్రీ ఫార్మింగ్ విధానాలు, ఫార్మ్ నిర్వహణ, బర్డ్స్ పెంపకం, వ్యాధుల నివారణ, ఫీడ్ నిర్వహణ, మార్కెటింగ్ తదితర అంశాలపై సుమారు రెండేళ్లపాటు అవగాహన పెంచుకున్నారు.

అంతటితో ఆగకుండా అనంతపురం, పూణే, నాసిక్, సిద్ధిపేట తదితర ప్రాంతాలను సందర్శించి అక్కడి పౌల్ట్రీ ఫార్మ్‌ల నిర్వహణ విధానాలను పరిశీలించారు. నిపుణుల సూచనలు, క్షేత్రస్థాయిలో పొందిన అనుభవం, ఆన్‌లైన్ ద్వారా నేర్చుకున్న ఆధునిక పద్ధతులను సమన్వయం చేసుకుని సొంత భూమిలో భారీ పెట్టుబడితో ఆర్వి ఈసీ పౌల్ట్రీ ఫామ్ను ఏర్పాటు చేశారు.

రూ.1.60 కోట్లతో 23 వేల బర్డ్స్ సామర్థ్యం

పౌల్ట్రీ వ్యాపారాన్ని పెద్ద స్థాయిలో చేపట్టాలనే లక్ష్యంతో సుమారు రూ.1.60 కోట్ల సొంత పెట్టుబడితో 23 వేల బర్డ్స్ సామర్థ్యం కలిగిన ఈసీ షెడ్‌ను ఏర్పాటు చేసినట్లు ఓంకార్ పటేల్ తెలిపారు. సాధారణ పద్ధతులకు భిన్నంగా ఎన్విరాన్మెంట్ కంట్రోల్. (ఈ. సి ) ఫార్మింగ్. విధానాన్ని అమలు చేస్తున్నారు.

ఫామ్‌లో ఉష్ణోగ్రత, గాలి ప్రసరణ, తేమ తదితర అంశాలను నియంత్రిస్తూ బర్డ్స్‌కు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తున్నారు. దీంతో బర్డ్స్ ఆరోగ్యం, పెరుగుదల, ఫీడ్ వినియోగం, ఉత్పత్తి సామర్థ్యంపై మెరుగైన ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు.




ఐబీ సంస్థతో అనుబంధం

ఆర్వి ఈసీ పౌల్ట్రీ ఫామ్‌ను. నిర్మల్ జిల్లా కుబీర్ మండలం హల్ద గ్రామం లో ఐబీ (ఇండియన్ బాయిలర్) సంస్థతో ఎ . బి.ఐ.ఎస్. ఎక్స్పోర్ట్ అండ్ ఇంపోర్ట్ లిమిటెడ్. ప్రాజెక్టు భాగంగా అనుబంధం చేసుకుని నిర్వహిస్తున్నారు. సంస్థ అందించే నాణ్యమైన ఇన్‌పుట్స్, సాంకేతిక మార్గదర్శకాలు, ఆధునిక బాయిలర్ పెంపకం పద్ధతులను వినియోగిస్తూ ఫామ్‌ను నిర్వహిస్తున్నారు.కంపెనీ మార్గదర్శకాలకు అనుగుణంగా బర్డ్స్ పెంపకం, ఫీడ్ వినియోగం, పరిశుభ్రత, ఫామ్ నిర్వహణ, మార్కెటింగ్ తదితర అంశాలను పద్ధతిగా అమలు చేస్తున్నారు. ఫామ్‌లో పెరిగిన బర్డ్స్‌ను కంపెనీ ఆధ్వర్యంలో మార్కెటింగ్ చేసి చికెన్ ఉత్పత్తిని మార్కెట్‌కు సరఫరా చేస్తున్నారు.

35 రోజుల్లో 45 టన్నుల వరకు బాయిలర్ మీట్

23 వేల బర్డ్స్ సామర్థ్యం కలిగిన ఆర్వి ఈసీ పౌల్ట్రీ ఫామ్‌లో ఒక్క బ్యాచ్‌ను సుమారు 35 రోజుల వ్యవధిలో పెంచి 45 టన్నుల వరకు బాయిలర్ మీట్ ఉత్పత్తి చేస్తున్నట్లు ఓంకార్ పటేల్ తెలిపారు. ఒక్క బ్యాచ్‌లో ఉత్పత్తయ్యే చికెన్‌ను కంపెనీ ఆధ్వర్యంలో మార్కెటింగ్ చేస్తుండగా.. మార్కెట్ పరిస్థితులను బట్టి సుమారు రూ.50 లక్షల వరకు వ్యాపార విలువ ఉంటుందని తెలిపారు.

ఇందులో ఫామ్ యజమానికి బ్యాచ్‌కు సుమారు రూ.8 లక్షల నుంచి రూ.9 లక్షల వరకు ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. ఏడాదిలో సుమారు ఆరు బ్యాచ్‌ల వరకు బాయిలర్ బర్డ్స్‌ను పెంచుతూ ఫామ్‌ను నిర్వహిస్తున్నారు.

‘ఐబీ సూపర్ స్టార్’గా ప్రత్యేక గుర్తింపు

ఆధునిక ఈసీ షెడ్ నిర్వహణలో మెరుగైన పనితీరు కనబరిచినందుకు కదం ఓంకార్ పటేల్‌కు జూలై 2026 తెలంగాణ ‘ఐబీ సూపర్ స్టార్-- ఈ. సి షెడ్ అవార్డ్’ లభించింది. నిర్మల్ బ్రాంచ్ పరిధిలో ఆయన ఫామ్‌కు ఈ గుర్తింపు రావడం పౌల్ట్రీ రంగంలో ఆయన సాధించిన విజయానికి నిదర్శనంగా నిలిచింది.

అవార్డు పనితీరు వివరాల్లో ఎర్నింగ్ ఫర్ బర్డ్ 46.04 సి ఎఫ్ సి ఆర్.1.390, యావరేజ్ బాడీ వెయిట్ 2.524 కిలోలు, అనే గణాంకాలు నమోదయ్యాయి. ఆధునిక ఈసీ పద్ధతులు, ఫామ్ నిర్వహణ, బర్డ్స్ పెరుగుదల, నాణ్యతపై తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధకు ఈ గుర్తింపు మరింత ప్రోత్సాహాన్ని అందించింది.

నాణ్యత.. పరిశుభ్రతకే పెద్దపీట

పౌల్ట్రీ రంగంలో నాణ్యత, పరిశుభ్రత, శాస్త్రీయ పద్ధతులకే ఓంకార్ పటేల్ అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఆరోగ్యకరమైన వాతావరణంలో బాయిలర్ బర్డ్స్‌ను పెంచుతూ వినియోగదారులకు నాణ్యమైన చికెన్ అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. తక్కువ ఫీడ్‌తో మెరుగైన బరువు సాధించే విధానాలపై దృష్టి పెట్టడంతో పాటు.. అవసరం లేని మందుల వినియోగాన్ని నివారిస్తూ బర్డ్స్ ఆరోగ్యం, చివరికి వినియోగదారులకు అందే చికెన్ నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఓంకార్ పటేల్ తెలిపారు. ఫామ్‌లో పరిశుభ్రత, బయోసెక్యూరిటీ, నియంత్రిత వాతావరణం వంటి అంశాలను కచ్చితంగా పాటిస్తున్నారు.

నాణ్యమైన చికెన్ ఉత్పత్తిలో గుర్తింపు

తెలంగాణలో పౌల్ట్రీ రంగంలో నాణ్యత, పరిశుభ్రత, శాస్త్రీయ పద్ధతులతో ముందుకు సాగుతున్న ఫామ్‌లలో ఆర్వి ఈసీ పౌల్ట్రీ ఫామ్ ప్రత్యేకంగా నిలుస్తోంది. నాణ్యమైన చికెన్ ఉత్పత్తి, సరఫరా విభాగంలో ఐబీ సంస్థ నుంచి ఓంకార్ పటేల్‌కు లభించిన గుర్తింపు ఆయన కృషికి నిదర్శనంగా నిలుస్తోంది.

ఏడాదికి రూ.30 లక్షల వరకు ఆదాయం

పౌల్ట్రీ ఫార్మింగ్‌ను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తూ ఏడాదికి సుమారు రూ.30 లక్షల వరకు ఆదాయం పొందుతున్నట్లు ఓంకార్ పటేల్ తెలిపారు. అయితే ఫీడ్ ధరలు, నిర్వహణ ఖర్చులు, మార్కెట్ పరిస్థితులు, బర్డ్స్ పెరుగుదల తదితర అంశాల ఆధారంగా ఆదాయంలో మార్పులు ఉండవచ్చన్నారు. తన ఫామ్‌ను కేవలం ఆదాయ వనరుగా కాకుండా.. ఆధునిక పద్ధతులతో నాణ్యమైన చికెన్‌ను ఉత్పత్తి చేసే మోడల్ ఫామ్‌గా తీర్చిదిద్దాలన్నదే తన లక్ష్యమని తెలిపారు.

యువతకు ఆదర్శంగా ఓంకార్ పటేల్

ఉన్నత విద్య పూర్తయిన తర్వాత కేవలం ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా.. తమకు ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకుని, ముందుగా దానిపై పూర్తి అవగాహన పెంచుకుని, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని వ్యాపారంలో అడుగుపెట్టవచ్చని ఓంకార్ పటేల్ ప్రయాణం నిరూపిస్తోంది.

ఎంఏ, బీఈడీ, హోటల్ మేనేజ్‌మెంట్ చదువుల నుంచి రూ.1.60 కోట్ల సొంత పెట్టుబడితో 23 వేల బర్డ్స్ సామర్థ్యం కలిగిన ఆధునిక ఈసీ పౌల్ట్రీ ఫామ్ స్థాపన వరకు సాగిన ఆయన ప్రయాణం.. కష్టపడి పనిచేసే గ్రామీణ యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. చదువు, కృషి, సాంకేతిక పరిజ్ఞానం, నాణ్యతపై నిబద్ధత కలిస్తే గ్రామీణ ప్రాంతాల్లోనూ పెద్ద పారిశ్రామిక అవకాశాలను సృష్టించుకోవచ్చని కదం ఓంకార్ పటేల్ ఆచరణలో చూపిస్తున్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై గళమెత్తిన మహాసభ

● జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించాలి.. ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి
● వర్కింగ్ జర్నలిస్టులపై దాడులు చేస్తే సహించేది లేదు
● మదనపల్లెలో ఏపీడబ్ల్యూజేఎఫ్, ఏపీబీజేఏ తొలి మహాసభలు ఘనంగా






**మన ప్రజావాణి మదనపల్లె: ఆగస్టు 23**జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకురావాలని, వర్కింగ్ జర్నలిస్టుల హక్కులు, భద్రత కోసం ఐక్యంగా పోరాడాలని వక్తలు పిలుపునిచ్చారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ (ఏపీబీజేఏ) మదనపల్లె--అన్నమయ్య జిల్లా తొలి మహాసభలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించి వారికి తగిన గుర్తింపు, రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన భద్రత, హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

జర్నలిస్టులకు ప్రత్యేక కమిషన్ అవసరం

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌పై ఏపీడబ్ల్యూజేఎఫ్ నిరంతరం పోరాటం చేస్తోందని రాష్ట్ర నాయకులు స్పష్టం చేశారు. జర్నలిస్టుల సమస్యలను కేవలం హామీలకే పరిమితం చేయకుండా ప్రభుత్వం వాటిపై విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి కూడా సముచిత గుర్తింపు, రక్షణ, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం

వార్తల సేకరణలో భాగంగా విధులు నిర్వహిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులపై దాడులు చేయడం, బెదిరింపులకు పాల్పడటం, వృత్తిపరమైన విధులకు ఆటంకం కలిగించడం వంటి చర్యలను ఏమాత్రం సహించేది లేదని సమావేశంలో హెచ్చరించారు. ప్రజల తరఫున ప్రశ్నించే జర్నలిస్టుల గొంతు నొక్కే ప్రయత్నాలను తీవ్రంగా ప్రతిఘటిస్తామని స్పష్టం చేశారు.జర్నలిస్టులపై దాడులకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునేలా ప్రభుత్వం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు వెంకట్రావు, ఆంజనేయులు, కరవకుంట్ల జయరాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు, బీసీవై పార్టీ అధినేత బోడె



రామచంద్ర యాదవ్, మదనపల్లె మార్కెట్ యార్డు చైర్మన్ శివరాం తదితరులు పాల్గొని జర్నలిస్టుల సమస్యలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.మహాసభలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు, అధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీ సభ్యులు, వివిధ మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం సంఘటితంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# రెండేళ్లలో పలాస నియోజక వర్గాన్ని అబివృద్ధి చేశాము..

● స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సర్కారు విజయము కోసము నిత్యము కృషి చేయాలి
● సంక్షేమ, అబివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి ..
● పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష...
● తెలంగుదేశం పార్టీ సమన్వయ కర్త వెంకన్న చౌదరి






**పలాస ప్రజావాణి ప్రతినిధి** రెండేళ్ల లో పలాస నియోజక వర్గాన్నీ అన్ని విధాలుగా అబివృద్ధి చేశామని , అలాగే అబివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ముఖ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ మేరకు పలాస తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ప్రత్యేక సమావేశం జరిగింది.స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పలాస ఎమ్మెల్యే కార్యాలయం వద్ద పలాస నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే శిరీష తోపాటు వెంకన్న చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాబోయే స్థానిక ఎన్నికలకు పార్టీ శ్రేణులు అనుసరించాల్సిన వ్యూహాలు, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, నాయకులు--కార్యకర్తల మధ్య సమన్వయం తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన “డోర్ టు డోర్” కార్యక్రమం అమలు తీరుపై కూడా సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు.ప్రతి గ్రామంలో ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీకి ప్రజల్లో మరింత విశ్వాసం పెంచే విధంగా పనిచేయాలని శ్రీమతి గౌతు శిరీష గారు సూచించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పలాస తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త వెంకన్న చౌదరి , ఏపిటిపిసి చైర్మన్ వజ్జ బాబురావు , ఆయా మండలాల అధ్యక్ష కార్యదర్శులు పలాస నియోజకవర్గానికి చెందిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్..




**కోదాడ,ఆగస్టు 23/మన ప్రజావాణి** బోనాల పండుగను పురస్కరించుకుని కోదాడ పట్టణ పరిధిలోని ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాన్ని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు, స్థానికులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని కొనియాడారు. గ్రామదేవతలను భక్తిశ్రద్ధలతో కొలుచుకోవడం మన సంస్కృతిలో ఎంతో విశిష్టమైన సంప్రదాయమని పేర్కొన్నారు. ముత్యాలమ్మ అమ్మవారి కరుణాకటాక్షాలు కోదాడ నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని కోరుకున్నట్లు తెలిపారు. రైతులు పాడిపంటలతో, ప్రజలు అష్టైశ్వర్యాలతో తులతూగాలని, నియోజకవర్గం అంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు మల్లయ్య యాదవ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ నిర్వాహకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విశ్వ హిందూ పరిషత్ పెద్దపల్లి జిల్లా కార్యవర్గ సమావేశం



**మంథని నియోజక వర్గ ప్రతినిధి, ఆగస్టు 23, ప్రజావాణి:**మంత్రపురి విశ్వ హిందూ పరిషత్ పెద్దపల్లి జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం మంథని లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయ కళ్యాణమండపంలో నిర్వహించారు. ఈ సమావేశానికి కరీంనగర్ విభాగ్ కార్యదర్శి అయోధ్య రవీందర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలు, సంస్థాగత బలోపేతం, హిందూ ధర్మ పరిరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాలపై కార్యవర్గ సభ్యులతో చర్చించారు. జిల్లాలోని అన్ని మండలాలు, ప్రఖండాలు మరియు గ్రామ స్థాయిలో సంస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజల్లో ధార్మిక, సామాజిక చైతన్యం పెంపొందించే విధంగా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా కార్యదర్శి నాగుల మల్యాల సత్యం, సహ కార్యదర్శి అడిగొప్పుల రాజు జిల్లా ఉపాధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ గుప్తా, మంథని ప్రకండ అధ్యక్షులు రావుల సతీష్ ,ఉపాధ్యక్షులు బోట్ల ఆంజనేయులు మాదాడి నరేందర్ రెడ్డి, సత్సంగ్ ప్రముఖ్ కొమురవెల్లి హరీష్ గుప్తా,సహా కార్యదర్శులు గుండా శ్రీనివాస్,కజ్జం శ్యామ్,మందిర్మత్ ప్రముక రాజమౌళి గౌడ్, గోరక్ష ప్రముఖ్ నూక శ్రీనివాస్,ప్రచార ప్రముక తూర్పటి రాము,సభ్యులు గాజుల సురేష్,మండల శివ,బండారి ప్రసాద్,కొమురవెల్లి తిరుపతి, సిల్వేరి రవీందర్,నిమ్మతి శ్రీనివాస్,వడ్లకొండ శ్రావణ్, మాచిడి శ్రీధర్ మరియు మాతృశక్తి మంథని సంయోజక రావి కంటి రేణుకా, సహసంయోజక కొత్త పుష్పలత,తోట సునీత,రాచర్ల తిరుమల కుక్కడపు రాధా, దుర్గావాహిని జిల్లా సంయోజక తిరుమల, భజరంగదల్ అన్ని ప్రకండ కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు సంఘం జాతీయ మహాసభలు పోరాటాల పురిటి గడ్డ నల్లగొండ గడ్డమీద నిర్వహించే మహాసభను జయప్రదం చేయండి

● సిపిఎం జిల్లా కమిటీ న భ్యుడు చౌగాని సీతారాములు



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 23**భారత్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ మార్క్సిస్టు అడవి దేవులపల్లి మండల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు సీతారాములు గారు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వీర తెలంగాణ సాయిదా పోరాటం నిర్వహించిన గడ్డ నల్లగొండ జిల్లా పోరాటాలకు చరిత్ర కలిగిన నల్లగొండ జిల్లా ప్రాంతంలో భారత దేశ జాతీయ రైతు మహాసభలు నవంబర్ 18 వ తారీకు నుండి 21వ తారీకు వరకు నిర్వహిస్తున్నారు.
ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు మండలంలో ఉన్న ప్రతి గ్రామం నుండి ఊరికి ఒక బండి ఇంటికి ఒక మనిషి చొప్పున నవంబర్ 18 వ తారీకు నాడు నిర్వహించే బహిరంగ సభను లక్ష మందితో విజయవంతం చేయాలని కోరారు ఈ మహాసభకు దేశ నలుమూలల నుండి 1500 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారని తెలిపారు ఈ మహాసభ విజయవంతానికి ప్రతి ఒక్కరూ ఆర్థిక సాయం అందించాలని కోరారు ఈ సమావేశంలో మండల కార్యదర్శి జిట్టంగి సైదులు మండల కమిటీ సభ్యులు సైదా నాయక్ హనుమంతు కోటేష్ సేవ లీలా భారతి రామతులిషమ్మ అన్నసూర్య

# ఘనంగా భక్త రామదాసు సినీ సంగీత విభావరి




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** భక్త రామదాసు కళాక్షేత్రం మెగా సినీ సంగీత విభావరి ఘనంగా నిర్వహించారు.ఖమ్మం ఆగస్టు, 23,2026:- స్వర మధురిమ కల్చరల్ వారి ఆధ్వర్యంలో భక్త రామదాసు కళాక్షేత్రం ఖమ్మం నందు 23.8.20262న
"ఉదయం 9 గంటల నుండి సాయంత్రం
5 గంటల వరకు సినీ సంగీత విభావరి నిర్వహించినారు.
అలాగే 23.8.2026న
సాయంత్రం 6 గంటల నుండి పదిన్నర గంటల వరకు
"గాన కోకిల పద్మ విభూషణ్ స్వర్గీయ ఎస్ జానకి కి స్వరనీరాజనం"
"పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి"
పుట్టినరోజును పురస్కరించుకొని 23.8.2026న "లిసాయంత్రం 6:00 నుండి 10:30 గం"ల వరకు మెగా సినీ సంగీత విభావరి నిర్వహించిన్నారు" దీనికంటే ముందు జానకమ్మ చిత్రపటం ముందు జ్యోతి ప్రజ్వలన చేసి ఆమెకి ఘనంగా నివాళులర్పించారు ఒక నిమిషం మౌనం పాటించారు అదేవిధంగా ఈ కార్యక్రమానికి వచ్చిన వారు సినీ గాయకిని జానకమ్మ గారు గొంతు చాలా తీపిగా ఉంటుందని ఆమె పాడితే పాట కోకిల పాడుతుందని అదేవిధంగా గాయనిగా తమిళ తెలుగు సినిమాల్లో ఎన్నో నంది అవార్డులు గెల్చుకుందని సందర్భంగా వారు అన్నారు
"ఈ కార్యక్రమంలో భాగంగా ఇటీవలే
ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో
15 గంటల నిర్విరామ సంగీత విభావరి నిర్వహించి తొమ్మిది వరల్డ్ రికార్డ్స్ అందుకున్న
మెగా, ఐకాన్ అవార్డు గ్రహీతలు
పి.వి రెడ్డి కి స్వర్ణ నంది అవార్డు గ్రహీతలు
ముదుంబై లక్ష్మీనారాయణ కి ఘన సన్మాన సత్కారం నిర్వహించుచున్నామనిస్వరమధురిమ అధ్యక్షులు ఇసనపల్లి నగేష్ , కార్యదర్శి ఎస్కె కీర్తన.తెలియ జేసీ నారు కావునా ప్రేక్షక దేవుళ్ళు, సంగీతాభిమానులు, కళాకారులుకళాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయనందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేసినారు.

# మున్సిపల్ చైర్మన్ నివాసంలో బోనాల ఉత్సవాలు..

● పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి..




**కోదాడ ఆగస్టు 23/ మన ప్రజావాణి** కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ బాబు నివాసంలో ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో కోదాడ శాసనసభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చైర్మన్ కుటుంబ సభ్యులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలందరిపై ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ బాబు, వైస్ చైర్ పర్సన్ దేవరగట్ల మల్లేశ్వరి, మున్సిపల్ కమిషనర్ రమాదేవి స్థానిక కౌన్సిలర్లు, నాయకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కమలాపూర్ రైతులు విత్తన నమోదు చేసుకోవాలని ఏవో వేణు అన్నారు

**ప్రజావాణి ఆగస్టు 23** కమలాపూర్ మండలం వరి సన్నాల సాగు చేస్తున్న రైతులు ఆన్లైన్లో విత్తన నమోదు చేసుకోవాలని ఏవో వేణు తెలిపారు ఆర్ ఎన్ ఆర్ 15048 బిపిటి 5204 కే ఎన్ ఎం 1638 విత్తనాలు తీసుకున్న రైతులు డీలర్ల వద్ద సొంత విత్తనాలు ఇతర రైతులు ఏఈఓ లకు రైతు ధ్రువీకరణ పత్రం అందజేసి సెప్టెంబర్ 10లోగా ఆన్లైన్లో నమోదు చేసుకొని రూపాయలు 500 బోనస్ పొందాలని తెలిపారు




## ముత్యాలమ్మ తల్లి బోనాల వేడుకల్లో పాల్గొన్న కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి..




**కోదాడ, ఆగస్టు 23/మన ప్రజావాణి** కోదాడ పట్టణంలో అత్యంత వైభవంగా జరుగుతున్న ముత్యాలమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనం ఎత్తుకొని పట్టువస్త్రాలు, నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని, ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, కమిషనర్ రమాదేవి, స్థానిక వార్డు కౌన్సిలర్ షాబుద్దీన్, ఇతర కౌన్సిలర్లు వార్డు ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# గంగమ్మ గుడి వద్ద నూతన పోరు మోటర్ ఏర్పాటు



**భిక్కనూర్ , ఆగస్టు 23 ( ప్రజావాణి ):**భిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలోని గంగమ్మ గుడి సమీపంలో గ్రామ అవసరాల కోసం మోటర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడూరి సాయ గౌడ్, ఉప సర్పంచ్ చైతన్య కొండల్ రెడ్డి పాల్గొని మోటర్ ఏర్పాటు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పిల్లి బాబు, నట్ట లింగం, అనిల్, రామస్వామితో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు అవసరమైన నీటి సౌకర్యం అందుబాటులో ఉండేలా మోటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు పాలకవర్గం కృషి చేస్తుందని వారు తెలిపారు

# ముత్తారంలో ముత్యాలమ్మ జాతర

● పండుగ వాతావరణంతో సందడిగా మారిన గ్రామం



**ముదిగొండ ఆగస్టు 23 ప్రజావాణి ప్రతినిధి** ముత్తారం గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. అంగరంగ వైభవంగా సాగిన జాతరలో గ్రామ సర్పంచ్ లంజపల్లి మమతా, గ్రామస్తులు, పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు ఎత్తుకుని అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొక్కులు చెల్లించుకుని ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. జాతర సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. భక్తుల డీజే కోలాహలం, బోనాల ఊరేగింపుతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. సాంప్రదాయ ఆచారంగా మేకపోతుల బలి ఇవ్వడం జరిగింది. జాతర విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని ముత్యాలమ్మ అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించారు

# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న సర్పంచ్ బల్యాల రేఖసుదర్శన్




**భిక్కనూర్ , ఆగస్టు 23 ( ప్రజావాణి ):** భిక్కనూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయిన సందర్భంగా గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బండి లక్ష్మి నారాయణ దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్ పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేఖ సుదర్శన్ ఇంటి యజమానులకు నూతన వస్త్రాలను కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కల సాకారం అవుతోందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భిక్కనూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్, సిద్ధరామేశ్వర టెంపుల్ చైర్మన్ లింబాద్రి, కాంగ్రెస్ నాయకులు గంగల భూమయ్య, దయాకర్ రెడ్డి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహాది శుభకార్యాల్లో పాల్గొన్న కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 23** మిర్యాలగూడ నియోజకవర్గం వ్యాప్తంగా ఈరోజు నిర్వహించిన పలు వివాహాది శుభకార్యాల్లో మాజీ సీఎల్పీ నేత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుందూరు జానారెడ్డి , మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (BLR) పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు... ఈ సందర్భంగా వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు...నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన ఈ శుభకార్యాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు...

# కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



భిక్కనూర్ , ఆగస్టు 23 ( ప్రజావాణి ):భిక్కనూర్ మండలం ర్యాగట్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని గ్రామ పార్టీ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలో నిర్వహించిన సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు.అధ్యక్షుడిగా నాగి రమేష్‌ను, ఉపాధ్యక్షులుగా ఆకిటి రంజిత్ రెడ్డి, బొచ్చు కుంటయ్యలను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా మంగళ రాజేశ్వర్‌ను, సహ కార్యదర్శులుగా సాంబ మైపాల్ రెడ్డి, దుమాల చిన్న మల్లయ్యలను ఎంపిక చేశారు.అదేవిధంగా కోశాధికారిగా సింగిరెడ్డి లింభారెడ్డి, లింగాపురం పోచయ్యలను, సలహాదారులుగా బుడ్డని చంద్రం, ఆకిటి మల్లారెడ్డి, నాగన్నగారి భూమిరెడ్డి, లింగాపురం శంకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గం గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. నూతన కార్యవర్గం ఎన్నికతో గ్రామ కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

# వేములవాడలో అదనపు సత్రాలు ప్రారంభ.

- హాజరైన ఇనుగుర్తి మండల మున్నూరు కాపు నేతలు



ప్రజావాణి,ఇనుగుర్తి:తెలంగాణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్ర అదనపు గదుల ప్రారంభోత్సవం ఆదివారం జరిగింది. దీనికి మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘం నుంచి సంఘం ప్రతినిధులు ఆది చందు,రాయల శేఖర్,గుండ్ల వెంకన్న(ఉప్పన్న)బొల్లం చంద్రయ్య తదితరులు హాజరై సంబంధిత క్రతవులలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధి చిన్న ముప్పారం సర్పంచి రాయలి భవాని శేఖర్ మాట్లాడుతూ సంబంధిత సత్రాల ప్రారంభానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరైనట్లు తెలిపారు.ఆధ్యాత్మిక అతిథిగా శ్రీ అగస్త్య పీఠాధిపతి సుగుణా నంద మహర్షి నరసింహారావు పాల్గొన్నట్లు చెప్పారుచెప్పారు. ప్రారంభానికి ముందు గణపతి హోమం, వాస్తు హోమం శివ కళ్యాణంతో ఘనంగా జరిగినట్లు వివరించారు. అనంతరం సత్ర నిర్మాణానికి సహకరించిన రూం దాతలు, అన్నదాన దాతలు,సత్ర ఫౌండర్ ట్రస్ట్ బోర్డు సభ్యులను ఘనంగా సన్మానించినట్లు తెలిపారు.

# శ్రీ సిద్ధరామేశ్వర స్వామి వారికి అభిషేక పాత్రలు గడియారాలు, అందజేత..



భిక్నూర్ ఆగస్టు 23 ( ప్రజావాణి ):ప్రముఖ పుణ్యక్షేత్రమైన కామారెడ్డి జిల్లా భిక్నూరులోని శ్రీ సిద్ధరామేశ్వర స్వామి స్వయంభు లింగ మహాక్షేత్రానికి ప్రముఖ న్యాయవాది గజ్జెల భిక్షపతి కుటుంబ సభ్యులు అభిషేక పాత్రలు, గోడ గడియారాలను అందజేశారు.శ్రీ వాణి, శ్రీలేఖ, భార్గవి, వెంకట సాయి కుటుంబ సభ్యులు ఆలయానికి ఈ సామగ్రిని సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అనువంశిక అర్చకులు, పునర్నిర్మాణ కమిటీ సభ్యులు దాత కుటుంబ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ప్రధాన అర్చకులు రామగిరి శర్మ, రాజేశ్వర శర్మ, నవీన్ శర్మ, కమిటీ సభ్యులు చీకోటి ప్రభాకర్‌తో పాటు పలువురు భక్తులు, స్వామి సేవకులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న - మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్



భిక్కనూర్, ఆగస్ట్ 23 ( ప్రజావాణి ): భిక్కనూర్,మండలం అంతంపల్లి మాజీ ఏఎంసీ చైర్మన్ కీ.శే. చిట్టెడి భగవంత్ రెడ్డి కుమారుడి వివాహ వేడుకకు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.వివాహ వేడుకకు గంప గోవర్ధన్ హాజరైన సందర్భంగా భిక్కనూర్, రాజంపేట మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యేను కలుసుకుని పరస్పరం ఆత్మీయంగా పలకరించుకున్నారు.వివాహ కార్యక్రమం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నీలాల నింగిలో పాటను ఆదరించండి సర్పంచ్ బాబు సతీష్



ప్రజావాణి ఆగస్టు 23 కమలాపూర్ మండలం పంగిడిపల్లి గ్రామం ధర్మ నగర్ కాలనీకి చెందిన యువ కళాకారుడు రైతుబిడ్డ సర్దానా అఖిల్ రచించి పాడిన నీలాల నింగిలో పాటను సర్పంచ్ చేతుల మీదుగా పాటను విడుదల చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అఖిల్ గతంలో చిత్రంగివే పాటతో పరిచయమై నీలాల నింగిలో పాటను అమ్మ గొప్పతనం పిల్లలను ఉన్నత స్థాయికి తీసుకెళ్ళేందుకు తల్లి పడే కష్టం తపనను చక్కగా ఆవిష్కరించాలని కొనియాడారు అఖిల్ పాటలు యూట్యూబ్లో వీక్షించి ఛానల్ ను సబ్స్క్రైబ్ చేసి యువ కళాకారుని ప్రోత్సహించాలని కోరారు ఈ కార్యక్రమంలో నీలాల నింగి లో పాట రచయిత గాయకుడు అఖిల్ సర్దానా లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ గౌడ గాని రాకేష్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పబ్బు సతీష్ పాట డైరెక్టర్ వంశీ సర్దాన రవి సర్దాన స్వామి రాహుల్ తదితరులు పాల్గొన్నారు

# రామగుండంలో ఘనంగా సీరత్-ఏ-ముస్తఫా క్విజ్ పోటీలు

- ఈద్-ఏ-మీలాద్-ఉన్-నబీ సందర్భంగా తాజుల్ ఔలియా ఖాదీమ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ
- విజేతలకు రూ.10 వేల వరకు నగదు బహుమతులు





రామగుండం ఆగస్టు 23 ప్రజావాణి :ఈద్-ఏ-మీలాద్-ఉన్-నబీ సందర్భంగా తాజుల్ ఔలియా ఖాదీమ్ ట్రస్ట్, రామగుండం ఉ గోదావరిఖని ఆధ్వర్యంలో ఆదివారం దావత్ బాంక్వెట్ హాల్‌లో సీరత్-ఏ-ముస్తఫా క్విజ్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత, ప్రజలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. కార్యక్రమానికి బాబర్ సలీం పాషా, నూరానీ మసీదు సదర్, రియాజ్ బేగ్ సాహెబ్, మక్కా మసీదు సదర్ సర్దార్ అలీ సాహెబ్, హాఫిజ్ అర్షద్ బేగ్, నిజాముద్దీన్ సర్, ఖాలీక్ సార్, తాజుల్ ఔలియా ఖాదీమ్ ట్రస్ట్ అధ్యక్షుడు అఫ్జల్ రజ్వీ సాహెబ్, జనరల్ సెక్రటరీ అడ్వకేట్ షానవాజ్ ఖాన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అడ్వకేట్ షానవాజ్ ఖాన్ మాట్లాడుతూ హజ్రత్ మహమ్మద్ ముస్తఫా వారి పవిత్ర జీవితం, దయ, క్షమ, సత్యనిష్ఠ, న్యాయం, శాంతి, మానవత్వం వంటి విలువలు సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. యువత ప్రవక్త బోధించిన సద్గుణాలను తెలుసుకొని తమ జీవితాల్లో ఆచరించాలని పిలుపునిచ్చారు. యువతలో సీరత్-ఏ-ముస్తఫా పై అవగాహన, జ్ఞానాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ఈ క్విజ్ పోటీలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.10,000, ద్వితీయ బహుమతిగా రూ.5,000, తృతీయ బహుమతిగా రూ.3,500 నగదు బహుమతులు త్వరలో అందజేయనున్నట్లు వెల్లడించారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రముఖులు, నిర్వాహకులు, విద్యార్థులు, యువతతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ తాజుల్ ఔలియా ఖాదీమ్ ట్రస్ట్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# దేవేందర్ నగర్ కాలనీలో వైభవంగా పోచమ్మ బోనాల మహోత్సవం





మేడిపల్లి ఆగస్టు 23 ( మన ప్రజావాణి) బొడుప్పల్ సర్కిల్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీలో ఆదివారం పోచమ్మ బోనాల మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు ఎత్తుకుని డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, బైండ్ల నృత్యాల మధ్య పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు.అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, కాలనీ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ వాసులు ఐక్యతతో ముందుకు సాగుతూ, కాలనీ అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల వేడుకల్లో పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి, గూడెం మహిపాల్ రెడ్డి





పటాన్‌చెరు, ఆగస్టు 23 (ప్రజావాణి): పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని భారతి నగర్ డివిజన్ బాంబే కాలనీలో శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హాజరయ్యారు. అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మాజీ వార్డు సభ్యుడు గిరి ఏర్పాటు చేసిన పాలారం బండిలో పాల్గొని భక్తులతో కలిసి బోనాల వేడుకల్లో సందడి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవార్ల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాల తో ఉండాలని ఆకాంక్షించారు. బోనాల పండుగ సందర్భంగా భక్తులకు, స్థానిక ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ సర్కిల్ మాజీ అధ్యక్షుడు పరమేష్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐలేష్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు నర్సింహ, సతీష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పార్టీ బలోపేతంతోనే కాంగ్రెస్‌కు బలం

- ఆత్మకూరు మండలంలో గ్రామ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాలు







ఆత్మకూర్ ప్రతినిధి ప్రజావాణి ఆగస్టు23 ఆత్మకూరు: గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం ద్వారా పార్టీని పటిష్ఠంగా తీర్చిదిద్దాలని నాయకులు, కార్యకర్తలు పిలుపునిచ్చారు. ఏఐసీసీ, టీపీసీసీ, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనుగాల వెంకటరామిరెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు మండలంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నిర్మాణంలో భాగంగా కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. మండల ఇన్‌చార్జిలు రాయపురం సాంబయ్య, సరంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, చాడ శ్రీనివాస్‌రెడ్డి పర్యవేక్షణలో, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రేవూరి జలంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో హౌస్‌బూసూర్, కంటాత్మకూరు, నీరుకుళ్ల, పెంచికల్‌పేట గ్రామాల్లో సమావేశాలు జరిగాయి. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా ఎస్సీ, బీసీ, మైనార్టీ, మహిళ, యువజన, సోషల్ మీడియా విభాగాలను ఏర్పాటు చేసేందుకు కార్యకర్తల నుంచి పేర్లను సేకరించారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయాలనే లక్ష్యంతో గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని నాయకులు సూచించారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఆహ్వానం మేరకు రాజయ్య--వనమ్మ దంపతుల ఇంటికి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యుడు కమలాపురం రమేష్, డీసీసీ జనరల్ సెక్రటరీ మార్క రజనీకర్, డీసీసీ కార్యదర్శి, మాజీ జెడ్పీటీసీ కక్కెల రాజు, కంచె రవికుమార్, డీసీసీ కార్యదర్శి ఉడుత మహేందర్, ఎండీ గఫూర్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సిఐ నవీన్



ప్రజావాణి ఆగస్టు 23 కమలాపూర్ మండలం మర్రి పెళ్లి గూడెం సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కమలాపూర్ సిఐ నవీన్ పాల్గొని ప్రజల సైబర్ నేరాలపై పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా సిఐ నవీన్ మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరగల వివిధ రకాల మోసపూరిత కాల్స్ మెసేజెస్ లింకులు సోషల్ మీడియా సందేశాల ద్వారా ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ స్పందించవద్దని అనుమానాస్పద లింకులను క్లిక్కు చేయకూడదని సూచించారు బ్యాంకు ఖాతా వివరాలు ఏటీఎం డెబిట్ కార్డులు వివరాలు తదితర వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లో అపరిచితులతో పంచుకోవద్దని హెచ్చరించారు

# దండేపల్లిలో విద్యుత్ ప్రమాదం

- స్తంభం పైనుంచి పడి జూనియర్ లైన్‌మెన్ మహేందర్‌కు తీవ్ర గాయాలు



దండేపల్లి మండలం, ఆగస్టు 23 (సక్రమ ప్రజావాణి): దండేపల్లి మండలం మోకాసిగూడ వేదిక వద్ద ఆదివారం మధ్యాహ్నం విద్యుత్ పనులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదం చోటుచేసుకుంది. విద్యుత్ షాక్‌కు గురైన జూనియర్ లైన్‌మెన్ మహేందర్ స్తంభం పైనుంచి కింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదం జరిగిన వెంటనే అక్కడున్న స్థానికులు స్పందించి, తీవ్రంగా గాయపడిన మహేందర్‌ను మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.అయితే ప్రమాదానికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది. విద్యుత్ పనులు నిర్వహిస్తున్న సమయంలో భద్రతా చర్యలు పాటించారా లేదా అనే విషయంపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టాల్సి ఉంది.

# 22-ఏ నిషేధ జాబితా నుంచి భూములను తొలగించాలి

- సీఎం,రెవెన్యూ మంత్రులు రియల్ ఎస్టేట్ వ్యాపారుల్లా వ్యవహరిస్తున్నారు..
- 30 శాతం కమిషన్‌తో నిషేధం తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపణ
- నిషేధం తొలగించకుంటే అసెంబ్లీ సమావేశాలను నడవనివ్వం
- బీఆర్ఎస్ శాసనసభ ప్రతిపక్ష నేత తన్నీర్ హరీశ్ రావు



**మేడిపల్లి ఆగస్టు 23 ( మన ప్రజావాణి)** రాష్ట్రవ్యాప్తంగా 22-ఏ నిషేధ జాబితాలో చేర్చిన భూములను వెంటనే జాబితా నుంచి తొలగించాలని బీఆర్ఎస్ శాసనసభ ప్రతిపక్ష నేత తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు.నిషేధ జాబితా సమస్యను ప్రభుత్వం పరిష్కరించకపోతే రాబోయే అసెంబ్లీ సమావేశాలను నడవనివ్వబోమని హెచ్చరించారు.బోడుప్పల్‌లోని తిరుమల మెడోస్‌లో 22-ఏ నిషేధ జాబితాలో ఉన్న భూముల సమస్యను పరిశీలించిన హరీశ్‌రావు స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఏళ్లుగా భూములు కలిగి ఉన్నప్పటికీ నిషేధ జాబితాలో చేర్చడంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయని, కుటుంబాల ఆస్తుల వివాదాల్లో చిక్కుకుంటున్నాయని బాధితులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో 22-ఏ నిషేధ జాబితా పేరుతో పెద్ద ఎత్తున ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారు 40 వేల ఎకరాలను నిషేధ జాబితాలో చేర్చిన విషయాన్ని మంత్రి కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్వయంగా తనకు చెప్పారని,ఈ విషయాన్ని తాను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం భూముల సమస్యను పరిష్కరించాల్సింది పోయి.. నిషేధ జాబితా నుంచి భూములను తొలగించే పేరుతో కొత్త వ్యవస్థను ఏర్పాటు చేసి వసూళ్లకు పాల్పడే ప్రయత్నం చేస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. ముఖ్యమంత్రి,రెవెన్యూ మంత్రులు రియల్ ఎస్టేట్ వ్యాపారుల్లా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

రాష్ట్రంలో ప్రత్యేకంగా సీసీఎల్ ఏర్పాటు చేసి,30 శాతం కమిషన్ తీసుకుని నిషేధ జాబితా నుంచి భూములను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.హైడ్రా పేరుతో కూడా బీఆర్ఎస్ నాయకులను,సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. చట్టబద్ధంగా భూములు కలిగి ఉన్న ప్రజలకు రక్షణ కల్పించాలని,అర్హత ఉన్న భూములను 22-ఏ జాబితా నుంచి తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించకపోతే అసెంబ్లీ వేదికగా ప్రజల తరఫున గట్టిగా పోరాడుతామని స్పష్టం చేశారు.ఈ పర్యటనలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,మన్నె శ్రీశాంక్, ఎర్రోళ్ల శ్రీనివాస్,బోడుప్పల్ నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి,మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి,ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చందుపట్ల కీర్తి రెడ్డి



**ప్రజావాణి శాయంపేట** గూడెపాడులోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో శాయంపేట మండల వాస్తవ్యులు రంజిత్ రెడ్డి -- శ్రీ వాణి వివాహ మహోత్సవానికి హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నూతన దంపతుల వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా సాగాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాయరాకుల మొగిలి మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ నాయకులు గంగుల రమణారెడ్డి, ఉప్పు రాజు, భూతం తిరుపతి, మేకల సుమన్, తిరుపతి రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపైకి వచ్చిన చెట్ల తొలగింపు

- వాహనదారుల ఇబ్బందులు తొలగించేందుకు సర్పంచ్ మల్లయ్య ప్రత్యేక చర్యలు



**బెజ్జంకి, ఆగస్టు 23 (ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని గుగ్గ గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య ప్రజా సేవలో మరో ముందడుగు వేశారు. వాహనదారులు, ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గ్రామంలోని రోడ్డుపైకి వచ్చిన చెట్ల కొమ్మలను గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి తొలగించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మల్లయ్య మాట్లాడుతూ ప్రజల సౌకర్యం, భద్రతకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.గ్రామంలో రహదారులపై ఏర్పడుతున్న అడ్డంకులను ఎప్పటికప్పుడు తొలగిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధి,పారిశుధ్యానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.౦

# సరస్వతి శిశుమందిర్ గణిత విజ్ఞాన మేళాలో వంగ రాజేశ్వర్ రెడ్డి




**ప్రజావాణి,సిద్దిపేట,ఆగస్టు23:** శ్రీ సరస్వతి శిశుమందిర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సిద్దిపేట విభాగ్ స్థాయి గణిత విజ్ఞాన మేళా ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వంగ రాజేశ్వర్ రెడ్డి గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే గణితం, విజ్ఞానం పట్ల ఆసక్తిని పెంపొందించడం ద్వారా భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలకు నాంది పలకవచ్చన్నారు. పుస్తక జ్ఞానంతో పాటు ఆలోచనా శక్తి, సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు.

“ఈరోజు మీరు నేర్చుకునే ప్రతి కొత్త విషయం.. రేపటి మీ విజయానికి పునాది. లక్ష్యాన్ని నిర్దేశించుకుని, కష్టపడి చదివి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చు” అని విద్యార్థులకు ఆయన ప్రేరణనిచ్చారు.

విద్యార్థులు ప్రదర్శించిన గణిత, విజ్ఞాన నమూనాలను పరిశీలించిన వంగ రాజేశ్వర్ రెడ్డి గారు వారిని అభినందించి, మరింత ఉన్నత స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి విజ్ఞాన మేళాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సరస్వతి విద్యాపీఠం జిల్లా అధ్యక్షులు తడకమట్ల ఈశ్వరయ్య గారు శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయ అధ్యక్షుడు కొమురవెల్లి శేఖరం గారు శ్రీ సరస్వతి శిశు మందిర్ సిద్దిపేట్ అధ్యక్షులు పెద్ది వైకుంఠం గారు శ్రీ సరస్వతి శిశు మందిర్ సిద్దిపేట కార్యదర్శి శ్రీ బొంతపల్లి శ్రీనివాసరావు గారుమరియు శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోత్కు నరేష్ కుమార్ గారు పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అరుణాచల క్షేత్రాన్ని దర్శించుకున్న బల్లా పల్లవి, కుటుంబ సభ్యులు





**అనంత పురం బ్యూరో ఆగస్టు 23 మన ప్రజా వాణి** తమిళనాడు రాష్ట్రం తిరువణ్ణామలై లోని అరుణాచల క్షేత్రాన్ని అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి కుటుంబ సభ్యులతో కలిసి పవిత్ర అరుణాచల క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీ అరుణాచలేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ ఏడాది ప్రజలందరికీ మంచి జరగాలని బల్లా పల్లవి ఆకాంక్షించారు.

# రైతుల విద్యుత్ సమస్యకు పరిష్కారం: 160 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు

- భీమ్ భరత్ చొరవతో సంకేపల్లిగూడ రైతులకు ఊరట



**షాబాద్:** మండలంలోని సంకేపల్లిగూడ గ్రామ రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించింది. చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామేన భీమ్ భరత్ చొరవతో గ్రామానికి 160 కేవీ సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్ మంజూరైంది.చాలా రోజులుగా విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతుల సమస్యను భీమ్ భరత్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన చొరవతో 160 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరైనట్లు పేర్కొన్నారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ మంజూరుతో విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించనుండటంతో సంకేపల్లిగూడ గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ పాండు, మిద్దెంగూడ గ్రామ మాజీ సర్పంచ్ వెంకటయ్య గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి రాజేందర్, సమీర్, రైతులు కుమ్మరి నర్సింలు, అంజయ్య, చీమల యాదయ్య, సాయి కుమార్, శివ కుమార్, చీమల అంజయ్య, అబ్దుల్ గని, చీమల రమేష్, శివ కుమార్, విష్ణువర్ధన్ తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# చిన్నారుల్లో వచ్చే లుకేమియాను ముందే గుర్తించవచ్చా.. లక్షణాలు ఎలా ఉంటాయి..?

పిల్లల్లో వచ్చే క్యాన్సర్లలో లుకేమియా అత్యంత సాధారణమైనదిగా చెప్పవచ్చు. అయితే భయపడాల్సిన అవసరం లేదు. ముఖ్యంగా చిన్నారుల్లో కనిపించే అక్యూట్ లింఫోబ్లాస్టిక్ లుకేమియా (ఏఎల్ఎల్)ను ప్రారంభ దశలో గుర్తించి, వైద్యుల సూచనల మేరకు చికిత్సను పూర్తిగా కొనసాగిస్తే నయం చేసే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి. వ్యాధిని ఆలస్యంగా గుర్తించడం, చికిత్సను మధ్యలోనే ఆపేయడం వంటి కారణాల వల్లే ఫలితాల్లో తేడాలు కనిపిస్తున్నాయి. అందుకే తల్లిదండ్రులు లక్షణాలపై అవగాహన కలిగి ఉండటం, అనుమానం వచ్చినప్పుడు ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యం. ఇతర క్యాన్సర్లతో పోలిస్తే లుకేమియా కొంత భిన్నంగా ఉంటుంది. సాధారణంగా కొన్ని క్యాన్సర్లు శరీరంలోని ఒక ప్రాంతంలో కణితిగా ఏర్పడి క్రమంగా పెరుగుతాయి. కానీ లుకేమియా ఎముక మజ్జలో ప్రారంభమవుతుంది. ఇక్కడే శరీరానికి అవసరమైన రక్తకణాలు తయారవుతాయి. అసాధారణమైన తెల్ల రక్తకణాలు వేగంగా పెరగడంతో ఎర్ర రక్తకణాలు, ప్లేట్‌లెట్లు, ఆరోగ్యకరమైన తెల్ల రక్తకణాల తయారీకి ఆటంకం ఏర్పడుతుంది. ఫలితంగా చిన్నారుల్లో రక్తహీనత, ఇన్ఫెక్షన్లు, రక్తస్రావం వంటి సమస్యలు కనిపిస్తాయి.కీమోథెరపీకి మంచి స్పందన..

లుకేమియా వేగంగా విభజించే కణాలతో సంబంధం ఉన్న వ్యాధి కావడం వల్ల కీమోథెరపీకి మంచి స్పందన కనిపిస్తుంది. చికిత్స ప్రారంభించిన తర్వాత చాలా మంది చిన్నారుల్లో నాలుగు నుంచి ఆరు వారాల్లోనే రిమిషన్ దశకు చేరుకునే అవకాశం ఉంటుంది. అంటే పరీక్షల్లో లుకేమియా కణాలు గుర్తించలేని స్థితికి చేరుకోవడం. దేశంలో దాదాపు 2,700 మంది ఏఎల్ఎల్ చిన్నారులపై నిర్వహించిన ఒక విస్తృత అధ్యయనంలో, ప్రారంభ దశలో స్టాండర్డ్ రిస్క్‌గా గుర్తించిన పిల్లల్లో నాలుగేళ్ల మొత్తం జీవించే అవకాశాలు సుమారు 88 శాతంగా ఉన్నట్లు తేలింది. వ్యాధిని సకాలంలో గుర్తించి, సరైన చికిత్స అందించినప్పుడు మంచి ఫలితాలు సాధించవచ్చని ఇది సూచిస్తోంది. లుకేమియాను ఆలస్యంగా గుర్తిస్తే వ్యాధి ఎముక మజ్జలో మరింతగా విస్తరించడంతోపాటు రక్తప్రవాహం ద్వారా శరీరంలోని ఇతర ప్రాంతాలకు చేరే అవకాశం ఉంటుంది. కొన్ని సందర్భాల్లో కేంద్ర నాడీ వ్యవస్థ లేదా ఇతర అవయవాలపైనా ప్రభావం చూపిస్తుంది. దీంతో చికిత్సకు స్పందించడం కష్టమవుతుంది, తిరిగి వ్యాధి వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ఆసుపత్రికి చేరుకునే సమయానికి కొంతమంది పిల్లల్లో తీవ్రమైన రక్తహీనత, ప్లేట్‌లెట్ల కొరత, ఇన్ఫెక్షన్లు వంటి సమస్యలు ఉండటంతో చికిత్స ప్రారంభించడం కూడా సవాలుగా మారుతుంది.ఆలస్యంగా గుర్తిస్తున్నారు..

భారత్‌లో పిల్లల క్యాన్సర్ విషయంలో ఆలస్యంగా గుర్తించడం ఒక ముఖ్యమైన సమస్యగా ఉంది. దేశంలో ప్రతి ఏడాది 75వేల మందికి పైగా చిన్నారులకు క్యాన్సర్ వస్తున్నట్లు అంచనాలు ఉన్నాయి. అయితే వీరిలో దాదాపు సగం మందికి వ్యాధి నిర్ధారణే జరగడం లేదని ప్రజారోగ్య అంచనాలు తెలియజేస్తున్నాయి. అవగాహన లేకపోవడం, పెద్ద నగరాల వెలుపల పిల్లల క్యాన్సర్ చికిత్స అందుబాటులో లేకపోవడం, క్యాన్సర్ లక్షణాలను సాధారణ చిన్ననాటి అనారోగ్యాలుగా భావించడం ఇందుకు కారణాలుగా ఉన్నాయి. వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత కూడా కొంతమంది పిల్లలు చికిత్సను పూర్తిగా కొనసాగించలేక పోతున్నారు. చికిత్స ఖర్చులు, ఎక్కువ కాలం పాటు ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం, ఇంటికి దూరంగా చికిత్స పొందడం వంటి కారణాలతో చికిత్స మధ్యలో ఆగిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. లుకేమియా ప్రారంభ దశలో కనిపించే లక్షణాలు చాలాసార్లు సాధారణ అనారోగ్యాల మాదిరిగానే ఉంటాయి. పిల్లల్లో నిరంతర అలసట, సాధారణం కంటే ఎక్కువగా పాలిపోయినట్లు కనిపించడం, చిన్న దెబ్బకే ఎక్కువగా గాయాలు లేదా నీలిమచ్చలు రావడం, చర్మంపై తగ్గకుండా ఉండే చిన్న ఎరుపు లేదా ఊదా రంగు మచ్చలు కనిపించడం వంటి లక్షణాలను గమనించాలి. తరచూ జ్వరం రావడం, ఇన్ఫెక్షన్లు పదేపదే రావడం కూడా పరిశీలించాల్సిన లక్షణాలే.

లక్షణాలేంటి..ఎముకలు లేదా కీళ్లలో నొప్పి, నొప్పి కారణంగా పిల్లలు సరిగ్గా నడవలేకపోవడం లేదా నడవడానికి నిరాకరించడం, మెడ, చంకలు వంటి ప్రాంతాల్లో లింఫ్ నోడ్స్ వాపు, పొట్ట అసాధారణంగా ఉబ్బినట్లు లేదా గట్టిగా అనిపించడం కూడా నిర్లక్ష్యం చేయకూడదు. కాలేయం లేదా ప్లీహం పెరగడం వల్ల పొట్ట ఉబ్బినట్లు కనిపిస్తుంది. కారణం తెలియకుండా బరువు తగ్గడం లేదా అకస్మాత్తుగా ఆకలి తగ్గడం కూడా గమనించాల్సిన అంశాలే. అయితే ఈ లక్షణాల్లో ఒక్కటి కనిపించినంత మాత్రాన లుకేమియా ఉందని అర్థం కాదు. చాలా సందర్భాల్లో ఇలాంటి లక్షణాలకు సాధారణ కారణాలే ఉంటాయి. కానీ ఒక లక్షణం రెండు వారాలకు మించి కొనసాగితే, లేదా ఒకేసారి అనేక లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించడం మంచిది. సాధారణంగా పూర్తి రక్తపరీక్ష (ఫుల్ బ్లడ్ కౌంట్) వ్యాధి గురించి ప్రాథమికంగా తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది. ఈ పరీక్ష సులభంగా, తక్కువ ఖర్చుతో చేయించుకోవచ్చు. ఇందుకోసం తప్పనిసరిగా పెద్ద నగరంలోని ప్రత్యేక ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం లేదు, సమీపంలోని క్లినిక్ లేదా ఆసుపత్రిలో కూడా ప్రారంభ పరీక్ష చేయించుకోవచ్చు. చిన్నారుల్లో ఏఎల్ఎల్ చికిత్స సాధారణంగా రెండు నుంచి మూడు సంవత్సరాల పాటు వివిధ దశల్లో కొనసాగుతుంది. మొదటి దశలో ఇంటెన్సివ్ ఇండక్షన్ చికిత్స ద్వారా రిమిషన్ సాధించడమే లక్ష్యంగా ఉంటుంది. ఆ తర్వాత శరీరంలో మిగిలి ఉండే వ్యాధి కణాలను తొలగించేందుకు కన్సాలిడేషన్ దశ కొనసాగుతుంది. అనంతరం రిమిషన్‌ను కొనసాగించేందుకు తక్కువ తీవ్రత కలిగిన మెయింటెనెన్స్ చికిత్స ఉంటుంది. చికిత్స సుదీర్ఘంగా ఉన్నప్పటికీ, చాలా మంది పిల్లలు చికిత్సతో పాటు చదువు, స్నేహాలు, సాధారణ బాల్య జీవితాన్ని కొనసాగించే అవకాశం ఉంటుంది.

# బెజ్జంకిలో సర్ -2 ప్రక్రియపై అవగాహన సమావేశం



**బెజ్జంకి, ఆగస్టు 22(ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో బెజ్జంకి, గన్నేరువరం,ఇల్లంతకుంట మండలాల బీఎల్ఏలు, సూపర్వైజర్లకు సర్ -2 ప్రక్రియపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, నియోజకవర్గ సర్ ఇన్‌చార్జ్ కొండల్‌రెడ్డి, డీఆర్ఓ రమేష్ పాల్గొని ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.సర్ -2 ప్రక్రియలో భాగంగా ఓటర్ల వివరాల పరిశీలన, సంబంధిత కార్యక్రమాలను సమన్వయంతో చేపట్టడం, బీఎల్ఏలు, సూపర్వైజర్లు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై నాయకులు సూచనలు చేశారు. ఓటర్ల వివరాల పరిశీలనలో అప్రమత్తంగా వ్యవహరించి, ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు.సమావేశంలో మూడు మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, బీఎల్ఏలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి నుంచి ఆటోలు బంద్ - సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరిన మంత్రి పొన్నం



**హైదరాబాద్ :** అర్ధరాత్రి నుంచి ఆటోలు బంద్ చేస్తామని తెల ంగాణ ఆటో, యాప్ ఆధారిత సంఘాల జేఏసీ ప్రకటించింది. పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఆటో మీటర్ ఛార్జీలు పెంచాలని జేఏసీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. గత 30 సంవత్సరాల నుంచి సంక్షేమ బోర్డు కోసం ఆటో డ్రైవర్లు అనేక పోరాటాలు, ఉద్యమాలు చేశారని, ఇదే ఇక చివరి ఉద్యమం అని జేఏసీ నేతలు స్పష్టం చేస్తున్నారు. డిమాండ్లు ఇవే :ఆర్టీసీ యాజమా న్యానికి ఈవీ ఆటోలను ఇవ్వాలనే ప్రతిపాదనను ఉపసంహరిం చుకోవాలి. ఆటో, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. పెరిగిన పెట్రోల్, డీజీల్, గ్యాస్ నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఆటో మీటర్ ఛార్జీలు పెంచాలి. ఓలా, ఊబర్, ర్యాపిడో యాప్‌లకు బదులుగా ప్రభుత్వమే ఒక కొత్త యాప్‌ను తీసుకురావాలి. ఓలా, ఊబర్, ర్యాపిడో ద్వారా అక్రమంగా నడుస్తున్న టూవీ లర్లను నిషేదించాలి. ఆటో డ్రైవర్లకు సంవత్సరా నికి రూ.12 వేలు ఇవ్వాలి. ఆటో డ్రైవర్లకు ఈ-ఛలాన్ల నుంచి మినహాయింపు ఇవ్వాలి హైదరాబ ాద్ నగరంలో అక్రమంగా నడుస్తున్న ఇతర జిల్లాల ఆటోలను నిషేధించాలి వాహన సారథి పోర్టల్‌లో ఆటో డ్రైవింగ్ లైసెన్స్ కొనసాగిం చాలిరవాణా వాహనాలకు రేడియం స్టిక్కర్స్ జి.ఓ.ఎం.ఎస్ నం.60లో ఆటోలకు మినహాయి ంచాలిఆటో కార్మికులు సమ్మె వెనక్కి తీసుకోవాలి : ఆటో కార్మికుల సమస్యలు పరి ష్కరిస్తామని, సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసు కోవాలని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయనున్నామని హామీ ఇచ్చారు. డీజిల్,పెట్రోల్ ఆట్?లను రేటిరో ఫిట్మెంట్ చేసుకోవడానికి రూ.1.50 లక్షలు ఆర్థిక సహాయం చేయడానికి కొత్త పథకం తీసుకొస్తున్నామని పొన్నం ప్రభాకర్ వెల్లడిం చారు. 2015 తర్వాత ఆటో చార్జీలను పెంచల ేదని, పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు, వాహ నాల ధరలు, నిర్వహణ ఖర్చులను పరిగణన లోకి తీసుకొని ఆటోచార్జీల పెంపుపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కమిటీలో ఆటో కార్మికుల ప్రతినిధు లు, రవాణా శాఖ అధికారులు, సంబంధిత వర్గాలను భాగస్వామ్యం చేసి, అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించి న్యాయమైన నిర్ణయం తీసుకుంటామన్నారు. సంక్షేమ బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఆటో కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కేబినెట్?లో ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నా రు. దీనికి అవసం ◌ైన విధివిధానాలను రూపొందించి బోర్డు ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించిన విధంగానే ఆటో కార్మికుల న్యాయమైన సమస్యలను కూడా పరిష్కరిస్తామన్నారు. సమ్మె ద్వారా సమస్యలు పరిష్కారం కావన్నారు. చర్చల ద్వారా సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తాను హైదరాబాద్?లో లేకపోవడం వల్ల ఆటో కార్మిక సోదరులకు హుస్నాబాద్ నుం చి చేస్తున్నా అని పేర్కొన్నారు. ఆటో కార్మికులు సమ్మెకు వెళ్లకుండా ప్రభుత్వంతో చ పరిష్కారానికి సహకరించాలని కోరారు.

## తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో జనసేన.. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా శ్రీనివాసరావు

**హైదరాబాద్, ఆగస్టు 23:**



తెలంగాణలో రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు జనసేన పార్టీ ఇప్పటి నుంచే కసర త్తు ప్రారంభించింది. ఉమ్మడి ఖమ్మం, నల్లగొం డ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజక వర్గా నికి డాక్టర్ గడల శ్రీనివాసరావును అభ్యర్థిగా ప్రకటించింది. వచ్చే ఏడాది మార్చిలో జరగను న్న ఎన్నికలకు ఇతర పార్టీల కంటే ముందుగానే అభ్యర్థిని ప్రకటించడం ద్వారా జనసేన రాజకీయంగా ముందడుగు వేసింది. గతంలో వైద్య, ఆరోగ్య శాఖలో ఉన్నతస్థాయి బాధ్యతలు నిర్వహించిన గడల శ్రీనివాసరావును పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయాలని పార్టీ నేతలు నేమూరి శంకర్ గౌడ్, రామ్ తాళ్లూరి జనసేన అధినేత పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. అభ్యర్థిత్వంపై పార్టీ అధిష్టా నం పలు అంశాలను పరిశీలించిన అనంతరం గడల శ్రీనివాసరావు పేరును ఖరారు చేసినట్లు జనసేన ప్రకటించింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బలమైన పోటీ ఇవ్వాలనే లక్ష్యంతో జనసేన ఇప్పటి నుంచే కార్యాచరణకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల పరిధిలోని పట్టభద్రుల ఓటర్లను దృష్టిలో పెట్టుకుని అభ్యర్థి ఎంపికపై పార్టీ ప్రత్యేక దృష్టి సారించింది. వైద్య, ఆరోగ్య రంగంలో పనిచేసిన అనుభవం ఉన్న గడల శ్రీనివాసరావును బరిలోకి దింపడం ద్వారా పట్టభద్రులు, ఉద్యోగులు, యువతతో పాటు వివిధ వర్గాలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. ఎన్నికలకు ఇంకా సమయం ఉండగానే అభ్యర్థిని ప్రకటించడం ద్వారా ప్రచారం, ఓటర్ల నమోదు, పార్టీ శ్రేణుల సమన్వయం వంటి అంశాలపై ముందుగానే దృష్టి పెట్టే అవకాశం జనసేనకు లభించింది. పవన్ కల్యాణ్ ఆమోదంతో అభ్యర్థిత్వం ఖరారు కావడంతో ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన పోటీపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## సంగారెడ్డి జిల్లాలో భారీ మోసం.. రూ.28 కోట్ల డిపాజిట్లతో బోర్డు తిప్పేసిన 'నైకీ ట్రేడర్స్'

**సంగారెడ్డి జిల్లా, ఆగస్టు 23 :**



సంగారెడ్డి జిల్లాలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. గోల్డ్, సిల్వర్ వ్యాపారం పేరుతో అధిక లాభాలు ఇస్తామంటూ నమ్మించిన ఓ సంస్థ పలువురు బాధితుల నుంచి భారీగా డిపాజిట్లు సేకరించి బోర్డు తిప్పేసింది. హైదరాబాద్‌లోని 'నైకీ ట్రేడర్స్' సంస్థలో పెట్టుబడులు పెట్టిన జహీరాబాద్‌కు చెందిన సుమారు 25 మంది బాధితులు పోలీసులను ఆశ్రయించారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. గోల్డ్, సిల్వర్ వ్యాపారంలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని సంస్థ ప్రతినిధులు నమ్మించారు. దీంతో జహీరాబాద్‌కు చెందిన పలువురు వ్యక్తులు విడతల వారీగా సంస్థలో డబ్బులు డిపాజిట్ చేశారు. అయితే కొంతకాలం తర్వాత వడ్డీతో పాటు అసలు డబ్బును కూడా తిరిగి చెల్లించకుండా సంస్థ నిర్వాహకులు తప్పించుకున్నట్లు బాధితులు ఆరోపించారు. మొత్తం డిపాజిట్ల విలువ సుమారు రూ.28 కోట్లు ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

# ప్రభుత్వ బడుల విద్యార్థులకు యూనిఫారాల తిప్పలు

**హైదరాబాద్ :** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాసిరకం యూనిఫారాలు అందిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. మాట్లాడితే ప్రపంచ స్థాయి విద్యా వ్యవస్థ అనే సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీసం నాణ్యమైన యూనిఫారాలు ఇవ్వలేని దుస్థితిలో ఉన్నారా అని ప్రశ్నించారు. కొన్ని చోట్ల యూ నిఫారాలు అందలేదని, అందిన చోట కొలతలు సరిగ్గా లేవన్నారు. కుట్లు ఊడిపోతున్నాయని, ఉతికితే రంగులు వెలిసిపోతున్నాయని ఎద్దేవా చేశారు. రెండు జతలు ఇవ్వాల్సి ఉండగా, చాలా చోట్ల ఒక్క జత కూడా పూర్తిగా అంద లేదని ఆరోపించారు. కమీషన్ల కోసమే : రేవంత్ రెడ్డికి గుజరాత్ దళారులపై ఉన్న ప్రేమ, తెలం గాణ చేనేత కార్మికులపై లేదని మండిపడ్డారు. చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేలా స్థానికం గా యూనిఫారాల తయారీకి ప్రాధాన్యత ఇవ్వాల్సింది పోయి, కమీషన్ల కోసం బడా కార్పొరేట్ సంస్థల నుంచి నాసిరకం యూనిఫా రాలు



తెప్పించి విద్యార్థులకు, చేనేత కార్మికులకు అన్యాయం చేశారు. చేనేత వద్దు అన్నదే ప్రభుత్వ వైఖరిగా మారిందా : చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేలా, స్థానికంగా యూనిఫారాల తయారీకి ప్రాధాన్యత ఇవ్వకుండా కార్పొరేట్ సంస్థలకు టెండర్లు ఇచ్చారని విమర్శించారు. మఫత్‌లాల్ ముద్దు(కాంట్రాక్ట్ సంస్థ) చేనేత వద్దు అన్నదే ప్రభుత్వ వైఖరిగా మారిందా? అని ప్రశ్నించారు. ఒకవైపు చేనేత కార్మికుల ఉపాధికి గండికొట్టి, మరోవైపు విద్యార్థులకు నాసిరకం యూనిఫారాలు అందించారని విమర్శించారు. దీంతో విద్యార్థులకు కష్టం, చేనేత కార్మికులకు ఉపాధి నష్టమని, నాసిరకం యూనిఫా రాలపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపిం చాలని డిమాండ్ చేశారు. రెండు జతల యూనిఫారాలు : తెలంగాణలోని 28వేల కు పైగా ప్రభుత్వ పాఠశాలలు, విద్యా శాఖ గురుకులాలు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలు, సంక్షేమ గురుకులాల్లో సుమారు దాదాపుగా 27 లక్షల మంది విద్యాంర్థులు చదువుతున్నారు. వీరికి ఏడాదికి రెండు జతల చొప్పున యూనిఫారాలను ప్రభుత్వం అందించాలి. కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. బ్రాండెడ్ దుస్తులు (యూనిఫారాలు) అందించేందుకు రూ.678 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపింది. ప్రతీ విద్యార్థికి ఏడాదికి రెండు జతల యూనిఫారాలు, బెడ్‌షీట్లు, దుప్పట్లు, ఇవ్వాలంటే 2.97 కోట్ల మీటర్ల క్లాత్? అవసరం. గతంలో ఈ వస్త్రాన్ని స్థానిక చేనేత కార్మికుల సహకార సంఘం నుంచి కొనుగోలు చేసి పంపిణీ చేసేది. కానీ ఈసారి ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు టెండర్లు అప్పగించింది. చర్యలు తీసుకుంటారా : సహకార సంఘానికి మాత్రం 30 శాతం కొనుగోలుకు మాత్రమే ఆర్డర్లను కేటాయించింది. దీనికి తోడు అడ్వాన్స్ చెల్లింపులోనూ జాప్యం జరిగినట్టు సదరు కాంట్రాక్టు సంస్థలు చెబుతున్నాయి. సహకార సంఘాలకు ముందస్తుగా డబ్బులు చెల్లించకపోయినా నాణ్యమైన యూనిఫారాలు ఇచ్చేవి. కానీ కార్పొరట్టట్ సంస్థలు సరాఫరా చేసిన యూనిఫారాలపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. మరి ఇప్పుడైన ప్రభుత్వ చేనేత సంఘాలతో యూనిఫారాలు తయారు చేయించి, సదరు కార్పొరేట్ సంస్థలపై చర్యలు దే. ఈ యూనిఫారాల విషయంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ గతంలో పెద్ద ఎత్తున ఆందోళన చేసింది. మంత్రులకు సవాళ్లు విసిరింది. అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్ వద్ద ఆరోజు హైడ్రామా నడిచిన సంగతి తెలిసిందే.

## పగలు రెక్కీ, రాత్రి చోరీలు - పార్థీ గ్యాంగ్ ఆటకట్టించిన పోలీసులు



ఊరు కాని ఊరు నుంచి వలస వచ్చి దొరికిన చోట్ల గుడిసెలు వేసుకుని జీవిస్తుంటారు. భాష రాకపోయినా పొట్ట చేతపట్టుకుని కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తుంటారు. గుడిసెల్లో దయనీయంగా బతుకుతున్న వారిని చూస్తే ఎవరైనా జాలిపడతారు. అలా వలస వచ్చి గుడిసెల్లో జీవిస్తున్న కొందరిని ఓ నాడు పోలీసులు అరెస్ట్ చేశారు. ఓ కేసు దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాలు పరిశీలిస్తున్న వారికి ఈ కూలీలపై అనుమానం కలిగింది. నిమిషాల్లో ఏ ప్రాంతానికైనా చేరుకోగలిగే రోడ్డు సదుపాయాలు ఉన్నా వారు మాత్రం చుట్టూ మైళ్లదూరం నడిచి మరొక గ్రామానికి వెళ్లేవారు. మొదట దారులు తెలియక అలా వెళ్తున్నారేమో అనుకున్న పోలీసులు అసలు విషయం తెలిసి ఖంగుతిన్నారు. దినసరి కూలీలుగా నటిస్తూ : మహారాష్ట్రలోని షోలాపూర్, జాల్నా జిల్లాలకు చెందిన కొందరు కుటుంబంతో సహా హైదరాబాద్‌కు వలస వచ్చారు. శంకర్‌పల్లి, టోలిచౌకీ, లింగంపల్లి పరిసర ప్రాంతాల్లోని నిర్మాణంలో ఉన్న భవనాల వద్ద తాత్కాలిక గుడారాలు వేసుకుని నివసించేవారు. పొట్టకూటి కోసం కూలీ పనులు వెతుక్కుంటూ చుట్టు పక్కల ప్రాంతాలన్నీ తిరిగేవారు. అలా దొరికిన పనిచేసుకుంటూ జీవించేవారు. కొంతకాలంగా శంకర్‌పల్లి పరిధిలో తాళాలు వేసిన ఇళ్లు, దుకాణాలే లక్ష్యంగా వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. ఈ చోరీలతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. రంగంలోకి దిగిన పోలీసులు స్థానిక సీసీకెమెరాలను జల్లెడ పట్టారు. వాటిల్లో రహదారుల గుండా కాకుండా పొలాలు, గ్రామశివారులోని ఇతర మార్గాల ద్వారా రాకపోకలు సాగిస్తున్న కొందరిని గుర్తించారు. వారిలో ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించిన పోలీసులు వాళ్లే అసలు దొంగలని నిర్ధారించారు."మహారాష్ట్ర నుంచి వచ్చి గుడిసెల్లో ఉంటూ, హైదరాబాద్?లోని వేర్వేరు ప్రాంతాల్లో తిరుగుతూ ప్రొఫెషనల్ గ్యాంగ్?లా చోరీలకు పాల్పడుతుంటారు. చోరీ చేసే ముందు రెక్కీ నిర్వహిస్తారు. ఆరుగురి ముఠాలో ఇప్పటి వరకు ఇద్దరు నిందితులు దొరికారు. మిగిలిన నలుగురు పరారీలో ఉన్నారు. వారికోసం గాలిస్తున్నాం. ఈ గ్యాంగ్?పై 11 కేసులు ఉన్నాయి" - యోగేష్ గౌతమ్, చేవెళ్ల జోన్ డీసీపీపార్థీ ముఠా పేరుతో చోరీలు : పార్థీ పేరుతో ముఠాగా ఏర్పడి నిందితులు దొంగతనాలు చేస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ ముఠా ఆరు నెలల కాలంలో ఏకంగా 11 దొంగతనాలకు పాల్పడింది. పగటి సమయంలో ఈ ముఠాకు చెందిన మహిళలు, చిన్నారులు పరిసర గ్రామాలు, కాలనీల్లో తిరుగుతూ తాళం వేసి ఉన్న ఇళ్లు, దుకాణాలకు సంబంధించి రెక్కీ నిర్వహిస్తారు. వారు ఇచ్చిన సమాచారంతో రాత్రిళ్లు పురుషులు రంగంలోకి దిగుతారు. ఎవ్వరూ గుర్తు పట్టకుండా, ఆధారాలు చిక్కకుండా మాస్కులు, గ్లౌజులు ధరించి చోరీలకు పాల్పడతారు. కొన్నిసార్లు మోటార్ సైకిళ్లపై వచ్చి దొంగతనాలకు పాల్పడేవారని దర్యాప్తులో గుర్తించారు. ఒకరిద్దరు బయట కాపలా ఉంటే, మిగిలిన వారు ఇనుప రాడ్లతో ఇళ్ల తాళాలు, బీరువాలు పగులగొట్టి బంగారం, వెండి, నగదును దర్జాగా దోచుకునేవారు. నిందితుల కోసం గాలింపు : రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలిస్తున్నారు. ఊర్లకు వెళ్లే సమయంలో ప్రజలు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని, ఇళ్లలో ఎక్కువ మొత్తంలో నగదు, విలువైన ఆభరణాలను ఉంచవద్దని పోలీసులు సూచించారు. కాలనీలు, గ్రామాల పరిసరాల్లో అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులు కనిపిస్తే తక్షణమే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## జాతీయ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు గడువు ఈరోజుతో ముగింపు



తెలంగాణలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం అందించే 'నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్' () పథకం 2026-27 విద్యా సంవత్సరానికి దరఖాస్తుల గడువు సమీపిస్తోంది. అర్హులైన విద్యార్థులు ఆగస్టు 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులు 8వ తరగతి తర్వాత చదువును మధ్యలో ఆపకుండా ప్రోత్సహించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులకు నెలకు రూ.1,000 చొప్పున, ఏడాదికి మొత్తం రూ.12,000 ఆర్థిక సహాయం అందుతుంది. ఈ సహాయం 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు, అంటే మొత్తం నాలుగేళ్ల పాటు కొనసాగుతుంది. కుటుంబ వార్షిక ఆదాయం రూ.3.50 లక్షలకు మించని విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. విద్యార్థులు 7వ తరగతిలో కనీసం 55% మార్కులు సాధించి ఉండాలి (ఎస్సీ/ఎస్టీ విద్యార్థులకు 5% మినహాయింపు ఉంటుంది). రాత పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా విద్యార్థు లను ఎంపిక చేస్తారు. ఈ పరీక్షలో మెంటల్ ఎబిలిటీ టెస్ట్ , స్కొలాస్టిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (సాూ) ఉంటాయి. అయితే, నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు, సైనిక్ స్కూళ్లు, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఈ పథకానికి అర్హులు కారు. స్కాలర్‌షిప్ కొనసాగాలంటే, విద్యార్థులు ప్రభుత్వ లేదా ఎయిడెడ్ పాఠశాలలు/కళాశాలల్లోనే చదువును కొనసాగించాల్సి ఉంటుంది.

## సెప్టెంబర్ 17న వరంగల్‌లో ఉద్యమకారుల ఓదార్పు యాత్ర

**హనుమకొండ చౌరస్తా :**



ఉద్యమకారులను ఐక్యం చేసే క్రమంలో సెప్టెంబర్ 17న ఉద్యమకారుల ఓదార్పు యాత్ర ను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర చైర్మన్ గుడిమళ్ల రవికుమార్ వెల్లడించారు. ఆ రోజున వరంగల్‌లోని తొలిదశ ఉద్యమకారుల జెండా నుంచి యాత్ర ప్రారంభం కానుందని, యాత్ర ను విజయవంతం చేయాలని లుపునిచ్చారు. హనుమకొండ కాకతీయకాలనీలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన తొలిదశ ఉద్యమకారుల విస్తృతస్థాయి సమావేశం తొలిదశ ఉద్యమకారుల రాష్ట్ర కన్వీనర్ టీఎన్.స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గుడిమళ్ల రవికుమార్ మాట్లాడుతూ 1969లో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నవారితో పాటు మలిదశ ఉద్యమకారులందరికీ 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు., పెన్షన్, ఆరోగ్యకార్డు, ఫ్రీ బస్‌పాస్‌తో పాటు వారి సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్, ఉద్యమ ఉద్దీపన పథకం కింద రూ.10 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా కన్వీనర్ దాసరి జనార్ధన్, హనుమకొండ కన్వీనర్ రామబ్రంహచారి, ఓదార్పుయాత్ర రాష్ట్ర ఇన్‌చార్జి నొడపెల్లి శ్యాంకృష్ణ, వరంగల్ జిల్లా ఇన్‌చార్జిలు చాంద్‌పాషా, బొల్లిశేటి అశోక్, చెన్నూరు నటరాజ, ఎర్ర మనోహర్, చుంచు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కొండా సురేఖపై కుట్ర చేయాల్సిన అవసరం లేదు

**హైదరాబాద్, ఆగస్టు 23 :** కొండా సురేఖ అంశంపై తెలంగాణ మంత్రులు వరుసగా స్పందిస్తున్నారు. ఆమె వివరణను.. నిన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తప్పుబట్టారు. తాజాగా ఈ విషయంపై మంత్రి వాకిటి శ్రీహరి స్పందించారు. కొండా సురేఖపైన కుట్ర చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఎవరు తప్పు చేసినా చర్యలు తీసుకోవాల్సిందేనని తేల్చిచెప్పారు. పార్టీకి తాను ఇబ్బంది కలిగించినా చర్యలు తీసుకోవాల్సిందేనని వ్యాఖ్యానించారు. ఎస్సీ అయినా, బీసీ అయినా చర్యలు తీసుకోవాల్సిందేనని తెలిపారు. ఆమ మాటలు పార్టీకి డ్యామేజ్ అయ్యాయి..పార్టీకి ఎవరూ ఎక్కువ కాదని.. ఎవరూ తక్కువ కాదని మంత్రి శ్రీహరి చెప్పుకొచ్చారు. కొండ సురేఖ కూతరు మాట్లాడిన మాటలు పార్టీకి డ్యామేజ్ అయ్యాయని అన్నారు. ముందు పార్టీ తర్వాతే అందరూ అని తేల్చిచెప్పారు. పార్టీని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉందని తెలిపారు. పార్టీ లేకపోతే ఎవరూ ఉండరని అన్నారు. కాంగ్రెస్‌లో ాూ×జజ, ాజజ ఉందని.. ఈ పార్టీ వెనుక ఎవరూ ఉండరని చెప్పారు. కాంగ్రెస్‌లో జరిగే ఇంటర్నల్ ఇష్యూస్ ప్రతిపక్షాలకు



ఆయుధంగా మారుతున్నాయని అన్నారు. బీసీలపైనే కుట్ర జరుగుతుందనేది అబద్ధం..ఇన్ని పథకాలు ఇచ్చిన కాంగ్రెస్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రతిపక్షాలకు ప్రభుత్వం, పార్టీ గురించి విమర్శిం చే అవకాశం ఇవ్వకుండా చూసు కొనే బాధ్యత తమపై ఉందని స్పష్టం చేశారు. చిన్నా రెడ్డికి కూడా కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ నోటీస్ ఇచ్చిందని ప్రస్తావించారు. బీసీలపైనే కుట్ర జరుగుతుందనేది అబద్ధమని అన్నారు. కొండా సురేఖపైన తమ పార్టీ ఓ నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు కలిస్తేనే కాంగ్రెస్ పార్టీ అని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

## శబరిమలలో తెలుగు స్వాముల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం



**విజయవాడ, ఆగస్టు 23:** కేరళంలోని శబరిమలలో అయ్యప్ప స్వామి వారి దర్శనం కోసం వెళ్లే తెలుగు స్వాములు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి తెలిపారు. ఆ భక్తుల సమస్యల పరిష్కారానికి తాము చిత్తశుద్ధితో పని చేస్తామన్నారు. శబరిమలలో అయ్యప్ప స్వాములు ఎదుర్కొన్న సమస్యలు.. మొత్తం హిందువులు ఎదుర్కొంటున్న సమస్య లాగా చూడాలని పేర్కొన్నారు. ఆదివారం విజయవాడలో శబరిమల యాత్రకు వెళ్లే ఏపీలోని అయ్యప్ప భక్తుల సమస్యల పరిష్కారం కోసం సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ భూమి మీద పుట్టడమే మనం చేసుకున్న అదృష్టం అని తెలిపారు.కేరళంలో భక్తులు పడుతున్న బాధలు తాను అనుభవించానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. కేరళంలో ఉన్నది మాటల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదని పేర్కొ న్నారు. మనం చెప్పేది వింటారు.. కానీ ఏమి చేయరని ఆ రాష్ట్ర ప్రభుత్వ తీరును ఆయన ఎండ గట్టారు. తిరుమల తిరుపతి దేవస్థానం నగదు కేవలం హైందవ కార్యక్రమాలకు మాత్రమే వినియో గించాలని తాను కోర్టుకు కూడా వెళ్లానని గుర్తు చేశారు.తిరుమలలోని శ్రీవేంకటేశ్వర స్వామి వడ్డీ కాసుల వాడే కానీ.. వడ్డీ వసూల్ చేసే వాడు కాదన్నారు. హిందూవుల సమస్యల పోరా డడానికి రాముడు అయినా కావాలి.. పరశరాముడు అయినా కావాలని పేర్కొన్నారు. హిందూ దేవాలయాల వ్యాపారాలు వాళ్లు.. హిందువులే ఉండాలని టీటీడీ మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం - ఉత్తరాంధ్రకు వర్ష సూచన



**అమరావతి :** బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురవనున్నాయి. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమ త్తమైంది. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకు ండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. అటు వర్షాల కోసం మార్కాపురం జిల్లాలో స్థానికులు వినూత్న పూజలు నిర్వహించారు.ఉత్తరాంధ్రపై అల్ప పీడన ప్రభావం : బంగాల్ - బంగ్లాదేశ్ ను ఆనుకుని ఉన్న ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని వాతావరణ శాఖ తాజా బులెటిన్‌లో తెలిపింది. దీని ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో వాతావ రణం చల్లబడను ంది. ఆకాశం మేఘావృతమై పలుచోట్ల తేలికపా టి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన వానలు పడతాయని అధికారులు అంచనా వేశారు. అలాగే శ్రీకాకుళం, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలతో పాటు పోలవరం పరిసర ప్రాం తాల్లో తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. యంత్రాంగానికి మంత్రి ఆదేశాలు : వాతా వరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మంత్రి వంగలపూడి అనిత అధికా రులను అప్రమత్తం చేశారు. ఉత్తరాంధ్రలో వర్షాలు పడుతున్నందున జిల్లా యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తీరప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదు రుగాలులు వీచే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు అప్రమత ్తంగా ఉండాలని సూచించారు. సముద్రం అలజడిగా ఉండే అవకాశం ఉన్నందున మత్స్య కారులు వాతావరణ శాఖ హెచ్చరికలను పాటించాల న్నారు.ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్లరాదని హెచ్చరిం చారు. తీరప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పోలీస్, రెవెన్యూ, మత్స ్యశాఖ, విపత్తుల నిర్వహణ శాఖలు పూర్తి సమన్వ యంతో పనిచేయాలని సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని మంత్రి స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశాలు జారీ చేశారు. వర్షాల కోసం 101 బిందెలతో జలాభిషేకం : ఒకవైపు అల్పపీడన ప్రభావంతో వర్షాలు కురుస్తుండగా, మరోవైపు వానలు సమృద్ధిగా పడాలని రైతులు, ప్రజలు వినూత్న పూజలు చేస్తున్నారు. మార్కాపురం జిల్లా యర్రగొండ పాలెం మండలం పిల్లికుంట శర్ధలు చాటుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ స్థానిక పోలేరమ్మ, గంగమ్మ తల్లులకు బిందెలతో నీళ్లు పోసి జలాభిషేకం చేశారు. ముఖ్యంగా గంగమ్మ తల్లికి 101 బిందెల నీళ్లతో అభిషేకం చేశారు. అనంతరం అమ్మవార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వాన దేవుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. పాడిపంటలు వృద్ధి చెంది, ప్రతి ఒక్కరూ సిరిసంపదలు, వర్ధిల్లాలని గ్రామస్థులు మొక్కుకున్నారు.

## విశాఖలో ఘనంగా 'బ్రిక్స్' సైకిల్ ర్యాలీ - పాల్గొన్న వివిధ దేశాల క్రీడా మంత్రులు, ప్రతినిధులు



**విశాఖపట్నం :** విశాఖపట్నం బీచ్ రోడ్‌లో బ్రిక్స్ సమ్మిట్‌లో భాగంగా నిర్వహించిన ఫ్రెండ్‌షిప్ సైకిల్ ర్యాలీ ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర యువజన, క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ, బ్రిక్స్ దేశాల క్రీడా మంత్రులు, ప్రతినిధులు, ఏపీ రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తదితరులు ఉత్సాహంగా పాల్గొని సైకిల్ తొక్కి క్రీడాకారులను, యువతను ఉత్సాహపరిచారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి : ఈ సందర్భంగా బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌతాఫ్రికా దేశాలతో పాటు పలు మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా దేశాల నుంచి విచ్చేసిన క్రీడా ప్రతినిధులు, యువజన మంత్రులు పెద్ద ఎత్తున పాలుప ంచుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ, బ్రిక్స్ దేశాల మధ్య సాంకేతికత, క్రీడలు, నైపుణ్యాల భాగస్వామ్యం మరింత బలపడాలని ఆకాంక్షించారు. కాలుష్య నివా రణకు, ఆరోగ్యకరమైన జీవనశైలికి సైకిల్ ఉత్తమ మార్గమని తెలిపారు. విశాఖ నగరంలో పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించేందుకు వచ్చే కొన్ని నెలల్లో మరిన్ని ప్రత్యేక సైకిల్ ట్రాక్‌లను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. పల్లా శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ మాట్లాడు తూ, జీవీఎంసీ కార్యాలయంలో ప్రతి సోమవా రం సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని, అధికారులు సైతం దీన్ని విధిగా పాటిస్తున్నట్లు పేర్కొన్నారు.స్పోర్ట్స్ టూరిజం ద్వారా పెట్టుబడులు : యువజన, క్రీడల మంత్రుల సమావేశాల సందర్భంగా శనివారం విశాఖలో సాంస్కృతిక కార్యక్రమాలు, అధికారిక విందు నిర్వహించారు. ఇందులో సీఎం చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. క్రీడల ద్వారా అథ్లెట్లు, కోచ్‌లు, ట్రైనర్లు, ఫిజియోథె రపిస్టులు, ఈవెంట్ మేనేజర్లు, పారిశ్రామిక వేత్తలకు ఎన్నో అవకాశాలు లభిస్తాయని సీఎం చెప్పారు. స్పోర్ట్స్ టూరిజం ద్వారా పెట్టుబడులు రావడంతో పాటు అంతర్జాతీయ ఈవెంట్ల ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందన్నారు. క్రీడలు ఆరోగ్యవంతమైన వ్యక్తులతో పాటు బలమైన ఆర్థిక వ్యవస్థను నిర్మిస్తాయని తెలిపా రు.ప్రతిభను ప్రోత్సహించే వ్యవస్థ : "ఒలింపిక్స్-2036 ప్రాజెక్టు" కింద గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే వ్యవస్థను రూపొం దిస్తున్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. ప్రతిభావంతులకు శాస్త్రీయ శిక్షణ ద్వారా 2036 ఒలింపిక్స్‌తో పాటు ఇతర అంతర్జాతీయ క్రీడా పోటీలకు సిద్ధం చేస్తామని చెప్పారు. 56 స్పోర్ట్స్ స్కూళ్లను రాష్ట్రస్థాయి అకాడమీలు, సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లకు అనుసంధానిస్తామని చంద్రబాబు వివరించారు.

## ప్రభుత్వ పాఠశాలలపై కూటమిది అబద్ధాల ప్రచారం జాబ్ క్యాలెండర్‌పై నిరుద్యోగులు హర్షం



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల విద్యా రంగంపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆరోప ణలు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యా ర్థులు భారీగా తగ్గిపోతున్నారని, కూటమి ప్రభు త్వం మాత్రం అబద్ధపు ప్రచా రాలు చేసుకుం టోందని విమర్శించారు. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖకు చెందిన యూడైస్ ప్లస్ ) గణాంకా లను ఉటంకిస్తూ సోషల్ మీడి యా వేదికగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రైవేటు పాఠశాలల నుంచి 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని ప్రచారం చేసుకోవడంపై జగన్ మండిపడ్డారు. ఇది వాస్తవమైతే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలి కదా? అని ప్రశ్నించారు. కానీ, యూడైస్ గణాంకాల ప్రకారం 2023-24 విద్యా సంవత్సరంతో పోలిస్తే, 2025-26 నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 40,50,116 నుంచి 34,93,450కి పడిపోయి ందని, అంటే ఏకంగా 5,56,666 మంది విద్యార్థులు తగ్గిపోయారని జగన్ పేర్కొన్నారు. ఇదే సంఖ్య 45,53,380 నుంచి 48,40,296 కు పెరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల సంఖ్య కూడా 45 వేల ను ంచి 44,222కు తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## 629 ఏఈ పోస్టుల భర్తీకి సర్వం సిద్ధం.. నిరుద్యోగులకు మంత్రి కీలక సూచన



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) ఉద్యోగాల భర్తీ పేరుతో నిరుద్యోగులను మోసం చేసేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రంగా హెచ్చరించారు. రాష్ట్రంలోని వివిధ విద్యుత్ సంస్థల్లో 629 ఏఈ పోస్టుల భర్తీ కోసం నిర్వహించనున్న పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. అమరావతిలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మంత్రి ఈ వివరాలను వెల్లడించారు.ఈ పోస్టుల కోసం లక్ష మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని మంత్రి పేర్కొన్నారు. నియామక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ప్రలోభపెట్టే దళారుల మాటలను ఎవరూ నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎవరైనా డబ్బులు ఆశ చూపి మోసం చేయాలని ప్రయత్నిస్తే, బాధితులు నేరుగా ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలని కోరారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాల మేరకు, ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తున్నామని గొట్టిపాటి స్పష్టం చేశారు. ఈ నియామకాల ద్వారా విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన వివరించారు.

## వెలిగొండ ప్రాజెక్టు సాకారమయ్యే శుభవేళ - నిర్వాసితుల్లో పునరావాస వెలితి!



**అమరావతి :** దశాబ్దాల నిరీక్షణకు తెరపడుతూ వెలిగొండ ప్రాజెక్టు సాకారానికి చివరి అంకం చేరుకుంది. శ్రీశైలం వరద జలాలను ఈ నెలా ఖరులో నల్లమలసాగర్‌లోకి మళ్లించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుండగా, ప్రాజెక్టు కోసం తమ ఇళ్లు, ఊళ్లు, జీవనాధారాలను త్యాగం చేసిన ఏడు వేలకుపైగా నిర్వాసిత కుటుంబాలు కొత్త జీవి తానికి సిద్ధమవుతున్నాయి. దాదాపు 5 లక్షల ఎకరాలకు సాగు నీరు, 15 లక్షల మందికి పైగా ప్రజలకు తాగునీరు ఇచ్చేందుకు సర్వస్వం త్యాగం చేసిన ఈ నిర్వాసితుల సంగతిని గత ప్రభుత్వాలు సరిగా పట్టించుకోలేదు. పునరా వాస ప్యాకేజీ పంపిణీ వేగం పెరిగినా, ఇంటి పట్టాలు, కాలనీల మౌలిక వసతులు, అద్దె ఇళ్ల సమస్య, పశువుల సంరక్షణ వంటి అంశాలపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాల్సిన అవసరం కనిపిస్తోంది.రూ.768 కోట్ల ప్యాకేజీ పంపిణీ: వెలిగొండ ప్రాజెక్టు ముంపు పరిధిలో మొత్తం 7,321 నిర్వాసిత కుటుంబాలు ఉన్నాయి. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన రూ.250 కోట్ల ప్యాకేజీతో కలిపి 6,206 కుటుంబాలకు (84.77 శాతం) మొత్తం రూ.768 కోట్ల పునరావాస ప్యాకేజీ అందింది. మిగిలిన 1,115 కుటుంబాలకు రూ.150 కోట్లు ఈ నెలాఖరులోపు చెల్లించేందు కు చర్యలు తీసుకుంటోంది.పు నరావాసంలో కీలకమైనవి ఇవే:మొత్తం నిర్వాసిత కుటుంబాల్లో స్థలం తామే కొనుక్కుని ఇల్లు కట్టుకుం టామం టూ (వన్‌టైమ్ సెటిల్‌మెంట్)కు 3,359 కుటుంబాలు అంగీకరించాయి. వీరికి ఇంటి స్థలం, నిర్మాణ ఖర్చులు, ఏడాది పాటు కుటుంబ అవసరాల కోసం జీవనాధార భృతి కలిపి రూ.12.91 లక్షల ప్యాకేజీ అందిస్తున్నారు. జూన్? 29న కొంతమ ందికి, ఆగస్టు 19న కొం దరికి ఈ ప్యాకేజీ ఇచ్చారు. ఈ మధ్యే ప్యాకేజీ ఇచ్చినందున ఇంకా ఇంటి నిర్మాణం పూర్తి కాలేదు. అప్పటివరకు అద్దె ఇళ్లలో ఉండేందుకు కొంత గడువు ఇవ్వాలని నిర్వాసితులు కోరుతున్నారు.ప్రభుత్వ స్థలంలో ఇళ్లు నిర్మించుకునే 3,962 కుటుంబాల కోసం 7 పునరావాస కాలనీలు అభివృద్ధి చేస్తున్నారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, పశు వైద్యశాలలు, ఆలయాలు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నారు. గోగులదిన్నె, తోకపల్లి, ఇందుట్ల, ఇడుపూరు-2 పునరావాస కాలనీల్లో పనులు పూర్తయ్యాయి. మరో 3 కాలనీల్లో ఇటీవలే పనులు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం ఈ వసతులు అన్నీ సిద్ధం చేసేందుకు మరో 2 నుంచి 3 నెలలు పడుతుంది. ఈ పనులన్నీ వేగవంతం చేయాలి.నిర్వాసితుల్లో 3,962 కుటుంబాలకు ఇళ్ల స్థలాలు పట్టాలివ్వాలి. పునరావాస కాలనీల్లో ఆ స్థలం ఎక్కడ ఉందో చూపిస్తే ప్యాకేజీ అందుకున్న వారు ఇళ్లు కట్టుకునేందుకు ఆస్కారం ఉంటుంది. ప్యాకేజీతో పాటు పట్టాలిచ్చి, స్థలాలు, చూపిస్తే తాము ఊళ్లు ఖాళీ చేస్తామని నిర్వాసిత కుటుంబాలు చెబుతున్నాయి. ఇల్లు పూర్తయ్యేవరకు ఆ స్థలాల్లో టెంట్ వేసుకుని అయినా జీవనం గడుపుతామంటున్నాయి.

## ఏపీలో సంచలనం సృష్టించిన మద్యం రవాణా కుంభకోణం,



**అమరావతి :** నగేశ్వరరావు అరెస్ట్కేసుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే కీలక పరిణామం చోటుచేసుకుంది. వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావును హైదరాబాద్? కొండాపూర్?లో ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు.ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు నిందితులను ఎన్?ఫోర్స్?మెంట్ డైరెక్టరట్టట్ అరెస్ట్ చేసింది. అరెస్టైన వారిలో కారుమూరి నాగేశ్వరరావు కుమారుడు సునీల్‌కుమార్, ఏపీ బెవరేజెస్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి, రాజ్ కెసిరెడ్డి ఉన్నారు. టెండర్లలో సిగ్మా సప్లై చైన్ సొల్యూషన్స్‌ను వినియోగించినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఈ క్రమంలోనే హవాలా లావాదేవీలపైనా దర్యాప్తు ముమ్మరం చేసింది.అసలేం జరిగిదంటే : మద్యం సరఫరా ఆర్డర్ల జారీ ద్వారా ముడుపులు కొల్లగొట్టిన వైఎస్సార్సీపీ ముఠా లిక్కర్ డిపోల నుంచి ప్రభుత్వ దుకాణాలకు రవాణాలోనూ మరో భారీ కుంభకోణానికి పాల్పడింది. దొంగలు దొంగలు కలిసి ఊళ్లు పంచుకున్నట్లుగా ఆ పార్టీ ముఖ్య నాయకుల్లో పలువురు రెండు, మూడేసి జిల్లాలను వంతులేసుకుని మరీ దోచుకున్నారు. కొందరు నేతలు వారి సంస్థల పేర్లతోనే ఈ దందా నడిపించగా మరికొందరు బినామీలను ముందు పెట్టి వ్యవహారం కానిచ్చారు.ఈ కేసులో ఈడీ, సీఐడీ వర్గాలు వెల్లడించిన, న్యాయస్థానానికి సమర్పించిన నివేదికల ప్రకారం ఈ కుంభకోణానికి సంబంధించిన వివరాలను పరిశీలిస్తే సిగ్మా ముసుగులో సిండికేట్ దందా ద్వారా ప్రభుత్వానికి రూ.195 కోట్ల నష్టం కలిగించారు. దిల్లీకి చెందిన 'సిగ్మా సప్లయి చైన్ సొల్యూషన్స్' సంస్థకు ప్రధాన కాంట్రాక్టు దక్కేలా నిబంధనలు మార్చారు. ఒప్పంద కాలాన్ని సంవత్సరంతో పాటు మరో రెండు సంవత్సరాలు పొడిగించారు.: సిగ్మాను కేవలం ఫ్రంట్ కంపెనీగా సిండికేట్? కోసం మాత్రమే వాడారు. రవాణా ద్వారా వచ్చిన ఆదాయంలో 95 శాతం నుంచి 96 అయితే సీఐడీ ప్రాథమిక అంచనాల ప్రకారం ఈ స్కామ్ విలువ రూ.200 కోట్ల నుంచి రూ.400 కోట్ల వరకు ఉండొచ్చని తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా కారుమూరి నాగేశ్వరరావు కుమారుడు కారుమూరి సునీల్, వాసుదేవరెడ్డి, రాజ్ కెసిరెడ్డిని ఈడీ అరెస్ట్ చేసింది. ఈ క్రమంలోనే ఇవాళ కారుమూరి నాగేశ్వరరావును ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు.

## శ్రీశైలం ప్రాజెక్టు జలాశయానికి కొనసాగుతున్న వరద ప్రవాహం



**అమరావతి :** నంద్యాల జిల్లా శ్రీశైలం జలాశయానికి ( వరద ప్రవాహం కొనసాగుతుంది. జూరాల ( నుంచి శ్రీశైలానికి 44,888 క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తుంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులకు గాను 875.90 అడుగులకు నీరు వచ్చి చేరింది. జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ 215.80 టీఎంసీలకు గాను 167.87 టీఎంసీల నీరు నిల్వ ఉంది.విద్యుదుత్పత్తి ద్వారా 35,315 క్యూసెక్కుల నీరు సాగర్‌కు విడుదల చేస్తున్నారు. హంద్రీనీవా ఎత్తిపోతల పథకానికి 3,050 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతుంది. కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 2,400 క్యూసెక్కుల వరద ప్రవాహం , పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు 8 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతుంది.

# డీలిమిటేషన్ బిల్లు కోసమే లోక్‌సభను ఇంకా కొనసాగిస్తున్నారా'- మోదీ సర్కార్‌పై జైరాం రమేశ్ విమర్శలు



**న్యూ ఢిల్లీ :**పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసినప్ప టికీ, లోక్‌సభను అధికారికంగా ముగించడంలో (ప్రొరోగేషన్) జరుగుతున్న అసాధారణ జాప్య ంపై కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఆదివారం మోదీ సర్కార్?పై తీవ్రస్థాయి లో విమర్శలు గుప్పించారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల ద్వారా నియోజకవర్గాల పునర్విభజ న (డీలిమిటే షన్) బిల్లును ఆమోదింపజేసు కోవడానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రయత్నిస్తున్నారా అని ఎక్స్ వేదికగా ప్రశ్నిం చారు."సాధారణంగా లోక్‌సభ నిరవధికంగా వాయిదా (అడ్జర్నమెంట్ సైన్ డై) పడిన రెండు నుంచి నాలుగు రోజు ల్లోనే సభను అధికారి కంగా ముగిస్తూ (ప్రొరో గేషన్) ఉత్తర్వులు వస్తాయి. కొన్ని సందర్భాల్లో వాయిదా పడిన రోజే ఈ ప్రక్రియ కూడా పూర్తవుతుంది. ఈ లోక్?సభ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడి 10 రోజులు గడుస్తున్నా, సభ ముగింపుపై ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం లేదు. గతంలో 2015 వర్షాకాల సమావేశాల ముగింపునకు 28 రోజులు, 2021లో 20 రోజులు పట్టిన మాట వాస్తవమే. కానీ అప్పట్లో దీని వెనుక ఎలాంటి దురుద్దేశపూర్వక వ్యూహాలు లేవు. మరి ఇప్పుడు జరుగుతున్న ఈ అసాధారణ ఆలస్యానికి కారణం ఏమిటి ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి, డీలిమిటేషన్ బిల్లును ఆమోదింపజేసుకోవడానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రయత్నిస్తున్నారా అందుకు కావాల్సిన 2/3 వంతు మెజారిటీ కోసం వెతుకుతున్నారా?"- జైరాం రమేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిమ హిళా రిజర్వేష న్‌తో ముడి!మహిళా రిజర్వేషన్‌తో ముడిపడి ఉన్న ఈ డీలిమిటేషన్ రాజ్యాంగ సవరణ బిల్లు, అంతకు ముందు జరిగిన బడ్జెట్ సమావేశాల్లో వీగిపోయింది. వాస్తవానికి ఈ బిల్లు ద్వారా లోక్?సభ స్థానాల సంఖ్యలను 850 వరకు పెంచాలని కేంద్రం భావించింది. కానీ 2/3 మెజారిటీ లేకపోవడం తో ఆ బిల్లుకు ఆమోదం లభించలేదు. అందుకే ఆ బిల్లును ఈసారి లోక్?సభలో ప్రవేశపె ట్టేందుకు మోదీ సర్కార్ ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ విమర్శి స్తోంది. దీనిపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ బిల్లును పార్లమెంట్? ముందుకు మళ్లీ ఎప్పుడు తీసుకువస్తామనే దానిపై ప్రభుత్వం ఎలాంటి నిర్దిష్ట కాలపరిమితిని ఖరారు చేయలేదని పేర్కొన్నారు. "మేము ఈ డీలిమిటేషన్ బిల్లును తీసుకువస్తామని ఎప్పుడు చెప్పాం అయితే మీడియాలో కొన్ని ఊహాగానాలు వచ్చిన మాట వాస్తవం. దీనిని ఎప్పుడు తీసుకురావాలనేది మా అధినాయకత్వం పూర్తిస్థాయిలో చర్చించిన తర్వాతే నిర్ణయిస్తుంది" అని స్పష్టం చేశారు.కాగా, కాంగ్రెస్ సహా పలు ప్రతిపక్ష పార్టీలు ఈ డీలిమిటేషన్? బిల్లును మహిళా రిజర్వేషన్లతో ముడిపెడుతున్నాయి. లోక్‌సభలో ప్రస్తుతం ఉన్న స్థానాల పరిమితిలోనే మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. అంతేకాదు తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), శివసేన (యూబీటీ) లాంటి పార్టీల నుంచి ఎంపీలను, బీజేపీ తన అక్కున చేర్చుకుని డీలిమిటేషన్ బిల్లును ఎలాగైనా ఆమోదింపజేసుకోవడానికి ప్రయత్నిస్తోందని ఆరోపిస్తున్నాయి.మోదీ సర్కార్ ప్లాన్ ఇదేనా?కాగా, 2029 ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేస్తున్నట్లు సమాచారం. ఇందుకోసం డీలిమిటేషన్ బిల్లు ఆమోదం పొందాల్సి ఉంటుంది. గతంలో కూడా ఈ బిల్లుల ఆమోదం కోసం కేంద్రం ప్రయత్నాలు చేసినప్పటికీ అప్పట్లో తగినంత సంఖ్యాబలం లేకపోవడంతో ముందుకు సాగలేదు. కానీ ఈసారి ఎలాగైనా 2/3 మెజారిటీతో ఆ బిల్లును ఆమోదింపజేసుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.2026 పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 20తో మొదలై, ఆగస్టు 13 వరకు కొనసాగాయి. ఆగస్టు 13 తర్వాత నిరవధికంగా వాయిదా (అడ్జర్నమెంట్ సైన్? డై) వాయిదా పడ్డాయి కానీ, అధికారికంగా ప్రొరోగేషన్ ముగియలేదు. దీనిపైనే కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పిస్తోంది.

# పార్లమెంట్ సమావేశాలు ముగియలేదు, వాయిదానే వేశారు



**న్యూ ఢిల్లీ :**పార్లమెంటు ఉభయసభలు నిరవది కంగా వాయిదాపడి 10రోజులు దాటినా వర్షా కాల సమావేశాలను ప్రభుత్వం ఇంకా అధికారి కంగా ముగించలేదు.లో క్‌సభ, రాజ్యసభ నిరవధి కంగా వాయిదా పడి పది రోజులు గడిచినా, ఇప్పటివరకు సమావేశాల ప్రొరోగ్‌పై అధికారిక ప్రకటన వెలువడలేదు. రాష్ట్రపతి ఇంకా ఉత్తర్వులు జారీ చేయకపోవడంతో ఉత్కంఠ నెలకొంది. ఇలా చేయడం వెనక కేంద్ర ప్రభు త్వ వ్యూహం ఏమైనా ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా మహిళా రిజర్వే షన్ చట్టం అమలుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లును తీసుకొచ్చే అవకాశం ఉందనే ఊహాగానాలు మరోసారి ఊపందుకున్నాయి. పార్లమెంట్ సమావేశాలు నిరవధిక వాయిదా కావడం, 'ప్రొరోగ్' కావడం రెండూ వేర్వేరు. సభలను నిరవధికంగా వాయిదా వేయడాన్ని అడ్జర్న్‌మెంట్ సైన్ డై అంటారు. అయితే రాష్ట్రపతి అధికారికంగా సమావేశాన్ని ముగిస్తూ ప్రకటన జారీ చేసినప్పుడే ప్రొరోగేషన్ పూర్తవు తుంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం రాష్ట్రపతి, కేంద్ర ప్రభుత్వ సిఫార్సుతో పార్లమెంట్ సమావేశాలను పిలుస్తారు, ముగిస్తారు. సాధారణంగా ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడిన రెండు నుంచి నాలుగు రోజుల్లోనే ప్రొరోగేషన్ జరుగుతుంది. ఉదాహరణకు ఈ ఏడాది బడ్జెట్ సమావేశాలు ఏప్రిల్ 18న ముగియగా, ఏప్రిల్ 20న ప్రొరోగేషన్ ఉత్తర్వులు జారీ చేశారు. కానీ వర్షాకాల సమావేశాల విషయంలో మాత్రం పది రోజులు గడిచినా ఆ ఉత్తర్వులు జారీ కాలేదు.కీలక బిల్లుపై కేంద్రం వ్యూహమా?ఈ ఆలస్యానికి కారణం ఏంటన్న దానిపై అధికారికంగా ఎలాంటి స్పష్టత లేకపోయినా, మహిళా రిజర్వేషన్‌కు సంబంధించిన చట్ట సవరణపై ఊహాగానాలు ఊపందుకున్నాయి. 2029 లోక్‌సభ ఎన్నికలకు ముందే మహిళా రిజర్వేషన్‌ను అమల్లోకి తీసుకురావడానికి అవసరమైన రాజ్యాంగ సవరణను కేంద్రం ముందుకు తీసుకురావచ్చనే ప్రచారం జరుగుతోంది. మహిళలకు లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే చట్టం ఇప్పటికే ఆమోదం పొందింది. అయితే జనగణన, నియోజకవర్గాల పునర్విభజన అనంతరం ఈ రిజర్వేషన్లను అమలు చేయాలని నిబంధనలు ఉన్నాయి.

# కేంద్రం ఇచ్చిన హామీల అమలుపై సోమవారం సీజేపీ సమీక్ష



కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై అసంతృప్తి వ్యక్తం కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)మరోసారి ఉద్యమ బాట పట్టేందుకు సిద్ధమవుతోంది. జులై 25న దేశవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనను విరమించినప్పటికీ, కేంద్రం నుంచి హామీల అమలుపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి సమాచారం అందలేదని పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలో సోమవారం జాతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించి తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించింది.యువతకు ప్రభుత్వం మాటిచ్చినందువల్లనే తాము విశ్వాసంతో ఆందోళనను విరమించుకున్నామని అయితే ఆ "విశ్వాసాన్ని" "బలహీనత"గా భావించబోమని సీజేపీ స్పష్టం చేసింది. ఈరోజు జరిగే సమావేశంలో తీసుకునే నిర్ణయాలకు మద్దతివ్వడానికి విద్యార్థులు, యువత, వాలంటీర్లు సిద్ధంగా ఉండాలని సీజేపీ కోరింది. ఆర్టికల్ 142 ప్రకారం కేసులను కొట్టివేసే అధికారాలను పరిశీలించడానికి దేశ వ్యాప్తంగా విద్యార్థులు, నిరసనకారులపై నమోదైన ఎఫ్?ఐఆర్ జాబితాను అందించాలని అత్యున్నత ధర్మాసనం కేంద్రాన్ని మూడుసార్లు కోరింది. అయితే.. .కేంద్ర ప్రభుత్వం ఆ జాబితాను అందించేందుకు ముందుకు రాలేదని సీజేపీ తెలిపింది. దీన్ని బట్టి ప్రభుత్వం యువతరానికి "మోసం" చేస్తున్నట్లు కనిపిస్తోందని సీజేపీ స్పోక్‌పర్సన్స్ సౌరవ్ దాస్, రత్న సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. హామీలను నీరుగార్చడాన్ని దేశ యువతకు చేసే "విశ్వాసఘాతుకం"గా పరిగణిస్తామని సీజేపీ హెచ్చరించింది. ఈరోజు జరిగే జాతీయ కార్యవర్గ సమావేశం పరిస్థితిని అంచనా వేసి సీజేపీ తదుపరి కార్యాచరణను నిర్ణయించనున్నట్లు తెలుస్తోంది.

# ప్రపంచ నౌకా నిర్మాణ కేంద్రంగా మారగల సత్తా భారత్‌కు ఉంది

: ప్రపంచ నౌకా నిర్మాణ కేంద్రంగా మారగల సత్తా భారత్?కు ఉందని రక్షణ మంత్రి రాజ్?నాథ్ సింగ్ తెలిపారు. నౌకా నిర్మాణ రంగంలో ఏర్పడిన అవకాశాలను భారత్ అందిపుచ్చుకోవాలని అన్నారు. బంగాల్?లోని కోల్‌కతా నుంచి గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ (జీఆర్?ఎస్?ఈ), యంత్ర ఇండియా లిమిటెడ్ విస్తరణకు సంబంధించిన రూ.3,500 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు ఆదివారం ఆయన వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు.ప్రపంచ నౌకా నిర్మాణ రంగంలో ప్రస్తుతం ఒక రకమైన ఖాళీ ఏర్పడుతోందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈ అవకాశాన్ని భారత్ ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భారత్ ప్రపంచ షిప్‌బిల్డింగ్ హబ్‌గా మారగలదని అన్నారు. రక్షణ రంగంలో స్వావలంబన సాధించాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి ఈ ప్రాజెక్టులు దోహదం చేస్తాయని చెప్పారు. దేశీయంగా యుద్ధ నౌకల తయారీ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు విదేశాలపై ఆధారపడటాన్ని మరింత తగ్గించేందుకు ఇవి ఉపయోగపడతాయని వివరించారు.పరిశ్రమలకు కొత్త ఊపుబంగాల్‌లో పారిశ్రామిక రంగంలో కొత్త మార్పు కనిపిస్తోందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. గతంలో రాష్ట్రం నుంచి పరిశ్రమల మూసివేతలు, లాకౌట్ల వార్తలు ఎక్కువగా వచ్చేవని, ఇప్పుడు కొత్త ప్రాజెక్టుల ప్రారంభ వార్తలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. కొత్త పెట్టుబడులతో పరిశ్రమలకు ఊతం లభించడంతో పాటు భారీగా ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని చెప్పారు. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ( రక్షణ ఉత్పత్తి రంగంలో భాగస్వాములు కావడానికి అవకాశాలు పెరుగుతాయని వివరించారు.'స్వావలంబనకు ఇవి కీలక అడుగులుదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలన్న



లక్ష్యంలో రక్షణ రంగానికి కీలక స్థానం ఉందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఎర్రకోట నుంచి ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తావించిన సప్తధార అభివృద్ధి మార్గాల్లో రక్షణ రంగం కూడా ఒకటని గుర్తుచేశారు. దేశ రక్షణ అవసరాలను సాధ్యమైనంత వరకు దేశీయంగానే తీర్చాలన్న లక్ష్యంతో కేంద్రం ముందుకు సాగుతోందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ రంగ సంస్థల మౌలిక వసతులను బలోపేతం చేయడం కీలకమని పేర్కొన్నారు. ఈ పెట్టుబడులు కేవలం నేటి అవసరాల కోసం కాదని, భవిష్యత్తు కోసమని అన్నారు. సుమారు రూ.3,500 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశామని, భారత్ నిర్మాణంలో ఇవి కీలక అడుగులని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.800కు పైగా నౌకల నిర్మాణంజీఆర్?ఎస్?ఈ పనితీరును రక్షణ మంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. సంస్థ ఇప్పటివరకు 800కు పైగా నౌకలను నిర్మించిందని తెలిపారు. అధునాతన సముద్ర నౌకల తయారీలో దేశీయ సామర్థ్యాన్ని పెంచుతూ, విదేశీ వనరులపై ఆధారపడటాన్ని తగ్గించడంలో జీఆర్?ఎస్?ఈ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఇక్కడే ఏఎన్?ఎస్ ద్రోణగిరి వంటి యుద్ధ నౌకలు నిర్మించబడ్డాయని గుర్తుచేశారు. సవాళ్లను స్వీకరిస్తూ ముందుకు సాగుతున్న జీఆర్?ఎస్?ఈకి నవరత్న హోదా దక్కడం అభినందనీయమన్నారు. రక్షణ పరిశ్రమలో యంత్ర ఇండియా లిమిటెడ్ కూడా కీలక భాగస్వామిగా ఎదుగుతోందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. 2021 అక్టోబర్‌లో కార్యకలాపాలు ప్రారంభించినప్పటి నుంచి సంస్థ ఆర్థిక, నియంత్రణ పరంగా మంచి పనితీరును కొనసాగిస్తోందని పేర్కొన్నారు.ఈ ఐదు ప్రాజెక్టుల్లో మూడు జీఆర్?ఎస్?ఈకి సంబంధించినవి కాగా, మరో రెండు యంత్ర ఇండియా లిమిటెడ్‌కు చెందినవి. నౌకా నిర్మాణం, యుద్ధ నౌకల మరమ్మతులు, ఆధునికీకరణ వంటి కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు జీఆర్?ఎస్?ఈ చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో కోల్‌కతాలోని శ్యామ ప్రసాద్ ముఖర్జీ పోర్టుతో జీఆర్?ఎస్?ఈ రెండు చిన్న షిప్‌యార్డుల కోసం లీజు ఒప్పందాలు కుదుర్చుకుంది. హూగ్లీ నదికి ఇరువైపులా ఈ షిప్‌యార్డులు ఏర్పాటు కానున్నాయి. వీటితో పాటు రైచక్ ప్రాంతంలో నదీ తీరాన ఉన్న 32 ఎకరాల స్థలాన్ని కూడా జీఆర్?ఎస్?ఈ తన కార్యకలాపాల విస్తరణకు వినియోగించుకోనుంది. దీంతో యుద్ధ నౌకల నిర్మాణం, రీఫిట్ సామర్థ్యాలు మరింత పెరగనున్నాయి.

# 2035 నాటికి భారత సొంత అంతరిక్ష కేంద్రం ఏర్పాటు

అంతరిక్ష రంగంలో భారత్ మరో కీలక మైలురాయిని చేరుకునే దిశగా అడుగులు వేస్తోంది. 2035 నాటికి సొంత అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసే దిశగా భారత్? కృషి చేస్తునట్లు ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ తెలిపారు. ప్రతిపాదిత భారతీయ అంతరిక్ష కేంద్రంలోని తొలి మాడ్యూల్‌కు ఇప్పటికే ఆమోదం లభించిందని వెల్లడించారు. గగన్‌యాన్ మానవ సహిత అంతరిక్ష యాత్రతో పాటు స్పేస్ స్టేషన్ ఏర్పాటుపై కూడా ఇస్రో దృష్టి సారించిందని చెప్పారు.2035 నాటికి భారతీయ అంతరిక్ష కేంద్రంఅహ్మదాబాద్‌లో ఆదివారం నిర్వహించిన మూడో జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో వి.నారాయణన్ పాల్గొని ప్రసంగించారు. అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన పురోగతిని వివరించారు. 64 ఏళ్ల క్రితం ప్రారంభమైన భారత అంతరిక్ష కార్యక్రమం, ప్రస్తుతం అనేక రంగాల్లో ప్రజలకు నేరుగా ఉపయోగపడే స్థాయికి చేరుకుందని అన్నారు."ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అనేక కీలక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. గగన్‌యాన్ కార్యక్రమంపై పని చేస్తున్నాం. అలాగే మన సొంత అంతరిక్ష కేంద్రం అయిన భారతీయ అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసే దిశగా ముందుకు వెళ్తున్నాం. తొలి మాడ్యూల్‌కు ఇప్పటికే ఆమోదం లభించింది. 2035 నాటికి అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం."-




డాక్టర్ వి. నారాయణన్, ఇస్రో ఛైర్మన్50కిపైగా రంగాల్లో అంతరిక్ష సేవలుభారత్ అంతరిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన సమయంలో ప్రధానంగా ఉపగ్రహాలు, ప్రయోగ వాహనాల సామర్థ్యాలను అభివృద్ధి చేయడంపైనే దృష్టి పెట్టిందని ఇస్రో చీఫ్ తెలిపారు. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిందన్నారు. భూ పరిశీలన, రిమోట్ సెన్సింగ్, టెలికమ్యూనికేషన్లు, టెలివిజన్ ప్రసారాలు, టెలి-ఎడ్యుకేషన్, విపత్తుల ముందస్తు హెచ్చరికలు, నావిగేషన్, రక్షణ, భద్రత, రియల్‌టైమ్ పర్యవేక్షణ, ట్రాకింగ్ వంటి 50కిపైగా రంగాల్లో అంతరిక్ష ఆధారిత సేవలను భారత్ అందిస్తోందని చెప్పారు. అంతరిక్ష సాంకేతికత సామాన్యుల జీవితాల్లో నూ కీలకంగా మారిందని నారాయణన్ పేర్కొన్నారు.గగన్‌యాన్‌పై ప్రత్యేక దృష్టిభారతీయ అంతరిక్ష కేంద్రంతో పాటు గగన్‌యాన్ కార్యక్రమం కూడా దేశానికి అత్యంత ప్రతిష్ఠాత్మకమైనదని నారాయణన్ అన్నారు. మానవులను అంతరిక్షంలోకి పంపే ఈ కార్యక్రమం కోసం ఇస్రో పలు దశల్లో పరీక్షలు, సాంకేతిక అభివృద్ధి చేపడుతోంది. భవిష్యత్తులో భారత్ స్వతంత్రంగా మానవ అంతరిక్ష యాత్రలు చేపట్టే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడంలో గగన్‌యాన్ కీలక పాత్ర పోషించనుంది. దీనికి కొనసాగింపుగా భారతీయ అంతరిక్ష కేంద్రం ఏర్పాటు కానుంది.చంద్రయాన్-3 విజయంతో జాతీయ అంతరిక్ష దినోత్సవంమూడో జాతీయ అంతరిక్ష దినోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ కూడా పాల్గొన్నారు. చంద్రయాన్-3 విజయాన్ని ఆయన గుర్తుచేశారు. చంద్రయాన్-3 ల్యాండర్ 2023 ఆగస్టు 23న చంద్రుడి దక్షిణ ధ్రువ ప్రాంతానికి సమీపంలో విజయవంతంగా దిగింది. ఈ చారిత్రాత్మక విజయానికి గుర్తుగా ఏటా ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. చంద్రయాన్-3 ల్యాండర్ దిగిన ప్రదేశానికి "శివ శక్తి పాయింట్" అని పేరు పెట్టిన విషయాన్ని షెఖావత్ ప్రస్తావించారు. చంద్రుడి దక్షిణ ధ్రువ ప్రాంతానికి సమీపంలో సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన తొలి దేశంగా భారత్ నిలిచిందని తెలిపారు.ప్రైవేట్ రంగానికి అవకా శాలుభారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యం పెరగడం దేశానికి కొత్త అవకాశాలను తెరిచిందని కేంద్ర మంత్రి అన్నారు. అంతరిక్ష రంగంలో ప్రైవేటీకరణ, భాగస్వామ్యానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని చెప్పారు. ప్రైవేట్ కంపెనీల రాకతో ఉపగ్రహాల తయారీ, పేలోడ్ల అభివృద్ధి, ప్రయోగ వాహనాల తయారీ, అంతరిక్ష ఆధారిత అప్లికేషన్ల అభివృద్ధి వంటి రంగాల్లో వేగం పెరిగిందన్నారు. ఇస్రోపై పనిభారం తగ్గలేదని, అదే సమయంలో దాని సామర్థ్యం అనేక రెట్లు పెరిగిందని షెఖావత్ తెలిపారు. గతంతో పోలిస్తే అప్లికేషన్ల అభివృద్ధి, ఉపగ్రహాల తయారీ, పేలోడ్ల రూపకల్పన, ప్రయోగాలకు పట్టే సమయం గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు.

# ఇప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే మా దేశం ముక్కలవుతుంది: ఉక్రెయిన్ అధ్యక్షుడు



: ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికలు నిర్వహిస్తే తమ దేశం ముక్కలైపోతుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ హెచ్చరించారు. ఎన్నికలు నిర్వహించాలన్న మాజీ రక్షణ శాఖ మంత్రి సూచనను తోసిపుచ్చారు. 'ఈ యుద్ధ సమయంలో ఎన్నికలు నిర్వహించడం చాలా రిస్క్‌తో కూడుకున్న విషయం. ఈ పరిస్థితుల్లో ఎన్నికలంటే సునామీనే.. దేశం ముక్కలైపోతుంది. దేశాన్ని నాశనం చేయాలనుకుంటే ఎన్నికలకు వెళ్లొచ్చు' అని జెలెన్‌స్కీ హెచ్చరించారు. రష్యాతో యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం ఉక్రెయిన్‌లో మార్షల్ లా అమలవుతోంది. ఇందులో భాగంగా ఎన్నికల నిర్వహణను సస్పెండ్ చేశారు. ఈ నిర్ణయానికి ప్రజలు కూడా మద్దతు ఇస్తున్నారు.ఇటీవల రక్షణ మంత్రి మిఖైలో ఫెడరోవ్‌ను జెలెన్‌స్కీ తొలగించడం ఉక్రెయిన్‌లో కలకలానికి దారి తీసింది. వందల మంది సామాన్య ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసన తెలిపారు. ఈ క్రమంలో మాజీ మంత్రి ఫెడరోవ్ ఎవ్వరూ ఊహించని విధంగా ఎన్నికల అంశాన్ని తెరపైకి తెచ్చారు. అయితే, ఇందుకు కావాల్సిన ప్రణాళికను మాత్రం ఆయన వెల్లడించలేదు. ఈ వ్యాఖ్యలు ఆయన మద్దతు దారులకు కూడా రుచించలేదన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఆదివారం జరిగిన పత్రికా సమావేశంలో జెలెన్‌స్కీ ఫెడరోవ్‌పై విమర్శలు గుప్పించారు. 'ఆయన తప్పుడు మార్గంలో వెళుతున్నట్టు ఉంది. లేదా ఎవరైనా ఆయనను తప్పుదారి పట్టిస్తున్నారేమో' అని జెలెన్‌స్కీ అన్నారు.యుద్ధం విషయంలో మిలిటరీ అనుసరిస్తున్న వైఖరిని మాజీ మంత్రి ఫెడరోవ్ తప్పుబట్టడం తాజా వివాదానికి నాంది పలికింది. మొదట్లో సామాన్య ప్రజలు అనేక మంది ఫెడరోవ్‌కు మద్దతుగా నిలిచారు. జెలెన్‌స్కీ మాత్రం ఆర్మీని అవమానించవద్దని అన్నారు. అయితే, పెరగకూడదని నేను నమ్ముతాను' అని కూడా జెలెన్‌స్కీ అన్నారు. ఉక్రెయిన్ మిలి టరీ, నాయకత్వ తీరుతెన్నులను ఆధునికీకరించాలని ఫెడరోవ్ పట్టుబట్టారు. కానీ మిలిటరీ నాయత్వం ఈ సూచనను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ వివాదంతో చివరకు ఫెడరోవ్ తన పదవిని పోగొట్టుకోవాల్సి వచ్చింది.

# బద్రీనాథ్‌లో నారాయణుడిని లక్ష్మీదేవి ఎలా రక్షించింది? ఆరు నెలల పాటు వెలిగే అఖండ దీప రహస్యమిదే!




బద్రీనాథ్ ధామం భారత్‌లోని ఉత్తరాఖండ్ రాష్ట్రంలో అలకనంద నది ఒడ్డున గల అత్యంత ప్రసిద్ధ వైష్ణవ దివ్యక్షేత్రం. ఇది హిందువుల పవిత్రమైన చార్ ధామ్ యాత్రలో ఒకటిగాను, 108 శ్రీ వైష్ణవ దివ్య దేశాలలో ఒకటిగాను ప్రసిద్ధి చెందింది. ఇక్కడ శ్రీ మహావిష్ణువు బద్రీనాథుడుగా పూజలందుకుంటున్నాడు. ఈ పవిత్ర క్షేత్రంలో శ్రీ మహావిష్ణువు యోగనిద్రలోకి వెళ్లే తొలి ఏకాదశి పర్వదినాన్ని ఘనంగా జరుపుతారు. ఈ సందర్భంగా బద్రీనాథ్ క్షేత్ర విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.బదరి వృక్షంగా నారాయణుని రక్షించిన లక్ష్మీదేవిపవిత్ర హిమాలయ పర్వత సానువుల్లో కొలువై ఉన్న శ్రీ బద్రీనాథ్ ధామం సనాతన ధర్మంలోని అత్యంత పవిత్రమైన తీర్థ క్షేత్రాల్లో ఒకటిగా విరాజిల్లుతోంది. నరనారాయణులు తపస్సు చేసిన ఈ పవిత్ర క్షేత్రంలో నారాయణుడు ఇక్కడ అధిష్ఠాన దైవంగా భగవాన్ బద్రీ విశాల్ గా వెలసి ఉన్నాడు. బద్రీనాథ్?లో అతి శీతల వాతావరణంలో నారాయణుడు కఠోర తపస్సులో లీనమై ఉన్నప్పుడు, లక్ష్మీదేవి మంచు నుంచి రక్షించడానికి బదరి అంటే రేగు వృక్ష రూపాన్ని ధరించిందని పురాణాలు చెబుతున్నాయి. ఈ కారణంగానే ఈ ప్రదేశానికి బదరీనాథ్ అనే పేరు వచ్చింది. ఇక్కడ వెలసిన నారాయణుడు బద్రీ విశాల్ గా ప్రసిద్ధి చెందాడు.ఆలయ విశేషాలుబద్రీనాథ్ క్షేత్రంలో 8వ శతాబ్దంలో ఆది శంకరాచార్యులు ప్రతిష్ఠించారు. ఇక్కడ కొలువై ఉన్న విగ్రహం సాలగ్రామంతో తయారు చేయబడి ఉంటుంది. ఈ నారాయణుని విగ్రహం పద్మాసన భంగిమలో, ధ్యాన ముద్రలో ఉంటుంది. ఈ నారాయణుడు పరమ శాంతికి, మోక్షమార్గాన్ని చూపిస్తాడని నమ్మకం.

మూడు తాళాలతో తెరచుకుని తలుపులుసాధారణంగా ఏ గుడి తలుపులైనా ఒక తాళపు చెవితో తెరుస్తారు. కానీ బద్రినాథ్ ఆలయ తలుపులు మాత్రం మూడు తాళాలు ఉంటేనే తెరుచుకుంటాయి. ఈ మూడు తాళాలు ముగ్గురు వేర్వేరు వ్యక్తుల దగ్గర ఉండడం విశేషం. వీటిలో ఒక తాళపు చెవి తెహ్రీ రాజ్ కుటుంబ పూజారి దగ్గర ఉంటుంది. మరో కీ బద్రినాథ్ ధామ్ మెహతార్ వద్ద ఉంటుంది. ఇంకో తాళపు చెవి హక్ భండారీ ప్రజల దగ్గర ఉంటుంది.బద్రీనాథ్ మహత్యం ఇదే!ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా బద్రీనాథ్ ఆలయం ఏడాదిలో ఆరు నెలలు అక్షయ తృతీయ నుంచి దీపావళి వరకు మాత్రమే తెరచి ఉంటుంది. దీపావళి రోజు ఆలయాన్ని మూసే ముందు శ్రీ మహా విష్ణువు విగ్రహానికి నెయ్యి పూస్తారు. అలాగే అఖండ దీపాన్ని నెయ్యితో వెలిగిస్తారు. ఆరు నెలల తర్వాత అక్షయ తృతీయ రోజు తలుపులు తెరచి చూస్తే స్వామికి అలంకరించిన నెయ్యి చెక్కు చెదరకుండా అలాగే ఉంటుంది. అదేవిధంగా అఖండ దీపం కూడా దేదీప్యమానంగా వెలుగుతూనే ఉంటుంది. ఇది బదరి నారాయణుని మహిమకు నిదర్శనం.దేవతలచే పూజలుబదరీనాథ్ ఆలయం మూసి ఉన్న ఆరు నెలల కాలం దేవతలు, సప్తర్షులు నారాయణుని పూజిస్తారంట! అందుకే ఆరు నెలల తర్వాత చూసినా నారాయణునికి అలంకరించిన పువ్వులు వాడిపోకుండా తాజాగా ఉండడం విశేషం. ఆలయ తలుపులు తెరచిన రోజును జ్యోతిదర్శనమని పిలుస్తారు. ఈ దర్శనం కోసం దేశం నలుమూలల నుంచి భక్తులు విశేషంగా తరలి వస్తారు. అంతేకాదు స్వామివారి విగ్రహానికి పూసిన నెయ్యి చెక్కు చెదరకుండా ఉండిపోతే దేశం సుభిక్షంగా ఉంటుందని నమ్ముతారు.తప్త కుండ్ఆలయానికి సమీపంలోనే వేడి నీటి బుగ్గ ఉంది. భక్తులు ఇందులో స్నానం చేసిన తర్వాతే ఆలయ దర్శనానికి వెళ్తారు. ఈ నీటిలో స్నానం చేయడం వల్ల చర్మ వ్యాధులు, ఇతర రుగ్మతలు తొలగుతాయని విశ్వాసం.బ్రహ్మ కపాలంబదరీనాథ్ ఆలయం సమీపంలో వెలసిన బ్రహ్మ కపాలం సాక్షాత్తు శివుని చేతి నుంచి ఊడి పడిన బ్రహ్మ కపాలమని స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. బద్రీనాథ్ వచ్చే భక్తులు ఇక్కడ తమ పూర్వీకుల ఆత్మలకు శాంతి కలగాలని ప్రత్యేక పూజలు, శ్రాద్ధ కర్మలు నిర్వహిస్తారు. సాధారణంగా ఇళ్లల్లో చేసే శ్రాద్ధ కర్మల కంటే, ఈ పవిత్రమైన ప్రదేశంలో పితృదేవతలకు తిల తర్పణం, పిండప్రదానాలు సమర్పించడం వల్ల పితృదేవతలకు ముక్తి లభిస్తుందని విశ్వాసం.యాత్రాఫలంఛార్‌థామ్ యాత్రలో బద్రినాథ్ థామ్ యాత్ర కూడా చాలా ముఖ్యమైనది. ఇది విష్ణు నివాసమే కాదు.. ఇక్కడ విష్ణువుతో పాటు లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందొచ్చు. గర్భాలయంలో పద్మాసనంలో ధ్యాన ముద్రలో వెలసి ఉన్న శ్రీహరిని దర్శిస్తే మనసులో ఏది కోరుకున్నా కచ్చితంగా నెరవేరుతుందని నమ్ముతారు. బద్రినాథ్ ఆలయాన్ని సందర్శించే భక్తులపై విష్ణువు, లక్ష్మీదేవి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని నమ్ముతారు. అంతేకాదు గర్భాలయంలో బదరీ నారాయణుని చెంతన కుబేరుడు కొలువై ఉంటాడు. ఇక్కడ ఎర్రటి పట్టు వస్త్రంలో రూపాయి నాణేలు ఉంచి కుబేరుని చెంత ఉంచి పూజించి ఇంటికి తెచ్చుకుంటారు. ఇలా చేయడం వలన జన్మజన్మల దారిద్ర్యం తొలగి అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని సాక్షాత్తు నారాయణుడే వరమిచ్చాడు.

పూజోత్సవాలుబద్రీనాథ్ ఆలయంలో రోజూ నాలుగు కాలాల్లో అర్చనలు, హారతులు జరుగుతాయి. తొలి ఏకాదశి, కృష్ణాష్టమి వంటి పర్వదినాలు ఇక్కడ ఘనంగా నిర్వహిస్తారు.జీవితంలో ఒక్కసారైనా తప్పకుండా దర్శించాల్సిన దివ్యధామం బదరీనాథ్! మనం కూడా బదరీనాథ్ క్షేత్రాన్ని

# వామాచారం, దక్షిణాచారం'తో పరమేశ్వరుడు ప్రసన్నం! - ఈ రెండింటిలో ఏది విశేషమైనది?



వామాచారం, దక్షిణాచారం పరమేశ్వరుడిని ప్రసన్నం చేసుకునే మార్గాలు. ఈ రెండు ప్రక్రియల మధ్య ఉన్న తేడా ఏమిటి? వీటిలో ఏది విశేషమైనది? ఈ అంశంపై ఆధ్యాత్మిక ప్రవచనకర్త 'తాడేపల్లి పతంజలి' పలు విషయాలు వెల్లడించారు. ఆ వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.

వామాచారం, దక్షిణాచారం అంటే చాలా మందికి తెలిసి ఉండకపోవచ్చు. అయితే, మామూలు పరిభాషలో చెప్పాలంటే దక్షిణ అంటే "కుడి వైపు", వామ అంటే "ఎడమ వైపు" అని అర్థం. ఇందులో వామాచారం ఈకాలంలో చేయడం చాలా కష్టం. దక్షిణాచారం ఇది అందరూ చేయవచ్చు. ఇవన్నీ శివుడి ఆచారాలే. పరమేశ్వరుడికి వామ ఎడమ పక్కన ఉంటుంది. అర్ధనారీశ్వర స్వరూపం కదా అమ్మవారు కాబట్టి అమ్మవారిని ప్రసన్నం చేసుకోవడానికి చేసేటువంటి ఆచారం "వామాచారం". ఇవతల పక్క కుడి వైపు ఉండేటువంటి వాడు శివుడు. ఆయన శివం కరోతి. శివం అంటే శుభం. శుభాన్ని అనుగ్రహించేటువంటివాడు కాబట్టి 'దక్షిణాచారం' అంటారు. అంటే దక్షిణం వైపు ఉన్నటువంటి, కుడివైపున ఉన్నటువంటి శివుడికి చేసేటువంటి పూజ ఏదైతే ఉన్నదో అది దక్షిణాచారం అని చెబుతున్నారు ఆధ్యాత్మికవేత్త పతంజలి.ఈ రెండింటిలో ఏది విశేషమైనదంటే?వామాచారం, దక్షిణాచారం ఈ రెండింటిలో ఏది విశేషమైనది అంటే రెండు గొప్పవే అంటున్నారు ఆధ్యాత్మికవేత్త తాడేపల్లి పతంజలి. కానీ, రెండింటిలోనూ అందరూ ఈరోజు చేయవలసినటువంటి పని దక్షిణాచారం. వామాచారం విషయానికొస్తే అది 'తాంత్రిక పద్ధతి'. కుముద చింతామణి ఇలాంటి తాంత్రిక గ్రంథాలు కొన్ని ఉన్నాయి.

అమ్మవారి లలితా సహస్రనామాల్లో కూడా అమ్మవారు వామాచార పారాయణ కూడా ఉంది. కాబట్టి వామాచారం కూడా చేస్తుంటారు. కానీ, కత్తి మీద నడక లాంటిది వామాచారం. అంటే కత్తి మీద అంచుపై అడుగు గట్టిగా పడిందా కస్సుమని తెగిపోతుంది. అలాగని నడవకుండా ఉండాలా? లేదు నడవాలి అంటే చాలా జాగ్రత్తగా, నెమ్మదిగా నడవాలి. లేకపోతే కాలు దెబ్బ తింటుంది. ఆ రకంగానే ఈ వామాచారంలో ఉన్న పంచమకారాలు ఏవైతే ఉన్నాయో మద్యం, మాంసం, మత్స్యం, ముద్ర, మైథునము. అమ్మవారి ఆరాధన అర్ధరాత్రి అమవాస్య పూట చేస్తూ ఉంటారు. ఈ రకంగా వామాచారం అనేది తాంత్రిక పద్ధతిలో ఉంటుంది. కాబట్టి , దీన్ని అందరూ చేయలేరని చెబుతున్నారు తాడేపల్లి పతంజలి. సమయాచారం అని చెప్పి రెండిట్లో మధ్యలో ఒక మధ్యే మార్గం కింద పెట్టారు. వామాచారానికి, దక్షిణాచారానికి మధ్యలో శ్రీ విద్యా సంప్రదాయంలో 'సమయాచారం' అని చెప్పి ఒకటి ఉందంటున్నారు తాడేపల్లి పతంజలి.దేవతల చేతుల్లో "త్రిశూలం" ఎందుకు? - ఇది దేనికి సంకేతం?

సమయాచారం అంటే ఏమిటి?

'సమయాచారం' అంటే ఏమిటనగా ఒక శుద్ధోదకంలో అల్లం ముక్క వేశామనుకోండి అది మాంసం తోటి సమానం. ఆ రకంగా వామాచార పద్ధతి అనుసరించే వాళ్లు కొంతమంది దక్షిణాచారం పాటిస్తూ మళ్లీ వామాచారం పద్ధతి చేసేవాళ్లూ కొంతమంది ఉన్నారు. అసలు ఎందుకు ఇవన్నీ చక్కగా ఈ రెండింటిలో దక్షిణాచారం శుభ్రమైనటువంటిది. అది మనందరినీ అనుగ్రహిస్తుంది. అని పతంజలి పేర్కొన్నారు.

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆదవిద్యా సంప్రదాయంలో 'సమయాచారం' అని చెప్పి ఒకటి ఉందంటున్నారు తాడేపల్లి పతంజలి.దేవతల చేతుల్లో "త్రిశూలం" ఎందుకు? - ఇది దేనికి సంకేతం?

సమయాచారం అంటే ఏమిటి?

'సమయాచారం' అంటే ఏమిటనగా ఒక శుద్ధోదకంలో అల్లం ముక్క వేశామనుకోండి అది మాంసం తోటి సమానం. ఆ రకంగా వామాచార పద్ధతి అనుసరించే వాళ్లు కొంతమంది దక్షిణాచారం పాటిస్తూ మళ్లీ వామాచారం పద్ధతి చేసేవాళ్లూ కొంతమంది ఉన్నారు. అసలు ఎందుకు ఇవన్నీ చక్కగా ఈ ఁనిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసిం చాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# శ్రావణ పుత్రదా ఏకాదశి విశిష్టత- సంతానంలేని వారు ఈ వ్రతం చేస్తే శుభ ఫలితాలు?

: శ్రావణ మాసంలో శివుడు, శ్రీమహావిష్ణువు పూజలకు విశేష ప్రాముఖ్యత ఉంది. ఈ పవిత్ర మాసంలో వచ్చే అన్ని తిథులు విశేషమైనవే అయినప్పటికీ ముఖ్యంగా ఏకాదశి మహాత్యం మరింత ప్రత్యేకమైనది. ఒక సంవత్సరంలో వచ్చే అన్ని ఏకాదశులు విశిష్టమైనవే! ఒక్కో ఏకాదశికి ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. ఈ సందర్భంగా శ్రావణ మాసంలో వచ్చే పుత్రదా ఏకాదశి ఎప్పుడు? ఈ ఏకాదశి విశిష్టతను గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

పుత్రదా ఏకాదశి ఎప్పుడు?

శ్రావణ మాసంలో శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశిని పుత్రదా ఏకాదశి అంటారు. తెలుగు పంచాంగం ప్రకారం ఈ ఏడాది ఆగస్టు 23, ఆదివారం ఏకాదశి తిథి పూర్తిగా ఉంది కాబట్టి ఈ రోజునే పుత్రదా ఏకాదశిగా జరుపుకోవాలని పంచాంగ కర్తలు సూచిస్తున్నారు. ఈ సందర్భంగా పుత్రదా ఏకాదశి విశిష్టత గురించి తెలుసుకుందాం.పుత్రదా ఏకాదశి విశిష్టత"అపుత్రస్య గతిర్నాస్తి" అని హిందూ ధర్మ శాస్త్రాలు చెబుతున్నాయి. ఎంతమంది సంతానం ఉన్నప్పటికీ పున్నామ నరకం నుంచి తప్పించే పుత్రుడు లేకపోవడంతో సద్గతులు లభించవని పెద్దలు చెబుతారు. అందుకే పుత్ర సంతానం కోసం పరితపిస్తుంటారు. ఈ క్రమంలో పుత్ర సంతాన భాగ్యం కలిగించే వ్రతం ఒకటి ఉంది. అదే పుత్రదా ఏకాదశి వ్రతం. శ్రావణ మాసంలో శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశి రోజు ఆచరించే ఈ వ్రతం వలన పుత్ర సంతాన భాగ్యం కలుగుతుందని, ఇప్పటికే పుత్రులు ఉన్నవారికి ఆ సంతానానికి మంచి యోగక్షేమాలు కలుగుతాయని విశ్వాసం.

పుత్రదా ఏకాదశి పేరు ఇందుకే!

భవిష్య పురాణంలో పుత్రదా ఏకాదశికి ఉన్న విశిష్టత గురించిన ప్రస్తావన ఉంది. శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుద్ధ ఏకాదశికి పుత్రదా ఏకాదశి అని పేరు. సంతానం లేని దంపతులు, కొత్తగా వివాహమైన దంపతులు ఈ ఏకాదశిని భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారు. సంతానం కోరే దంపతులు ఈ ఏకాదశి వ్రతాన్ని నియమనిష్టలతో ఆచరిస్తే శ్రీమహావిష్ణువు అనుగ్రహంతో యోగ్యమైన సంతానం కలుగుతుందని పండితులు చెబుతున్నారు. అయితే సంతానం కలగాలని కోరుకునే వారు మాత్రమే కాకుండా సంతానం ఉన్న వాళ్లు కూడా తమ బిడ్డలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, దీర్ఘాయుష్షుతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని కోరుకునే వారు కూడా ఈ పుత్రదా ఏకాదశి వ్రతాన్ని ఆచరిస్తే మంచి ఫలితాలు ఉంటాయి. పుత్రుల





కోసం ఆచరించే వ్రతం కాబట్టి ఈ ఏకాదశికి పుత్రదా ఏకాదశి అనే పేరు వచ్చింది.

పుత్రదా ఏకాదశి పూజపుత్రదా ఏకాదశి రోజు నదీ స్నానం చేసి, శ్రీలక్ష్మీ నారాయణుల సమక్షంలో నేతి దీపాలు వెలిగించి, ఉపవాస జాగారాలతో నారాయణుని అర్చించాలి. తులసి దళాలతో పూజించాలి. పవిత్రమైన మనసుతో విష్ణు నామ సంకీర్తనలు చేయాలి. తులసి కోట వద్ద దీపం వెలిగించాలి. పుత్రదా ఏకాదశి వ్రతకథను చదువుకోవాలి. మరుసటి రోజు శాస్త్ర సమ్మతమైన విధివిధానాలతో ద్వాదశి పారణ చేసి ఉపవాసాన్ని విరమించాలి. ఈ విధంగా ఎవరైతే శ్రీహరిని పూజిస్తారో వారికి శ్రీ మహావిష్ణువు అనుగ్రహంతో పుత్ర సంతాన భాగ్యం కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి.పుత్రదా ఏకాదశి వ్రతకథ

పూర్వం భద్రావతి రాజ్యాన్ని పరిపాలించే రాజుకు పూర్వజన్మ కర్మల వల్ల సంతానం కలగలేదు. రాజ్యమంతా సుఖసంతోషాలతో, సిరిసంపదలతో తులతూగుతుండేది. కానీ ఆ రాజు దంపతులకు సంతానం లేదనే బాధ ఉండేది. పుత్రులు లేకపోతే సద్గతులు ఉండవనే చింత ఆ దంపతులను బాధిస్తూ ఉండేది. అప్పుడు రాజు మంత్రులను సంప్రదించగా మంత్రులందరూ కలిసి ధర్మాత్ముడైన లోమశ మహర్షిని ఆశ్రయించారు. అప్పుడు లోమశ మహర్షి తన దివ్యదృష్టితో చూసి మంత్రులతో 'మీ రాజు పూర్వజన్మలో మండువేసవిలో నీళ్లు తాగుతున్న ఒక గోవు, దూడను అడ్డుకున్న పాపానికి ఈ జన్మలో సంతానం కలగలేదని వివరించాడు. అప్పుడు మంత్రులు ఇందుకు తరుణోపాయం చెప్పమని ప్రార్ధించారు.

మహర్షి చెప్పిన పరిష్కారంఅంతట లోమశ మహర్షి మంత్రులతో "శ్రావణ మాసంలో శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశి రోజున మీ రాజ దంపతులు, ప్రజలు అందరూ ఉపవాసం ఉండి పుత్రదా ఏకాదశి వ్రతం ఆచరించి, ఆ వ్రత ఫలాన్ని రాజుకు దానం చేస్తే రాజ దంపతులకు సంతానం కలుగుతుంది" అని చెబుతాడపుత్రదా ఏకాదశి వ్రతాన్ని ఆచరించిన రాజదంపతులు, ప్రజలుమహర్షి చెప్పిన విధంగా రాజ దంపతులు, ప్రజలు కలిసి రాజుకు సంతానం కలగాలని ఏకాదశి వ్రతాన్ని నియమనిష్టలతో, భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారు. ఆ వ్రత ప్రభావం వల్ల రాణి గర్భం దాల్చి, 9 నెలల తర్వాత పండంటి పుత్రునికి జన్మనిస్తుంది. ఈ పుత్రదా ఏకాదశి విన్న వారికి, వ్రతం ఆచరించిన వారికి కూడా తప్పకుండా సంతాన ప్రాప్తి కలుగుతుందని విశ్వాసం. అందుకే ఈ ఏకాదశికి పుత్రదా ఏకాదశి అని పేరు వచ్చింది. ఈ వ్రతం ఆచాపానికి ఈ జన్మలో సంతానం కలగలేదని వివరించాడు. అప్పుడు మంత్రులు ఇందుకు తరుణోపాయం చెప్పమని ప్రార్థించారు.

మహర్షి చెప్పిన పరిష్కారంఅంతట లోమశ మహర్షి మంత్రులతో "శ్రావణ మాసంలో శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశి రోజున మీ రాజ రించడం వల్ల సంతాన భాగ్యంతో పాటు పూర్వజన్మ పాపాలు తొలగిపోతాయని, మోక్షం లభిస్తుందని చెబుతారు. ఇంతటి మహిమాన్వితమైన పుత్రదా ఏకాదశి వ్రతాన్ని మనం కూడా ఆచరించి సంతాన సౌభాగ్యాలు పొందుదాం.జై శ్రీమన్నారాయణ!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# ఒత్తిడి వల్ల శరీరం విశ్రాంతి కోల్పోతుందా? - నాడీ వ్యవస్థను ప్రశాంతపరిచే మార్గాలు ఇవేనట!



ఒత్తిడి తీవ్రమైతే నాడీ వ్యవస్థ అతిగా స్పందిస్తుంది. దీంతో మనసు ఉద్రిక్తంగా మారుతుంది. శరీరం విశ్రాంతిని కోల్పోతుంది. ఈ క్రమంలో నాడుల స్పందనను నెమ్మదింపజేయడానికి ఎన్నో పరిష్కారాలు ఉన్నాయంటున్నారు నిపుణులు.

ఆలోచనల నుంచి వర్తమానంలోకి : ఒత్తిడి, ఆందోళన తరచూ శరీరంలో మొదలవుతుంది కానీ, మనసులో కాదు. ఇది నాడీ వ్యవస్థను శాంతపరచడం ద్వారా జరుగుతుంది. కాబట్టి, మన ఆలోచనల్ని దానిపై మళ్లించడం, శ్వాసను గమనించాలి. అలాగే, నేలపై మన పాదాలను అనుభూతి చెందడం, చుట్టూ ఉన్న పరిసరాలపై శ్రద్ధ పెట్టాలి. ఇది మిమ్మల్ని ఆలోచనల నుంచి బయటకు తీసుకువచ్చి, వర్తమానంలోకి తీసుకురావడానికి సహాయపడుతాయని నిపుణులు చెబుతున్నారు. తద్వారా, ఒత్తిడి తగ్గుతుందంటున్నారు.మానసిక స్థితిని అర్థం చేసుకోవడం : నాడీ వ్యవస్థ ఎప్పుడు ఉత్తేజితమవుతుందో మొట్టమొదట గుర్తించాలి. 'ఇప్పుడు నా శరీరంలో ఏం జరుగుతోంది? నేను కోపంగా, అశాంతితో లేదా ఆందోళనగా ఉన్నానా? అని మనల్ని మనం ఆత్మావలోకనం చేసుకోవాలి. ఇలా చేస్తే ప్రతిచర్య, ప్రతిస్పందన మధ్య ఓ విరామాన్ని సృష్టించి ఒత్తిడిని దూరం చేస్తుందంటున్నారు నిపుణులు

"ప్రెగ్నెన్సీ"లో నిద్ర పట్టడం లేదా? - ఇలా చేస్తే మంచిదట!వేగాన్ని తగ్గించుకోవడం : ఒత్తిడి, ఆందోళన అత్యవసరాన్ని సృష్టిస్తాయి. ప్రతి పని ముఖ్యమైనదిగా అనిపిస్తుందట. మన నాడీ వ్యవస్థ వేగానికి ప్రతిస్పందిస్తుంది. కాబట్టి, కదలికలు, మాటలు, శ్వాసను నెమ్మదిగా చేయడం ద్వారా మనం సురక్షితంగా ఉన్నామని శరీరానికి సంకేతం పంపొచ్చని నిపుణులు సూచిస్తున్నారు.మనం తరచూ ఒత్తిడి, ఆందోళనకు గురైనట్లు లేదా విశ్రాంతి లేనట్లుగా కనిపిస్తే, ఈ స్థితిలో ఎక్కువ సేపు గడిపామని దానర్థం. ఇలాంటప్పుడు ఒత్తిడి, ఆందోళన ఎక్కడ మొదలైందో ఆలోచించాలి. నాడీవ్యవస్థ స్తంభించడానికి కారణాలను తెలుసుకోవాలి. నాడీవ్యవస్థను నియంత్రించుకోవాలి. అంటే, మన శరీరం ప్రశాంతంగా ఉండటానికి తగినంత సురక్షితంగా భావించేలా సహాయపడాలి. - ఒవెన్ ఓ కెన్, బ్రిటన్?కు చెందిన సుప్రసిద్ధ మనోవైద్య నిపుణుడు

అంతర్గత సంఘర్షణకు చెక్ : ఒత్తిడి భావనను ప్రతిఘఆలోచనల నుంచి వర్తమానంలోకి : ఒత్తిడి, టించడానికి బదులుగా దాన్ని అనుమతించాలట. మన భావాలతో పోరాడినప్పుడు మరో పొర ఉద్రిక్తతను జోడించినట్లు లెక్క. ఆందోళనకు అడ్డుపడకుండా ఉండే అది అంతర్గత సంఘర్షణను తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. నాడీ వ్యవస్థ కుదుటపడటానికి సహాయపడుతుందని అంటున్నారు.

బ్రేక్ తీసుకోవడం : ఒత్తిడి వలయంను ముందుగానే నిలువరించాలట. మనం తీసుకునే చిన్న బ్రేక్ కూడా ఈ వలయం తీవ్రం కాకుండా ఆపగలదు. ఈ క్రమంలో ఒత్తిడి సంకేతాలను ఎంత ముందుగా గమనిస్తే, స్పందన అంత సువుతుందని నిపుణులు సూచిస్తున్నారు.రోజువారీ అలవాట్లలో మార్పులు : రోజులో సురక్షితమైన క్షణాలను సృష్టించుకోండి. మన నాడీవ్యవస్థ నిరంతరం సంకేతాల కోసం వెతుకుతూ ఉంటుంది. ఏ విధమైన ఆటంకాలు లేకుండా కొన్ని నిమిషాలు నిశ్శబ్దంగా కూర్చోవడం, కొద్దిసేపు నడవడం, నిరంతర సమాచార ప్రసారానికి దూరంగా ఉండటం క్రమం తప్పకుండా చేసినప్పుడు, చిన్న విరామాలు కూడా ఆందోళన నుంచి ఉపశమనానికి తోడ్పడతాయని నిపుణులు సలహా ఇస్తున్నారు.

ఒత్తిడిలో ఓ సాధారణ ధోరణ ఏమిటంటే, మనం అనుకున్న రీతిలో దాన్ని పరిష్కరించాలనుకోవడం. కానీ ఇది తరచుగా మరింత ఒత్తిడిని సృష్టించగలదని నిపుణులు చెబుతున్నారు. ఆందోళన అనేది మానవ సహజమని, దాన్ని పూర్తిగా తొలగించాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు.

శరీరం సహజ ప్రతిస్పందన : ముప్పును పసిఆలోచనల నుంచి వర్తమానంలోకి : ఒత్తిడి, గట్టినపుడు శరీరం సహజంగానే పోరాటమైనా చేస్తుంది లేదా పలాయన మార్గాన్ని ఎంచుకుంటుంది. ఆ సమయంలో వేగవంతమైన శ్వాస, కండరాలు బిగువుగా మారడం, గుండె వేగంగా కొట్టుకోవడం, అప్రమత్తం కావడం లాంటివి ఉండొచ్చంటున్నారు నిపుణులు. ఇవన్నీ మనల్ని మనం రక్షించుకోవడానికి ఉద్దేశించినవట. కానీ, మన నాడీ వ్యవస్థ వాస్తవ ప్రమాదానికి, ఆందోళనకరమైన ఆలోచనలకు మధ్య తేడాను ఎల్లప్పుడూ గుర్తించదు. కాబట్టి, రోజువారీ ఒత్తిడి కూడా పోరాటం లేదా పలాయనం ప్రతిస్పందనను ప్రేరేపించొచ్చుట. మనం పోరాటం లేదా పలాయన స్థితిలో చిక్కుకుపోయినట్లు భావిస్తే, దాని నుంచి బలవంతంగా బయటకు రావడం లక్ష్యం కాకూడదని నిపుణులు చెబుతున్నారు. దానికి బదులుగా, శరీరానికి సున్నితంగా భద్రతా సంకేతాలు ఇవ్వడంపై దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# సూపర్ స్మార్ట్ సిటీగా నల్గొండ

- మౌలిక వసతుల అభివృద్ధికి భారీ ప్రణాళికలు 24 గంటల తాగునీటి సరఫరాకు చర్యలు
- ఎస్ఎల్‌బీసీ పనుల వేగవంతంపై దృష్టి
- నగరాభివృద్ధికి వేల కోట్ల పెట్టుబడులు: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్గొండ, ఆగస్టు 23 :** నల్గొండను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి కోసం భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులను అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం నల్గొండ క్లబ్‌లో రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన అదనపు గదులు, సమావేశ మందిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నల్గొండ పట్టణ ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించేందుకు రూ.125 కోట్ల అంచనా వ్యయంతో ప్రత్యేక పనులు చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. వచ్చే ఆరు నెలల్లో ఈ పనులను పూర్తి చేసి పట్టణానికి 24 గంటల తాగునీటి సరఫరా అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గం పూర్తి చేయడం ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యాల్లో ఒకటని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు అవసరమైన నిధులను సమీకరించి, సాగునీటి శాఖ సహకారంతో పనులను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. 2028 ఆగస్టు నాటికి ఎస్-ఎల్‌బీసీ పనులను పూర్తిచేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రాజెక్టు వ్యయం రూ.2,000 కోట్ల నుంచి రూ.5,000 కోట్లకు పెరిగినప్పటికీ పనుల్లో గణనీయమైన పురోగతి సాధించామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో సాగునీటి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని నీటి వనరుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.

నల్గొండ పట్టణ అభివృద్ధిలో భాగంగా రూ.900 కోట్ల వ్యయంతో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం కొనసాగుతోందని మంత్రి పేర్కొన్నారు. ట్రాఫిక్ రద్దీ తగ్గించడంతో పాటు నగరాన్ని ఆధునికంగా తీర్చిదిద్దేందుకు రహదారి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ప్రస్తుతం దాదాపు రూ.1,400 కోట్ల విలువైన అభివృద్ధి పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని వివరించారు. అదనంగా రూ.300 కోట్ల వ్యయంతో భూగర్భ మురుగునీటి వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డబుల్ రోడ్ల నిర్మాణం చేపట్టి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారు. సమగ్ర ప్రణాళికతో నల్గొండను ఆధునిక, సుందర, సౌకర్యవంతమైన నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.

# అనాథలైన చిన్నారులకు దాతల చేయూత

- రూ.55,049 ఆర్థిక సాయం.. 50 కిలోల బియ్యం అందజేత
- హాసిని పేరిట పోస్టాఫీసులో రూ.50 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్
- వాట్సాప్ ద్వారా సాయం సమీకరించిన పులి రాజశేఖర్‌కు అభినందనలు



**సంగెం, ఆగస్టు 23 :** తల్లిదండ్రులను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న ఇద్దరు చిన్నారులకు దాతలు అండగా నిలిచారు. సంగెం ప్రాంతానికి చెందిన కత్తి అనూష ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. అంతకుముందే ఆమె భర్త కూడా మృతి చెందడంతో వారి పిల్లలు హాసిని, శివసాయి తల్లిదండ్రుల ప్రేమకు దూరమయ్యారు.వారి పరిస్థితిని చూసి చలించిన సామాజిక సేవకుడు పులి రాజశేఖర్ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలని వాట్సాప్, స్టేటస్ ద్వారా దాతలకు విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన పలువురు 'మేము సైతం' అంటూ చేయూతనందించారు. మొత్తం రూ. 55,049 తో పాటు 50కిలోల బియ్యం సమకూరింది.

సేకరించిన మొత్తంలో రూ. 50 వేలను హాసిని పేరిట సంగెం పోస్టాఫిసులో ఫిక్స్ డిపాజిట్ చేశారు. మిగిలిన రూ. 5,049 ను హాసిని, శివాసాయి కి అందజేశారు. చిన్నారుల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా చొరవ చూపిన పులి రాజశేఖర్‌ను పలువురు అభినందించారు.

కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పేర్ల లలిత రమేష్, ఉప సర్పంచ్ ఆగపాటి రాజు, సొసైటీ మాజీ ఛైర్మన్ కోడూరు సదయ్య, సొసైటీ డైరెక్టర్ పులి వీరస్వామి, కత్తెరపల్లి సాగర్, మెట్టిపల్లి సునీల్, కోదూరి సంపత్, రఘు, రాయపురం అనిల్, ఎడ్ల వినోద్, ఆగపాటి రామకృష్ణ, నాలం సూరయ్య, పులి వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నుంచి కోలుకున్న తరువాత కనిపించే సమస్యలు ఇవే.. నిపుణులు ఏం చెబుతున్నారంటే..?

హెచ్1ఎన్1 వంటి ఫ్లూ నుంచి కోలుకున్న తర్వాత జ్వరం, దగ్గు, ఒంటి నొప్పులు తగ్గిపోయినా కొందరిలో అలసట, ఏకాగ్రత లోపం, విషయాలను గుర్తు చేసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు కొంతకాలం కొనసాగుతాయి. దీనినే సాధారణంగా బ్రెయిన్ ఫాగ్ గా పేర్కొంటారు. ఆలోచన నెమ్మదించడం, సమాచారాన్ని అర్థం చేసుకోవడానికి ఎక్కువ సమయం పట్టడం, ఏకాగ్రత నిలబెట్టుకోలేకపోవడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. ఈ సమస్య సాధారణంగా తాత్కాలికమేనని, శరీరం పూర్తిగా కోలుకున్న కొద్దీ తగ్గే అవకాశం ఉందని నిపుణుల అభిప్రాయం. హెచ్1ఎన్1 ఇన్ఫెక్షన్ సమయంలో వైరస్‌తో పోరాడేందుకు శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ చురుకుగా పనిచేస్తుంది. ఈ ప్రక్రియలో విడుదలయ్యే ఇన్‌ఫ్లమేటరీ రసాయనాలు కొంతకాలం మెదడు సాధారణ పనితీరుపై ప్రభావం చూపిస్తాయి. దీంతో ఇన్ఫెక్షన్ తగ్గిపోయిన తర్వాత కూడా అలసట, ఆలోచన నెమ్మదించడం, ఏకాగ్రత తగ్గడం లేదా విషయాలను గుర్తు చేసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. తీవ్రమైన హెచ్1ఎన్1 ఇన్ఫెక్షన్‌లో శరీరంలో ఎక్కువ వాపు, ఆక్సిజన్ స్థాయిలు తగ్గడం లేదా ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితి ఏర్పడితే ఈ సమస్యలు మరింత స్పష్టంగా కనిపించే అవకాశం ఉంటుంది.కారణాలేంటి..అయితే బ్రెయిన్ ఫాగ్‌కు ఇన్ఫ్లమేషన్ ఒక్కటే కారణం కాదు. అనారోగ్య సమయంలో సరిగ్గా నిద్రపట్టకపోవడం కూడా ఏకాగ్రత, జ్ఞాపకశక్తిపై ప్రభావం చూపుతుంది. జ్వరం, నిరంతర దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, రోజువారీ జీవనశైలిలో మార్పుల కారణంగా ప్రశాంతమైన నిద్రకు అంతరాయం కలుగుతుంది. ఇన్ఫెక్షన్ తగ్గిన తర్వాత కూడా శరీరం కోల్పోయిన శక్తిని తిరిగి పొందేందుకు కొంత సమయం పడుతుంది. ఈ సమయంలో కొనసాగే అలసట వల్ల మానసికంగా ఎక్కువ శ్రమ అవసరమయ్యే పనులు చేయడం కష్టంగా అనిపిస్తాయి.



అనారోగ్య సమయంలో తగినంత నీరు తాగకపోవడం కూడా ఈ సమస్యను పెంచుతుంది. జ్వరం, చెమటలు పట్టడం, ఆకలి తగ్గడం, కొందరిలో వాంతులు వంటి కారణాలతో శరీరంలో నీరు తగ్గిపోయే అవకాశం ఉంటుంది. డీహైడ్రేషన్ వల్ల బలహీనత, అలసట, ఏకాగ్రత లోపం మరింత ఎక్కువ అవుతుంది. అందుకే ఫ్లూ నుంచి కోలుకునే సమయంలో తగినంత ద్రవాలు తీసుకోవడం ముఖ్యం. అదేవిధంగా అనారోగ్య సమయంలో సరైన పోషకాహారం తీసుకోకపోయినా శరీరానికి అవసరమైన శక్తి అందదు. ఫలితంగా సాధారణ శారీరక, మానసిక పనితీరుకు తిరిగి రావడానికి ఎక్కువ సమయం పడుతుంది. కాబట్టి కోలుకునే సమయంలో సమతుల్య ఆహారం తీసుకోవడం కూడా ముఖ్యం. అనారోగ్య సమయంలో ఉపయోగించే కొన్ని మందులు కూడా తాత్కాలికంగా నిద్రమత్తును కలిగిస్తాయి. దీంతో వ్యక్తికి మానసికంగా నెమ్మదిగా ఉన్నట్లు లేదా ఏకాగ్రత తగ్గినట్లు అనిపిస్తుంది.

మెదడు నష్టం జరిగినట్లా..ఫ్లూ తర్వాత బ్రెయిన్ ఫాగ్ కనిపించిందంటే తప్పనిసరిగా మెదడుకు శాశ్వత నష్టం జరిగిందని అర్థం కాదు. చాలా మందిలో శరీరం ఇన్ఫెక్షన్ నుంచి పూర్తిగా కోలుకున్న కొద్దీ జ్ఞాపకశక్తి, ఏకాగ్రతకు సంబంధించిన సమస్యలు క్రమంగా తగ్గుతాయి. ముఖ్యంగా పోస్ట్-వైరల్ అలసటతోపాటు కనిపించే తాత్కాలిక మానసిక మందగింపు సాధారణంగా నాడీ వ్యవస్థకు శాశ్వత నష్టం జరిగిందని సూచించదు. కోలుకునే సమయంలో తగినంత నిద్ర, నీరు, సమతుల్య ఆహారం తీసుకోవడం, శారీరక కార్యకలాపాలను క్రమంగా పెంచుకోవడం ఉపయోగపడతాయి. అలసట కొనసాగుతున్నప్పుడు ఎక్కువ శారీరక లేదా మానసిక శ్రమ చేయకుండా మధ్యలో చిన్న విరామాలు తీసుకోవడం, ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడానికి ప్రయత్నించడం కూడా సహాయపడతయి. అయితే బ్రెయిన్ ఫాగ్ లక్షణాలు ఎక్కువకాలం కొనసాగినా లేదా క్రమంగా తీవ్రమవుతున్నా వాటిని కేవలం ఫ్లూ తర్వాత వచ్చే అలసటగా భావించకూడదు. అరుదైన సందర్భాల్లో ఇన్‌ఫ్లుయెంజాతో తీవ్రమైన నాడీ సంబంధిత సమస్యలు కూడా వస్తాయి.వైద్య సహాయం ఎప్పుడు అవసరం..గందరగోళం, మాట్లాడటంలో ఇబ్బంది, తీవ్రమైన తలనొప్పి, మూర్ఛలు, స్పృహ కోల్పోవడం, అసాధారణ ప్రవర్తన, చేతి లేదా కాలు బలహీనపడటం, స్పృహలో గణనీయమైన మార్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి. బ్రెయిన్ ఫాగ్ ఎంతకాలం ఉంటుందో అందరికీ ఒకే విధంగా ఉండదు. కొందరిలో కొన్ని రోజుల్లోనే జ్ఞాపకశక్తి, ఏకాగ్రత సాధారణ స్థితికి వస్తాయి. మరికొందరిలో, ముఖ్యంగా తీవ్రమైన ఇన్ఫెక్షన్ వచ్చినప్పుడు, అలసట, మానసిక మందగింపు కొన్ని వారాల పాటు కొనసాగుతాయి. జ్ఞాపకశక్తి లేదా ఏకాగ్రత సమస్యలు కొన్ని వారాలపాటు తగ్గకుండా కొనసాగితే, రోజువారీ పనులు లేదా ఉద్యోగంపై ప్రభావం చూపితే, లేదా క్రమంగా మరింత తీవ్రమవుతుంటే వైద్యులను సంప్రదించడం అవసరం. పరీక్షల ద్వారా ఇది సాధారణ కోలుకునే ప్రక్రియలో భాగమా, లేక మరేదైనా కారణం ఉందా అనేది తెలుసుకోవడం ముఖ్యం.

# పొట్టలో గ్యాస్ చిక్కుకుపోవడం వల్ల గుండెల్లో నొప్పిలా అనిపిస్తోందా?

కడుపులో గ్యాస్ చిక్కుకుపోవడం వల్ల చాలా ఇబ్బందిగా ఉంటుంది. చాలా మందికి గుండెల్లో నొప్పిలా అనిపిస్తుంది. గ్యాస్ పేగు గోడలను సాగదీయడం వల్ల పొట్టలో పదునైన నొప్పి, మెలిపెట్టినట్లు లేదా గుచ్చినట్లు అనిపిస్తుంది. అసలు గ్యాస్ కడుపులో ఎందుకు చిక్కుకుపోతుంది, డాక్టర్‌ని ఎప్పుడు కలవాలి అన్న పూర్తి వివరాల్ని తెలుసుకుందాం.

ఈ రోజుల్లో చాలా మంది జీర్ణ సమస్యలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా గ్యాస్ ట్రబుల్ సమస్యతో సఫర్ అవుతున్నారు. సాధారణంగా జీర్ణక్రియలో భాగంగా మన శరీరంలో గ్యాస్ ఏర్పడుతుంది. ఇది తేన్పుల ద్వారా పైకి లేదా అపానవాయువు ద్వారా కిందకు బయటకు వెళ్లిపోతుంది. కానీ కొన్నిసార్లు ఈ గ్యాస్ పేగుల మలుపుల వద్ద లేదా పొట్టలో ఇరుక్కుపోయి బయటకు రాలేకపోతుంది. దాన్నే "ట్రాప్డ్ గ్యాస్" అంటారు. కడుపు లేదా పేగుల్లో గ్యాస్ పేరుకుపోయినప్పుడు, అది జీర్ణవ్యవస్థ గోడలను సాగదీస్తుంది పేగుల్లో ఉండే సున్నితమైన నరాల మీద ఈ ఒత్తిడి పడటం వల్ల తీవ్రమైన, మెలిపెట్టినట్లు లేదా గుచ్చినట్లు ఉండే నొప్పి వస్తుంది. కొన్నిసార్లు ఈ నొప్పి ఛాతీ, వీపు లేదా పక్కటెముకల భాగంలో కూడా ఉన్నట్లు అనిపిస్తుంది. అసలు గ్యాస్ ఎందుకు పేరుకుపోతుంది, గ్యాస్ చిక్కుకుపోయినప్పుడు నొప్పి ఎందుకు వస్తుంది? ఇలా పూర్తి వివరాల్ని డాక్టర్ అనుపమ ఎన్.కె (సీనియర్ కన్సల్టెంట్ - మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, ఆస్టర్ హాస్పిటల్, బెంగళూరు) అందించారు.మన పేగులు సాగదీతకు చాలా సున్నితంగా ప్రతిస్పందిస్తాయి. పేగుల మలుపుల వద్ద గ్యాస్ చిక్కుకుపోయి ముందుకు సాగలేనప్పుడు తాత్కాలిక ఒత్తిడి, పొట్ట ఉబ్బరం తీవ్రమవుతాయి.దీనివల్ల తేన్పులు, అపానవాయువు (గ్యాస్ పోవడం), కడుపు నిండిన భావన లేదా కడుపులో గుడగుడ శబ్దాలు రావడం జరుగుతాయి. అంతేకాకుండా మలబద్ధకం, లాక్టోస్ ఇంటాలరెన్స్ (పాలు పడకపోవడం), ఐబీఎస్ (×దీూ - ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్) వంటి సమస్యలు ఉన్నవారిలో ఈ గ్యాస్ బాధ మరింత ఎక్కువగా ఉంటుంది.



# కొలెస్ట్రాల్ ం గుండెపోటు ం మెదడు ఆరోగ్యానికి ఇంటి చిట్కా, మన ఇంట్లో ఉండే అవిసె గింజలు చాలు!



ప్రస్తుత రోజుల్లో లైఫ్‌స్టైల్, ఒత్తిడి, అనారోగ్య ఆహార అలవాట్ల కారణంగా స్ట్రోక్, గుండెపోటు కేసులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మన గుండె, మెదడు, రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. అందుకే మనం తీసుకునే ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. మన డైట్‌లో అవిసె గింజలు తరచు చేర్చుకుంటే గుండె, మెదడు ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని, స్ట్రోక్, గుండె సమస్యల ముప్పు తగ్గతుందని నిపుణులు చెబుతున్నారు. అదెలాగో ఈ స్టోరీలో తెలుసుకుందాం..మన వంటింట్లో సాధారణంగా కనిపించే కొన్ని చిన్న గింజల్లోనే ఎన్నో పోషకాలు దాగి ఉంటాయి. అలాంటి వాటిలో అవిసెగింజలు ఒకటి. ఈ చూడటానికి చిన్నగా ఉన్నా వీటిలో మొక్కల నుంచి లభించే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ్బాూా, ఫైబర్, లిగ్నాన్స్, ఫైబర్, ప్రోటీన్, లిగ్నాన్స్, మాంగనీస్, థయామిన్, మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి. వీటిని రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుందని చీూవీ అధ్యయనం పేర్కొంది.ముఖ్యంగా కొలెస్ట్రాల్, హైపర్‌టెన్షన్ వంటి అంశాలు గుండె ఆరోగ్యంతో స్ట్రోక్ ముప్పును పెంచుతాయి. కొన్ని పరిశోధనల్లో అవిసెగింజలు రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను కంట్రోల్ చేయగలవని కొన్ని పరిశోధనలు చూచిస్తున్నాయి. మరి అవిసెగింజల్లో ఉండే పోషకాలు గుండె, మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఎలా సహాయపడతాయో ఈ స్టోరీలో చూద్దాం..'హైదరాబాద్‌కు వస్తున్నా, వచ్చాక అన్నీ మాట్లాడుతా'.. అమెరికా టూర్ రద్దుపై రేవంత్ సంచలన ట్వీట్చీఖీం: మ్యూచువల్ ఫండ్స్‌లో ఒకేసారి 6 కొత్త పథకాలు.. ×జ×జ× నుంచే 3 లైఫ్ సైకిల్ ఫండ్లు.. సబ్‌స్క్రిప్షన్ తేదీలు ఇవే!ఐశ్వర్య రాజేష్ స్టన్నింగ్ లుక్స్.. బ్లాక్ డ్రెస్‌లో మెస్మరైజ్ చేసిన రుక్మిణి వసంత్.. శారీలో మెరిసిన శ్రీనిధి శెట్టి, ఆషికా రంగనాథ్బంగాళాఖాతంలో అల్పపీడనం.. ఉత్తరాంధ్రకు భారీ వర్ష సూచన..

శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే గుండె జబ్బులు ముప్పు పెరుగుతుంది. అవిసె గింజల్లోని ఫైబర్ శరీరంలోని కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది. ఫైబర్ జీర్ణవ్యవస్థలో బైల్ యాసిడ్, కొలెస్ట్రాల్‌తో లింక్‌ను ఏర్పరుస్తుంది. ఫైబర్ శరీరం నుంచి కొలెస్ట్రాల్‌ను తొలగించడానికి సహాయపడుతుంది. జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్‌లో ప్రచురించిన ఈ అధ్యయనం ప్రకారం, రోజూ అవిసె గింజలను తీసుకోవడం వల్ల ాణూ కొలెస్ట్రాల్‌ను 15% వరకు తగ్గించవచ్చు. బీపీని కంట్రోల్‌లో ఉంచడానికి అవిసె గింజలు ఎంతో సహాయపడతాయి. ది ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ యాంజియాలజీలో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, అవిసె గింజలను తీసుకోవడం వల్ల సిస్టోలిక్, డయాస్టోలిక్ బీపీ రెండూ గణనీయంగా తగ్గుతాయి. అవిశ గింజల్లో అధికంగా ఉండే లిగ్నాన్ కంటెంట్ ధమనుల పనితీరును మెరుగుపరుస్తాయి, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి బీపీని కంట్రోల్‌లో ఉంచుతాయి.

జర్నల్ ఆఫ్ కార్డియోవాస్కులర్ ఫార్మకాలజీలో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం అవిసె గింజలు, దానిలోని పోషకాలు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. అవిసె గింజలలోని ఒమేగా-3 కంటెంట్ ధమనులలో కొవ్వు పేరుకుపోవడాన్ని, అథెరోస్క్లెరోసిస్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. దీనివల్ల, గుండెపోటు, పక్షవాతం వచ్చే ప్రమాదం తగ్గుతుంది. అవిసె గింజలలో లిగ్నాన్స్, ఒమేగా-3లు రక్తనాళాల పనితీరును మెరుగుపరుస్తాయి. రక్త ప్రసరణను ప్రోత్సహించి, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.అవిసెగింజల్లో లిగ్నాన్స్ అనే సహజ వృక్ష సమ్మేళనాలు, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఉంటాయి. ఇవి శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అవిసెగింజల్లోని ఫైబర్ కూడా కొలెస్ట్రాల్, గుండె-రక్తనాళాల ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఆరోగ్యకరమైన రక్తనాళాలు మెదడుకు సరైన రక్తప్రసరణకు చాలా ముఖ్యం. అవిసె గింజలు మన డైట్‌లో చేర్చుకుంటే స్ట్రోక్ ముప్పు తగ్గుతుంది. అవిసెగింజలను పొడి చేసి పెరుగు, ఓట్స్, సలాడ్లు, పప్పులు లేదా ఇతర ఆహారాల్లో కలిపి తీసుకోవచ్చు. ఎక్కువ మోతాదులో తీసుకుంటే గ్యాస్, కడుపు ఉబ్బరం, విరేచనాలు వంటి సమస్యలు రావచ్చు. అందువల్ల చిన్న పరిమాణంతో ప్రారంభించడం మంచిది. పచ్చి అవిసెగింజలను తినకూడదని సూచిస్తోంది. అందుకే వీటిని తినేముందు కొంచెం వేయించి తీసుకోవడం మంచిది.ముఖ్య గమనిక: ఈ కథనంలోని సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. కొన్ని అధ్యయనాలు, కొందరు నిపుణులు పేర్కొన్న అంశాల ఆధారంగా తెలియజేశాము. వీటిని పాటించే ముందు నిపుణుల సలహా తీసుకోండి. అలాగే వీటిని ఎంత వరకు పాటించాలనేది, విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం. సమయం తెలుగు వీటిని ధృవీకరించడం లేదు.

# ఉడకబెట్టిన మొక్కజొన్న లేదా కాల్చిన కంకి, ఆరోగ్యానికి ఏది ఎక్కువ మేలు చేస్తుందో తెలుసా?

మొక్కజొన్న ఈ సీజన్‌లో ఎక్కువగా లభిస్తుంది. మొక్కజొన్నలో ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పోషకాలు ఉన్నాయి. మొక్కజొన్నలో లూటిన్, జియాక్సంతిన్ వంటి కెరోటినాయిడ్లు ఉంటాయి. ఇవి వయసు పెరిగే కొద్దీ వచ్చే కంటి శుక్లాలు దృష్టి లోపాలను నివారిస్తాయి. ఇందులో ఉండే ఫైబర్ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సాయపడుతుంది. అలాగే పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయి.వర్షాకాలంలో మొక్కజొన్నకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. రోడ్ల మీద ఉడకబెట్టిన లేదా కాల్చిన కంకిని చాలా మంది కొని తింటుంటారు. పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరు మొక్కజొన్నను బాగా ఆస్వాదిస్తారు. మొక్కజొన్నలో పీచుపదార్థం (ఫైబర్), ప్రొటీన్, బి-విటమిన్లు, ఖనిజాలు, కంటి ఆరోగ్యానికి మేలు చేసే లూటిన్, జియాక్సంతిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.అయితే ఇది పిండిపదార్థం (కార్బొహైడ్రేట్లు) ఎక్కువగా ఉండే ఆహారం కాబట్టి, దీన్ని ఎలా వండుతున్నారు, ఏ పదార్థాలు జోడించి తింటున్నారు అనే దానిపైనే దీని ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. ఇక, చాలా మందికి ఓ సందేహం ఉంటుంది. ఉడకబెట్టిన లేదా కాల్చిన కంకి ఈ రెండింటిలో ఏది ఆరోగ్యానికి మేలు చేస్తుంది? దీనిపై ఫుల్ క్లారిటీ ఇచ్చారు డాక్టర్ సుజాత స్టీఫెన్(చీఫ్ డైటీషియన్, యశోద హాస్పిటల్స్, హైదరాబాద్). ఆ పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.ఉడకబెట్టిన మొక్కజొన్న: దీనిలో నూనె లేదా వెన్న వాడాల్సిన అవసరం ఉండదు. జీర్ణవ్యవస్థ సున్నితంగా ఉండే వారికి ఇది తేలికగా జీర్ణమవుతుంది.కాల్చిన మొక్కజొన్న: నూనె, బటర్ లేకుండా డ్రై రోస్ట్ చేయడం మంచిది. అయితే, మరీ నల్లగా మాడిపోయేంత వరకు కాల్చకూడదు.జీర్ణక్రియ సమస్యలు: మొక్కజొన్న గింజల పైపొర పూర్తిగా జీర్ణం కాకపోవడం వల్ల కొందరిలో గ్యాస్ లేదా కడుపు ఉబ్బరం రావచ్చు. జీర్ణ సమస్యలు ఉన్నవారు బాగా ఉడికించిన మొక్కజొన్నను తక్కువ మోతాదులో తీసుకోవాలి.అధిక ఉప్పు: రక్తపోటు (బీపీ) సమస్య ఉన్నవారు ఉప్పును చాలా పరిమితంగా వాడాలి.




వెన్న (దీబ్‌వతీ): ఎక్కువ వెన్న వాడటం వల్ల శరీరంలో కొవ్వు, కేలరీలు పెరుగుతాయి.

మసాలాలు: బయట దొరికే చాట్ మసాలాలో ఉప్పు ఎక్కువగా ఉంటుంది. దానికి బదులుగా నిమ్మరసం, తక్కువ ఉప్పు కలిపిన సహజ సుగంధ ద్రవ్యాలు వాడటం మంచిది.

మొక్కజొన్నలో కార్బోహైడ్రేట్లు ఎక్కువ కాబట్టి ఇది రక్తంలో చక్కెర స్థాయిల్ని పెంచే అవకాశం ఉంది. డయాబెటిస్ ఉన్నవారు పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు కానీ మోతాదు ముఖ్యం.

# ఘనంగా శ్రీ గడి మైసమ్మ తల్లి బోనాలు



**మేడ్చల్ :** మేడ్చల్ పట్టణంలోని శ్రీ గడి మైసమ్మ తల్లి దేవాల యంలో శ్రావణ మాసబోనాలను అత్యంత భక్తి శ్రద్దల మధ్య ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం నిర్వహించు శ్రీ గడి మైసమ్మ తల్లి శ్రావణ మాస భవనాలను ఈ సంవత్సరం సైతం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మేడ్చల్ తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఇందుకోసం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. కిలోమీటర్ మేరకు విద్యుత్ దీపాలను అలంకరించారు. గడి మైసమ్మ తల్లి అమ్మవారిని అలంకరించి భక్తు లకు దర్శనం కల్పించారు. తెల్లవారుజామున నుండే భక్తులు గడి మైసమ్మ దేవాలయం చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులతో గడి మైసమ్మ దేవాలయం కిటకిట లాడింది.

# చిన్నారుల్లో వచ్చే లుకేమియాను ముందే గుర్తించవచ్చా.. లక్షణాలు ఎలా ఉంటాయి..?



పిల్లల్లో వచ్చే క్యాన్సర్లలో లుకేమియా అత్యంత సాధారణమైనదిగా చెప్పవచ్చు. అయితే భయపడాల్సిన అవసరం లేదు. ముఖ్యంగా చిన్నారుల్లో కనిపించే అక్యూట్ లింఫోబ్లాస్టిక్ లుకేమియా (ఏఎల్ఎల్)ను ప్రారంభ దశలో గుర్తించి, వైద్యుల సూచనల మేరకు చికిత్సను పూర్తిగా కొనసాగిస్తే నయం చేసే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి. వ్యాధిని ఆలస్యంగా గుర్తించడం, చికిత్సను మధ్యలోనే ఆపేయడం వంటి కారణాల వల్లే ఫలితాల్లో తేడాలు కనిపిస్తున్నాయి. అందుకే తల్లిదండ్రులు లక్షణాలపై అవగాహన కలిగి ఉండటం, అనుమానం వచ్చినప్పుడు ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యం. ఇతర క్యాన్సర్లతో పోలిస్తే లుకేమియా కొంత భిన్నంగా ఉంటుంది. సాధారణంగా కొన్ని క్యాన్సర్లు శరీరంలోని ఒక ప్రాంతంలో కణితిగా ఏర్పడి క్రమంగా పెరుగుతాయి. కానీ లుకేమియా ఎముక మజ్జలో ప్రారంభమవుతుంది. ఇక్కడే శరీరానికి అవసరమైన రక్తకణాలు తయారవుతాయి. అసాధారణమైన తెల్ల రక్తకణాలు వేగంగా పెరగడంతో ఎర్ర రక్తకణాలు, ప్లేట్‌లెట్లు, ఆరోగ్యకరమైన తెల్ల రక్తకణాల తయారీకి ఆటంకం ఏర్పడుతుంది. ఫలితంగా చిన్నారుల్లో రక్తహీనత, ఇన్ఫెక్షన్లు, రక్తస్రావం వంటి సమస్యలు కనిపిస్తాయి.కీమోథెరపీకి మంచి స్పందన..లుకేమియా వేగంగా విభజించే కణాలతో సంబంధం ఉన్న వ్యాధి కావడం వల్ల కీమోథెరపీకి మంచి స్పందన కనిపిస్తుంది. చికిత్స ప్రారంభించిన తర్వాత చాలా మంది చిన్నారుల్లో నాలుగు నుంచి ఆరు వారాల్లోనే రిమిషన్ దశకు చేరుకునే అవకాశం ఉంటుంది. అంటే పరీక్షల్లో లుకేమియా కణాలు గుర్తించలేని స్థితికి చేరుకోవడం. దేశంలో దాదాపు 2,700 మంది ఏఎల్ఎల్ చిన్నారులపై నిర్వహించిన ఒక విస్తృత అధ్యయనంలో, ప్రారంభ దశలో స్టాండర్డ్ రిస్క్‌గా గుర్తించిన పిల్లల్లో నాలుగేళ్ల మొత్తం జీవించే అవకాశాలు సుమారు 88 శాతంగా ఉన్నట్లు తేలింది. వ్యాధిని సకాలంలో గుర్తించి, సరైన చికిత్స అందించినప్పుడు మంచి ఫలితాలు సాధించవచ్చని ఇది సూచిస్తోంది. లుకేమియాను ఆలస్యంగా గుర్తిస్తే వ్యాధి ఎముక మజ్జలో మరింతగా విస్తరించడంతోపాటు రక్తప్రవాహం ద్వారా శరీరంలోని ఇతర ప్రాంతాలకు చేరే అవకాశం ఉంటుంది. కొన్ని సందర్భాల్లో కేంద్ర నాడీ వ్యవస్థ లేదా ఇతర అవయవాలపైనా ప్రభావం చూపిస్తుంది. దీంతో చికిత్సకు స్పందించడం కష్టమవుతుంది, తిరిగి వ్యాధి వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ఆసుపత్రికి చేరుకునే సమయానికి కొంతమంది పిల్లల్లో తీవ్రమైన రక్తహీనత, ప్లేట్‌లెట్ల కొరత, ఇన్ఫెక్షన్లు వంటి సమస్యలు ఉండటంతో చికిత్స ప్రారంభించడం కూడా సవాలుగా మారుతుంది.
ఆలస్యంగా గుర్తిస్తున్నారు..భారత్‌లో పిల్లల క్యాన్సర్ విషయంలో ఆలస్యంగా గుర్తించడం ఒక ముఖ్యమైన సమస్యగా ఉంది. దేశంలో ప్రతి ఏడాది 75వేల మందికి పైగా చిన్నారులకు క్యాన్సర్ వస్తున్నట్లు అంచనాలు ఉన్నాయి. అయితే వీరిలో దాదాపు సగం మందికి వ్యాధి నిర్ధారణే జరగడం లేదని ప్రజారోగ్య అంచనాలు తెలియజేస్తున్నాయి. అవగాహన లేకపోవడం, పెద్ద నగరాల వెలుపల పిల్లల క్యాన్సర్ చికిత్స అందుబాటులో లేకపోవడం, క్యాన్సర్ లక్షణాలను సాధారణ చిన్ననాటి అనారోగ్యాలుగా భావించడం ఇందుకు కారణాలుగా ఉన్నాయి. వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత కూడా కొంతమంది పిల్లలు చికిత్సను పూర్తిగా కొనసాగించలేకపోతున్నారు. చికిత్స ఖర్చులు, ఎక్కువ కాలం పాటు ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం, ఇంటికి దూరంగా చికిత్స పొందడం వంటి కారణాలతో చికిత్స మధ్యలో ఆగిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. లుకేమియా ప్రారంభ దశలో కనిపించే లక్షణాలు చాలాసార్లు సాధారణ అనారోగ్యాల మాదిరిగానే ఉంటాయి. పిల్లల్లో నిరంతర అలసట, సాధారణం కంటే ఎక్కువగా పాలిపోయినట్లు కనిపించడం, చిన్న దెబ్బకే ఎక్కువగా గాయాలు లేదా నీలిమచ్చలు రావడం, చర్మంపై తగ్గకుండా ఉండే చిన్న ఎరుపు లేదా ఊదా రంగు మచ్చలు కనిపించడం వంటి లక్షణాలను గమనించాలి. తరచూ జ్వరం రావడం, ఇన్ఫెక్షన్లు పదేపదే రావడం కూడా పరిశీలించాల్సిన లక్షణాలే. లక్షణాలేంటి..ఎముకలు లేదా కీళ్లలో నొప్పి, నొప్పి కారణంగా పిల్లలు సరిగ్గా నడవలేకపోవడం లేదా నడవడానికి నిరాకరించడం, మెడ, చంకలు వంటి ప్రాంతాల్లో లింఫ్ నోడ్స్ వాపు, పొట్ట అసాధారణంగా ఉబ్బినట్లు లేదా గట్టిగా అనిపించడం కూడా నిర్లక్ష్యం చేయకూడదు. కాలేయం లేదా ప్లీహం పెరగడం వల్ల పొట్ట ఉబ్బినట్లు కనిపిస్తుంది. కారణం తెలియకుండా బరువు తగ్గడం లేదా అకస్మాత్తుగా ఆకలి తగ్గడం కూడా గమనించాల్సిన అంశాలే. అయితే ఈ లక్షణాల్లో ఒక్కటి కనిపించినంత మాత్రాన లుకేమియా ఉందని అర్థం కాదు. చాలా సందర్భాల్లో ఇలాంటి లక్షణాలకు సాధారణ కారణాలే ఉంటాయి. కానీ ఒక లక్షణం రెండు వారాలకు మించి కొనసాగితే, లేదా ఒకేసారి అనేక లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించడం మంచిది. సాధారణంగా పూర్తి రక్తపరీక్ష (ఫుల్ బ్లడ్ కౌంట్) వ్యాధి గురించి ప్రాథమికంగా తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది. ఈ పరీక్ష సులభంగా, తక్కువ ఖర్చుతో చేయించుకోవచ్చు. ఇందుకోసం తప్పనిసరిగా పెద్ద నగరంలోని ప్రత్యేక ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం లేదు, సమీపంలోని క్లినిక్ లేదా ఆసుపత్రిలో కూడా ప్రారంభ పరీక్ష చేయించుకోవచ్చు. చిన్నారుల్లో ఏఎల్ఎల్ చికిత్స సాధారణంగా రెండు నుంచి మూడు సంవత్సరాల పాటు వివిధ దశల్లో కొనసాగుతుంది. మొదటి దశలో ఇంటెన్సివ్ ఇండక్షన్ చికిత్స ద్వారా రిమిషన్ సాధించడమే లక్ష్యంగా ఉంటుంది. ఆ తర్వాత శరీరంలో మిగిలి ఉండే వ్యాధి కణాలను తొలగించేందుకు కన్సాలిడేషన్ దశ కొనసాగుతుంది. అనంతరం రిమిషన్‌ను కొనసాగించేందుకు తక్కువ తీవ్రత కలిగిన మెయింటెనెన్స్ చికిత్స ఉంటుంది. చికిత్స సుదీర్ఘంగా ఉన్నప్పటికీ, చాలా మంది పిల్లలు చికిత్సతో పాటు చదువు, స్నేహాలు, సాధారణ బాల్య జీవితాన్ని కొనసాగించే అవకాశం ఉంటుంది.ప్రారంభంలోనే గుర్తిస్తే..వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే పిల్లలు చికిత్సను మెరుగ్గా తట్టుకునే అవకాశం ఉంటుంది. వ్యాధి విస్తృతంగా వ్యాపించకముందే గుర్తించడం వల్ల దీర్ఘకాలిక ఫలితాలు కూడా మెరుగ్గా ఉంటాయి. ప్రతి చిన్నారి లుకేమియాకు ఒకే రకమైన చికిత్స ఉండదు. వ్యాధి స్వభావం, రిస్క్ స్థాయి, ఇతర వైద్య వివరాల ఆధారంగా చికిత్సను వైద్యులు నిర్ణయిస్తారు. సరైన రిస్క్ వర్గీకరణ, ముందస్తు నిర్ధారణ, చికిత్సను పూర్తిగా కొనసాగించడం వల్ల దేశంలోని అనేక చికిత్సా కేంద్రాల్లో పిల్లల జీవించే అవకాశాలు గణనీయంగా మెరుగుపడ్డాయి. ప్రతి జ్వరం, ప్రతి గాయం లేదా ప్రతి నీలిమచ్చను చూసి తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

# మీడియా అకాడమీ సేవలు అభినందనీయం

**- జర్నలిస్టుల సంక్షేమం, శిక్షణకు చేస్తున్న కృషిపై ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్ ప్రశంసలు**





**హైదరాబాద్:** జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి నైపుణ్యాల పెంపు, పత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు తెలంగాణ మీడియా అకాడమీ చేస్తున్న కృషి అభినందనీయమని ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్ ప్రతినిధులు ప్రశంసించారు. దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులతో ఏర్పడిన ఫెడరేషన్ బృందం శనివారం మధ్యాహ్నం తెలంగాణ మీడియా అకాడమీ భవనాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి ప్రతినిధి బృందానికి అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు, జర్నలిస్టుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు ప్రతినిధులకు స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు అందిస్తున్న అక్రిడిటేషన్ సౌకర్యాలు, విధి నిర్వహణలో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు అందిస్తున్న రూ.1 లక్ష ఆర్థిక సహాయం, వారి పిల్లలకు ట్యూషన్ ఫీజు సహాయం తదితర సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రతినిధులకు వివరించారు. డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడిటేషన్ కార్డులు అందజేస్తుండటం పట్ల ఫెడరేషన్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 23 వేల మందికి పైగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ సౌకర్యం కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు.

**- జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వినతిపత్రం**

రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎంపీలు, అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ ఫెడరేషన్ ప్రతినిధులు మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సమస్యలను పరిశీలించి సంబంధిత ఎంపీలు, రాజకీయ పార్టీల దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

**- శిక్షణకు ప్రాధాన్యం**

జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు, వర్క్‌షాప్‌లు, అవగాహనా కార్యక్రమాల గురించి అకాడమీ అధికారులు వివరించారు. శిక్షణలో పాల్గొనే జర్నలిస్టులకు ఉపయోగపడేలా అకాడమీ ప్రచురిస్తున్న మోనోగ్రాఫ్‌లు, పుస్తకాలను కూడా ప్రతినిధులు పరిశీలించారు.

**- ఆధునిక సౌకర్యాలతో మీడియా అకాడమీ**

మీడియా అకాడమీ కోసం నిర్మించిన ఐదు అంతస్తుల భవనాన్ని ప్రతినిధి బృందం సందర్శించింది. శిక్షణ తరగతులు, గ్రంథాలయం, కంప్యూటర్ సౌకర్యాలు, సమావేశ మందిరం, 250 మంది సామర్థ్యంతో కూడిన సెంట్రల్ ఏసీ ఆడిటోరియం తదితర సౌకర్యాలను పరిశీలించారు. జర్నలిస్టుల సంక్షేమం, శిక్షణ కోసం ఇంతటి సమగ్ర మౌలిక వసతులతో అకాడమీ పనిచేయడం పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు.

కొత్తగా ఏర్పడిన ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్ కేవలం మరో సంస్థగా కాకుండా దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, వృత్తి ప్రమాణాలు, పత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు బలమైన వేదికగా ఎదగాలని ప్రతినిధులు ఆకాంక్షించారు. జర్నలిస్టుల ఐక్యతను బలోపేతం చేయడంతో పాటు ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ఫెడరేషన్ మరింత క్రియాశీలకంగా పనిచేయాలని సూచించారు. తెలంగాణ మీడియా అకాడమీ నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలుస్తాయని, ముఖ్యంగా జర్నలిస్టుల సంక్షేమం, శిక్షణ రంగాల్లో అకాడమీ చేస్తున్న కృషి ప్రశంసనీయమని ఫెడరేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్ అధ్యక్షుడు గౌతమ్ పహాని, డా. స్నేహాశిస్ సూర్, జనరల్ సెక్రటరీ సౌరభ్ దుగ్గల్, సెక్రటరీ జనరల్ రాజేష్ ధల్, ట్రెజరర్ నీరజ్ ఠాకూర్, సభ్యులు అనిల్ సింగ్, రమేష్ హండా, వివేక్ ముఖర్జీ, నీలేష్ కాంతాహా, హరీష్ పగిడే, సంజయ్ మహతా, సోనాలి యాదవ్, దీపక్ మహేశ్వరీ, ఉదిత్ తండ్, ఉమాలీ తండ్, లక్ష్మణ్ ఫండ్, యాష్ వర్ధన్ సింగ్, రచనా జోషి తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, కార్యదర్శి రమేష్, ఏ. రాజేష్, మీడియా అకాడమీ మేనేజర్ శైలేశ్వర్ రెడ్డి, ఓఎస్డీ ఎం.కె. రహమాన్ తదితరులు హాజరయ్యారు.

# బిర్యానీ పాత్రలో శరీర భాగాలు?

**- 350 సీసీటీవీలతో వీడిన మిస్టరీ**
**- చెన్నైలో మహిళను హత్య చేసి ముక్కలుగా నరికిన దంపతులు.. ఆనవాళ్లు చెరిపేందుకు దారుణ యత్నం**



**చెన్నై:** తమిళనాడు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో గుర్తుతెలియని మహిళ శరీర భాగాలతో కూడిన సూట్‌కేస్ కలకలం రేపిన ఘటనలో పోలీసులు సంచలన విషయాలను వెలుగులోకి తీసుకొచ్చారు. చెన్నైలో ఓ మహిళను హత్య చేసిన అనంతరం మృతదేహాన్ని ముక్కలుగా నరికి, కొంత భాగాన్ని సూ ట్‌కేస్‌లో పెట్టి రైలులో వదిలేసినట్లు పోలీసులు గుర్తించారు. కేసు దర్యాప్తులో సుమారు 350 సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించి నిందితుల ఆచూకీని పోలీసులు గుర్తించినట్లు సమాచారం. ఆగస్టు 5న ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా రైల్వే స్టేషన్‌కు చేరుకున్న తమిళనాడు ఎక్స్‌ప్రెస్ బోగీలోని ఎరుపు రంగు సూట్‌కేస్ నుంచి తీవ్ర దుర్వాసన రావడంతో ప్రయాణికులు పోలీసులకు సమాచారం అందించారు. సూట్‌కేస్‌ను తెరిచి చూడగా నరికిన మానవ శరీర భాగాలు కనిపించాయి. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.
చెన్నై నుంచి సూట్‌కేస్ తరలింపుసూట్‌కేస్‌ను చెన్నై సెంట్రల్ రైల్వే స్టేషన్‌లోనే రైలులో ఎక్కించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. దీంతో పోలీసులు చెన్నై సెంట్రల్, పరిసర ప్రాంతాల్లోని సుమారు 350 సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫుటేజీల్లో ఓ మహిళ, ఓ పురుషుడు ఎరుపు రంగు సూట్‌కేస్‌తో స్టేషన్‌లోకి వచ్చి దానిని రైలులో ఉంచినట్లు గుర్తించారు. అనంతరం వారు చెన్నై పార్క్ స్టేషన్‌కు వెళ్లి అక్కడి నుంచి లోకల్ రైలులో గూడువాంచేరి వైపు ప్రయాణించినట్లు పోలీసులు గుర్తించారు.

**- ఆటో ఆధారంగా ఇంటికి చేరుకున్న పోలీసులు**

గూడువాంచేరి పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించిన పోలీసులు నిందితులు ప్రయాణించిన ఆటోను గుర్తించారు. ఆ ఆటో వెళ్లిన మార్గాన్ని అనుసరిస్తూ మసీదు వీధిలోని ఓ అద్దె ఇంటికి చేరుకున్నారు. ఇంట్లో తనిఖీలు నిర్వహించగా రక్తపు మరకలు, హత్య జరిగినట్లు అనుమానించేందుకు బలమైన ఆధారాలు లభించినట్లు పోలీసులు తెలిపారు. హత్య అనంతరం మృతదేహాన్ని ముక్కలుగా చేసి కొన్ని భాగాలను సూట్‌కేస్‌లో తరలించినట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం.

**- బిర్యానీ పాత్రలో శరీర భాగాలు?**

పోలీసుల దర్యాప్తులో మరిన్ని దిగ్భ్రాంతికర విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. హత్యకు సంబంధించిన ఆనవాళ్లను చెరిపివేసేందుకు మృతదేహంలోని కొన్ని భాగాలను మైదా పిండి, కూరగాయలతో కలిపి పెద్ద పాత్రలో ఉడికించినట్లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం. మృతురాలి తల కోసం పోలీసులు గాలింపు కొనసాగిస్తున్నారు.

**- మృతురాలు ఒడిశాకు చెందిన నిషాగా గుర్తింపు**

మృతురాలిని ఒడిశాకు చెందిన హయత్ నిషాగా పోలీసులు గుర్తించినట్లు సమాచారం. భర్తతో విడిపోయిన ఆమె తాంబరంలోని ఓ ఎక్స్‌పోర్ట్ కంపెనీలో పనిచేస్తున్నట్లు తెలిసింది. ఆమె కుమారుడు ఏసీ మెకానిక్‌గా పనిచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిషా, మాణిక్ ఉత్తిన్--లస్కర్ దంపతులతో కలిసి నివసిస్తున్నట్లు సమాచారం. మాణిక్ ఉత్తిన్ తనకు తమ్ముడిగా నిషా చుట్టుపక్కల వారికి పరిచయం చేసినట్లు తెలుస్తోంది.

**- హత్యకు కారణమేంటి?**

నిషాను ఎందుకు హత్య చేశారు? హత్య వెనుక ఆర్థిక లావాదేవీలు ఉన్నాయా? డబ్బు, నగల కోసమే ఈ దారుణానికి పాల్పడ్డారా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుల విచారణతో హత్యకు అసలు కారణాలు, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# ప్రసవానంతరం మహిళలకు వచ్చే థైరాయిడ్ సమస్యలకు కారణాలేంటి..



ప్రసవం తర్వాత మహిళల్లో శరీరంలో అనేక హార్మోన్ల, రోగనిరోధక వ్యవస్థ మార్పులు చోటుచేసుకుంటాయి. ఈ సమయంలో థైరాయిడ్ పనితీరులో కూడా మార్పులు వస్తాయి. అయితే ప్రసవం తర్వాత థైరాయిడ్ సమస్య కనిపించిందంటే అది జీవితాంతం కొనసాగుతుందని భావించాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో ఇది తాత్కాలికంగా ఉండే పోస్ట్‌పార్టమ్ థైరాయిడిటిస్ అవుతుంది. రక్తపరీక్షల్లో ఈ సమస్య హషిమోటోస్ వ్యాధిని పోలి కనిపించే అవకాశం ఉండటంతో కొందరు మహిళలకు శాశ్వత థైరాయిడ్ సమస్యగా పొరపాటుగా నిర్ధారణ జరిగే అవకాశం ఉంటుంది. గర్భధారణ సమయంలో శిశువును రక్షించేందుకు మహిళ శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ సహజంగానే కొంత తక్కువగా చురుకుగా ఉంటుంది. ప్రసవం తర్వాత అది మళ్లీ సాధారణ స్థాయికి చురుకుగా మారే సమయంలో కొంతమంది మహిళల్లో రోగనిరోధక ప్రతిస్పందన అధికంగా మారి థైరాయిడ్ గ్రంథిలో వాపులకు దారితీస్తుంది. దాదాపు ప్రతి పది మంది మహిళల్లో ఒకరికి ఈ విధమైన పోస్ట్‌పార్టమ్ థైరాయిడిటిస్ వచ్చే అవకాశం ఉందని నిపుణుల వివరణలో పేర్కొన్నారు.
అందరికీ ఒకేలా ఉండవు..ప్రసవం తర్వాత థైరాయిడ్ సమస్యకు సంబంధించిన లక్షణాలు ఒకే విధంగా ఉండవు. సాధారణంగా ఇది వివిధ దశల్లో కనిపిస్తుంది. మొదటి దశలో థైరాయిడ్ హార్మోన్లు అధికంగా విడుదల అవుతాయి. ఈ సమయంలో మహిళలు అలసటగా ఉన్నప్పటికీ, అదే సమయంలో అసహనంగా లేదా అధిక ఉత్సాహంతో ఉన్నట్లుగా అనిపిస్తుంది. నిద్ర సరిగా పట్టకపోవడం, ఒత్తిడిగా అనిపించడం, జుట్టు రాలడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. అయితే కొత్తగా తల్లైన మహిళల్లో సాధారణంగా కనిపించే అలసట లేదా ఒత్తిడిగానే వీటిని భావించే అవకాశం ఉంటుంది. రెండో దశలో థైరాయిడ్ హార్మోన్ల స్థాయిలు తగ్గుతాయి. అప్పుడు తీవ్రమైన అలసట, ఎప్పుడూ శక్తి లేనట్లుగా అనిపించడం, భావోద్వేగంగా నీరసంగా ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇవి ప్రసవానంతర డిప్రెషన్ లక్షణాలను పోలి ఉండటంతో అసలు కారణాన్ని గుర్తించడం కొన్నిసార్లు కష్టమవుతుంది. అందుకే ప్రసవం తర్వాత ఇలాంటి లక్షణాలు కొనసాగితే వాటిని కేవలం ప్రసవం వల్ల వచ్చిన అలసటగా భావించకుండా వైద్యుల సలహాతో పరీక్షలు చేయించుకోవడం అవసరం. టీపీవో యాంటీ బాడీలు..అయితే ప్రతి మహిళలో ఈ సమస్య జీవితాంతం కొనసాగదు. చాలా మందిలో మూడో దశలో థైరాయిడ్ పనితీరు క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటుంది. అలాంటి సందర్భాల్లో జీవితాంతం థైరాయిడ్ మందులు తీసుకోవాల్సిన అవసరం ఉండదు. కానీ కొంతమంది మహిళల్లో మాత్రం థైరాయిడ్ సమస్య శాశ్వతంగా మారే అవకాశం ఉంటుంది. అందుకే ప్రసవం తర్వాత థైరాయిడ్ సమస్యను గుర్తించిన వెంటనే అది జీవితాంతం ఉంటుందని నిర్ణయించకుండా, నిరంతర పర్యవేక్షణతో పరిస్థితిని అంచనా వేయడం ముఖ్యం. థైరాయిడ్ పెరోక్సిడేజ్ (టీపీవో) యాంటీబాడీల స్థాయి ఈ విషయంలో ఒక ముఖ్యమైన సూచికగా ఉంటుంది. గర్భధారణ ప్రారంభ దశలోనే టీపీవో యాంటీబాడీలను పరీక్షించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. టీపీవో యాంటీబాడీలు అధికంగా ఉన్న మహిళల్లో భవిష్యత్తులో శాశ్వత థైరాయిడ్ సమస్య ఏర్పడే అవకాశం సుమారు ముగ్గురిలో ఒకరికి ఉంటుంది. ప్రసవానంతర కాలంలో శరీరంలో హార్మోన్లు, రోగనిరోధక వ్యవస్థలో పెద్ద మార్పులు చోటుచేసుకుంటాయి. అందువల్ల ఈ సమయంలో కనిపించే థైరాయిడ్ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సరైన రక్తప రీక్షలు, వైద్యుల పర్యవేక్షణతో పరిస్థితిని అర్థం చేసుకోవాలి. ప్రసవం తర్వాత వచ్చిన ప్రతి థైరాయిడ్ సమస్య హషిమోటోస్ వ్యాధి లేదా నిపుణులు తెలియజేస్తున్నారు.

సోమవారం, ఆగస్టు 24, 2026
ప్రజావాణి
తెలుగు డైలీ



## బంగ్లాను బండకేసి కొట్టిన ఆస్ట్రేలియా! దెబ్బకు 2 రోజుల్లోనే మ్యాచ్ క్లోజ్



డార్విన్ టెస్టులో చారిత్రాత్మక విజయం సాధించి ఆస్ట్రేలియాపై పైచేయి సాధించిన బంగ్లాదేశ్‌కు రెండో టెస్టులో మాత్రం ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. మక్కే వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్, 51 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్ కేవలం 95 పరుగులకే ముగియడంతో మ్యాచ్ రెండో రోజుకే పూర్తయింది.

తొలి టెస్టులో చరిత్ర.. రెండో టెస్టులో ఘోర పతనం

డార్విన్‌లో బంగ్లాదేశ్ అద్భుత ప్రదర్శన చేసింది. ఆస్ట్రేలియాను తక్కువ స్కోరుకే ఆలౌట్ చేసి, తొలి ఇన్నింగ్స్‌లో 426 పరుగుల భారీ స్కోరు సాధించింది. హసన్ మహమూద్ బౌలింగ్‌లో తొమ్మిది వికెట్లు, తంజిద్ హసన్ సెంచరీతో పాటు మెహిదీ హసన్ మిరాజ్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో బంగ్లాదేశ్ ఆస్ట్రేలియా గడ్డపై తొలి టెస్టు విజయాన్ని నమోదు చేసింది. అయితే ఆ విజయానికి కేవలం ఆరు రోజుల తర్వాతే పరిస్థితి పూర్తిగా మారిపోయింది. మక్కే టెస్టులో బంగ్లా బ్యాటర్లు ఆస్ట్రేలియా పేసర్లను ఎదుర్కోలేకపోయారు.

స్టార్క్ విధ్వంసం.. 64 పరుగులకే ఆలౌట్

మ్యాచ్ తొలి బంతికే మిచెల్ స్టార్క్ వికెట్ తీసి బంగ్లాదేశ్ పతనానికి బాటలు వేశాడు. తన తొలి స్పెల్‌లోనే అద్భుతంగా బౌలింగ్ చేసిన స్టార్క్ 6/12 గణాంకాలతో చెలరేగాడు. బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 64 పరుగులకే కుప్పకూలింది. బంగ్లా తొలి ఆరు స్కోర్లు 0, 0, 9, 0, 5, 0గా ఉండటం పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి నిదర్శనం. తొలి ఆరుగురు బ్యాటర్లలో నలుగురు ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరారు.

షరిఫుల్ పోరాటం వృథా

బంగ్లాదేశ్ బౌలింగ్‌లో షరిఫుల్ ఇస్లాం మాత్రం అద్భుతంగా రాణించాడు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో అతడు 7/48తో చెలరేగాడు. విదేశీ టెస్టులో బంగ్లాదేశ్ బౌలర్ సాధించిన అత్యుత్తమ గణాంకాల్లో ఇది ఒకటిగా నిలిచింది. షోరిఫుల్ ధాటికి ఆస్ట్రేలియా కూడా భారీ స్కోరు చేయలేకపోయింది. కామెరాన్ గ్రీన్ 67, నాథన్ లియాన్ 31 పరుగులతో రాణించడంతో ఆస్ట్రేలియా 210 పరుగులకు ఆలౌటైంది. దీంతో బంగ్లాదేశ్‌పై 146 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది.

రెండో ఇన్నింగ్స్‌లోనూ అదే కథ

146 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లాదేశ్ మళ్లీ కుప్పకూలింది. షాద్మాన్ ఇస్లాం ఒక్క పరుగుకే అవుట్ కాగా, మొమినుల్ హక్ తొలి బంతికే పెవిలియన్ చేరాడు. తంజిద్ హసన్ 9 పరుగులు, లిట్టన్ దాస్ మరోసారి డకౌట్‌గా వెనుదిరిగారు. నజ్ముల్ హొస్సేన్ శాంతో 31, ముష్ఫికుర్ రహీమ్ కొంత ప్రతిఘటన చూపినా మిగతా బ్యాటర్ల నుంచి సహకారం లభించలేదు. చివరకు బంగ్లాదేశ్ 95 పరుగులకే ఆలౌటైంది.

సిరీస్ సమం

మిచెల్ స్టార్క్ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 10 వికెట్లు పడగొట్టి ఆస్ట్రేలియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. కెప్టెన్ పాట్ కమిన్స్ కూడా బౌలింగ్‌లో మెరిశాడు. దీంతో ఆస్ట్రేలియా రెండో రోజు తక్కువ సమయంలోనే మ్యాచ్‌ను ముగించింది. డార్విన్ విజయంతో కొత్త బంగ్లాదేశ్ ఆవిర్భవించిందనే అంచనాలకు మక్కే టెస్టు మాత్రం బ్రేక్ వేసింది. రెండు టెస్టుల సిరీస్ 1-1తో సమం కావడంతో ఇరు జట్ల మధ్య పోటీ మరింత ఆసక్తికరంగా మారింది.

## బంగారం ఎప్పటికీ తుప్పు ఎందుకు పట్టదు?



మానవ చరిత్రలో బంగారానికి ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. ధర ఎంత పెరిగినా షాపులన్ని మహిళలతో కిటకిటలాడుతుంటాయి. మన భారతీయ సాంప్రదాయంలో పసిడికి ప్రత్యేక స్థానముంది. మహిళలకు అత్యంతగా ఇష్టపడేది బంగారం. అయితే బంగారం ఎన్నేళ్ళు అయినా చెక్కు చెదరకుండా ఉంటుంది. వేల సంవత్సరాల క్రితం భూమిలో దాచిన బంగారు నాణాలు, ఆభరణాలు ఈరోజు తవ్వి తీసినా నిన్న మొన్న చేసిన వాటిలాగే తళతళలాడుతూ ఉంటాయి. ఇనుము లాంటి లోహాలు కొద్దిరోజులు తేమ తగిలితేనే తుప్పు పట్టి పాడైపోతాయి. కానీ బంగారం మాత్రం వేల ఏళ్లయినా అలాగే ఉంటుంది. అసలు బంగారం ఎందుకు తుప్పు పట్టదు? దాని మెరుపు ఎప్పటికీ ఎందుకు తగ్గదు? దీని వెనుక ఉన్న ఆసక్తికరమైన సైన్స్ ఏంటో ఇప్పుడు చూద్దాం.

1. రసాయనిక నిష్క్రియాత్మకత: రసాయన శాస్త్రం () ప్రకారం, బంగారం ఒక “నోబెల్ మెటల్” (). అంటే ఇది చాలా జడత్వ స్వభావాన్ని కలిగి ఉంటుంది. వేరే ఇతర మూలకాలతో లేదా రసాయనాలతో ఇది అంత త్వరగా ప్రతిచర్య (తీమ్మిష్) జరపదు. ఆవర్తన పట్టిక () లో బంగారం సంకేతం ). దీని అణు సంఖ్య 79. దీని ఎలక్ట్రాన్ అమరిక చాలా స్థిరంగా ఉంటుంది. అందువల్ల ఇది తన ఎలక్ట్రాన్లను అంత సులభంగా కోల్పోదు.

1. రసాయనిక నిష్క్రియాత్మకత: రసాయన శాస్త్రం () ప్రకారం, బంగారం ఒక “నోబెల్ మెటల్” (). అంటే ఇది చాలా జడత్వ స్వభావాన్ని కలిగి ఉంటుంది. వేరే ఇతర మూలకాలతో లేదా రసాయనాలతో ఇది అంత త్వరగా ప్రతిచర్య (తీమ్మిష్) జరపదు. ఆవర్తన పట్టిక () లో బంగారం సంకేతం ). దీని అణు సంఖ్య 79. దీని ఎలక్ట్రాన్ అమరిక చాలా స్థిరంగా ఉంటుంది. అందువల్ల ఇది తన ఎలక్ట్రాన్లను అంత సులభంగా కోల్పోదు. 2. ఆక్సిజన్‌తో చర్య జరపకపోవడం: ఇనుము తుప్పు పట్టడానికి ప్రధాన కారణం ఆక్సిడేషన్ (. ఇనుము గాలిలోని ఆక్సిజన్, తేమతో చర్య జరిపి ‘ఐరన్ ఆక్సైడ్’ (తుప్పు) గా మారుతుంది. కానీ బంగారం విషయానికి వస్తే గాలిలోని ఆక్సిజన్ లేదా నీటి అణువులు దీనిపై ఎలాంటి ప్రభావం చూపలేవు. బంగారం ఆక్సిజన్‌తో అస్సలు ప్రతిచర్య జరపదు. అందుకే దీనికి ఆక్సైడ్ పొర ఏర్పడదు. ఫలితంగా ఇది ఎప్పటికీ తుప్పు పట్టదు. 2. ఆక్సిజన్‌తో చర్య జరపకపోవడం: ఇనుము తుప్పు పట్టడానికి ప్రధాన కారణం ఆక్సిడేషన్ (). ఇనుము గాలిలోని ఆక్సిజన్, తేమతో చర్య జరిపి ‘ఐరన్ ఆక్సైడ్’ (తుప్పు) గా మారుతుంది. కానీ బంగారం విషయానికి వస్తే గాలిలోని ఆక్సిజన్ లేదా నీటి అణువులు దీనిపై ఎలాంటి ప్రభావం చూపలేవు. బంగారం ఆక్సిజన్‌తో అస్సలు ప్రతిచర్య జరపదు. అందుకే దీనికి ఆక్సైడ్ పొర ఏర్పడదు. ఫలితంగా ఇది ఎప్పటికీ తుప్పు పట్టదు. 3. ఆమ్లాల ) ను సైతం తట్టుకుంటుంది: సాధారణ ఆమ్లాలు () కూడా బంగారాన్ని ఏమీ చేయలేవు. హైడ్రోక్లోరిక్ యాసిడ్ లేదా నైట్రిక్ యాసిడ్ విడివిడిగా బంగారంతో చర్య జరపలేవు. కేవలం నైట్రిక్ యాసిడ్, హైడ్రోక్లోరిక్ యాసిడ్ల మిశ్రమమైన




## ధోని స్ఫూర్తితో సక్సెస్! ఇప్పుడు నాగర్ కర్నూల్ ఎఫ్‌డీఓగా..

లక్ష్య సాధన కోసం నిరంతర శ్రమతో పట్టువదలకుండా ముందుకు సాగితే గమ్యాన్ని తప్పక చేరుకోవచ్చని ఎఫ్‌డీవో యశ్ చంద్ర ప్రకాష్ నిరూపించారు. మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ఆయన, ఉద్యోగ ప్రయత్నాల్లో ఎన్నోసార్లు ఓటములు ఎదురైనా నిరాశ చెందలేదు. ఆరేళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత అనుకున్న లక్ష్యాన్ని సాధించి నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టారు. మూగజీవులు, వన్యప్రాణులపై ఉన్న ప్రేమ యశ్ చంద్ర ప్రకాష్‌ను అటవీశాఖ వైపు నడిపించింది. 2017 నుంచి యూపీఎస్సీకి సిద్ధమైన ఆయన ఎలాంటి కోచింగ్ సెంటర్‌కు వెళ్లలేదు. ఇంట్లోనే ఉంటూ స్వయంగా నోట్స్ రాసుకుని చదివారు. రోజుకు దాదాపు పది గంటల పాటు కఠోర సాధన చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షల్లో అనేకసార్లు ప్రయత్నించినా తొలినాళ్లలో ఫలితం దక్కలేదు. అయినా ఆత్మవిశ్వాసాన్ని ఏమాత్రం కోల్పోకుండా నిలబడ్డారు.

నాన్నే నా రోల్ మోడల్తన విజయంలో తండ్రి ప్రకాష్ పాత్ర ఎంతో కీలకమని యశ్ వెల్లడించారు. పెద్దగా చదువుకోకపోయినా వ్యాపారంలో విజయం సాధించిన తండ్రి జీవితమే తనకు ప్రధాన ఆదర్శమని చెప్పారు. అలాగే ఎంఎస్ ధోనీ సినిమా తనలో అమితమైన స్ఫూర్తిని నింపిందని గుర్తుచేసుకున్నారు. రాజస్థాన్‌లోని బర్మేర్ జిల్లాకు చెందిన వీరి కుటుంబం పాతికేళ్ల కిందట గుజరాత్‌లోని కచ్ ప్రాంతానికి వలస వెళ్లింది. యశ్ విద్యాభ్యాసమంతా అక్కడే సాగింది. 2017లో ఇందిరాగాంధీ జాతీయ విశ్వవిద్యాలయం నుంచి బీఎస్సీ పూర్తి చేశారు. యూపీఎస్సీకి సిద్ధమవుతున్న సమయంలో స్నేహితుడి ఇచ్చిన సలహా ఆయన జీవితాన్ని మలుపు తిప్పింది. 2023లో హర్యానా గ్రూప్-1 పరీక్ష రాసి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. ఉద్యోగం చేస్తూనే మరింత పట్టుదలతో చదివి 2024 యూపీఎస్సీ ఫలితాల్లో ఐఎఫ్ఎస్ విభాగంలో జాతీయ స్థాయిలో 37వ ర్యాంకు సాధించారు. ముస్సోరీ, గుర్తుచేసుకున్నారు. రాజస్థాన్‌లోని బర్మేర్ జిల్లాకు చెందిన వీరి కుటుంబం పాతికేళ్ల వెళ్లింది. యశ్ విద్యాభ్యాసమంతా అక్కడే సాగింది. 2017లో ఇందిరాగాంధీ జాతీయ డెహ్రాడూన్‌లలో శిక్షణ పూర్తయ్యాక, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భూపాలపల్లిలో రేంజ్ ఆఫీసర్‌గా పనిచేసి ప్రస్తుతం అమ్రాబాద్ ఎఫ్‌డీవోగా బాధ్యతలు స్వీకరించారు.

## బంగారం, వెండి కాదు.. భవిష్యత్తులో దీనిదే హవా.. ఇన్వెస్టర్లకు రాబర్ట్ కియోసాకి బిగ్ అలర్ట్..




ప్రముఖ ఆర్థిక నిపుణుడు, రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి గ్లోబల్ ఇన్వెస్టర్ల దృష్టిని మరో కీలకమైన లోహం వైపు మళ్లించారు. ఇప్పటివరకు బంగారం, వెండి, బిట్‌కాయిన్‌ల గురించి మాట్లాడిన ఆయన.. ఈసారి రాగి భవిష్యత్తుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే రోజుల్లో రాగి మార్కెట్ బూమ్ కాబోతుందని, చాకచక్యంగా ఆలోచించే ఇన్వెస్టర్లకు ఇది గోల్డెన్ ఆపర్చునిటీ అని ఆయన అభిప్రాయపడ్డారు. గత ఏడాది కాలంలోనే రాగి ధరలు సుమారు 50 శాతం పెరిగినప్పటికీ, అసలు పెరుగుదల ముమ్మందే ఉందనేది కియోసాకి విశ్లేషణ.దీనికి ప్రధానంగా 3 రంగాలు కారణమవుతున్నాయిఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ -- డేటా సెంటర్లు: ాూ× టెక్నాలజీ వేగంగా విస్తరిస్తుండటంతో భారీ డేటా సెంటర్ల నిర్మాణం పెరుగుతోంది. వీటిలో విద్యుత్ ప్రసారానికి రాగి అత్యంత కీలకం.ఎలక్ట్రిక్ వాహనాలు: సాధారణ పెట్రోల్, డీజిల్ కార్లతో పోలిస్తే ఎలక్ట్రిక్ వాహనాలలో 3 నుంచి 4 రెట్లు ఎక్కువ రాగిని ఉపయోగిస్తారు.గ్రీన్ ఎనర్జీ -- పవర్ గ్రిడ్లు: సోలార్, విండ్, గ్లోబల్ పవర్ గ్రిడ్ల ఆధునీకరణకు రాగి వినియోగం విపరీతంగా పెరిగింది.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఏడాదికి 2.8 కోట్ల టన్నులుగా ఉన్న రాగి డిమాండ్.. 2040 నాటికి 4.2 కోట్ల టన్నులకు చేరుకుంటుందని అంచనా.సరఫరా సంక్షోభం -- కాపర్ సిజర్స్ ప్రభావంఒకవైపు డిమాండ్ విపరీతంగా పెరుగుతుంటే, మరోవైపు ప్రపంచ మార్కెట్‌లో రాగి లభ్యత క్రమంగా తగ్గిపోతుంది. ప్రపంచంలోనే అతిపెద్ద రాగి ఉత్పత్తిదారు అయిన చిలీ దేశంలో గనుల ఉత్పత్తి దాదాపు 9.5శాతం పడిపోయింది. గత రెండు దశాబ్దాలుగా మైనింగ్ గనుల్లో లభించే రాగి ఖనిజ నాణ్యత తగ్గిపోయింది. ఫలితంగా గతంలో లభించినంత రాగిని వెలికితీసేందుకు ఇప్పుడు 20శాతం అదనంగా గనులను తవ్వాల్సి వస్తోంది. డిమాండ్ విపరీతంగా పెరగడం, అదే సమయంలో సరఫరా పడిపోవడాన్ని కియోసాకి కాపర్ సిజర్స్‌గా అభివర్ణించారు. ఈ కత్తెర కత్తిరింపు ధోరణి వల్ల రాగి ధరలు భవిష్యత్తులో మరింత మండే అవకాశం ఉంది.ఇన్వెస్టర్లకు కియోసాకి ఇచ్చిన కీలక సూచనలు..సాంప్రదాయ పొదుపు సరిపోదు: బ్యాంకులు, ఫిక్స్ డిపాజిట్ల వంటి పాతపద్ధతి పొదుపు మార్గాలకే పరిమితమైతే ద్రవ్యోల్బణం, మారుతున్న ఆర్థిక పరిస్థితుల వల్ల నష్టపోతారని ఆయన హెచ్చరించారు.స్మార్ట్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజీ: “ఏ ఒక్క మైనింగ్ కంపెనీ గెలుస్తుందో ఊహించడం కంటే.. మారుతున్న ఈ గ్లోబల్ ట్రెండ్స్ వల్ల ఎలాంటి పరిస్థితుల్లోనైనా లాభపడే రంగాలు, సంస్థల పై దృష్టి పెట్టడమే ఉత్తమం” అని తన రిచ్ డాడ్

## బుడ్డోడి దూకుడు వెనుక సీక్రెట్ ఏంటి?




జింబాబ్వే పర్యటనలో ఉన్న భారత క్రికెట్ జట్టు తొలి టీ20 పోరులోనే తన విశ్వరూపాన్ని ప్రదర్శించింది. వరుసగా మ్యాచ్‌లు జరుగుతున్న ఈ సుదీర్ఘ సిరీస్‌లో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది మాత్రం భారత్ వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీ. మైదానంలోకి దిగిన నిమిషం నుంచే జింబాబ్వే బౌలర్లపై విరుచుకుపడిన వైభవ్, సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిపిస్తూ మైదానాన్ని హోరెత్తించాడు.18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ!హరారే స్పోర్ట్స్ క్లబ్ మైదానంలో వైభవ్ ఆడిన ఇన్నింగ్స్ క్రికెట్ అభిమానులను మంత్రముగ్ధులను చేసింది.కేవలం 19 బంతుల్లో 50 పరుగులు: వైభవ్ కేవలం 18 బంతుల్లోనే తన అర్ధసెంచరీ పూర్తి చేసి, మొత్తం 19 బంతుల్లో 4 ఫోర్లు, 4 భారీ సిక్సర్లతో 50 పరుగులు సాధించాడు.స్ట్రైక్ రేట్ సంచలనం: 263కు పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసి ప్రత్యర్థి బౌలర్లకు కోలుకోలేని షాక్ ఇచ్చాడు.!తిరగరాసిన రికార్డుల చిట్టా..అతిపిన్న వయస్కుడిగా రికార్డు: అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అతి చిన్న వయస్సులోనే అర్ధసెంచరీ సాధించిన ఆటగాడిగా వైభవ్ ప్రపంచ రికార్డు నెలకొల్పాడు.వేగవంతమైన ఫిఫ్టీ: టీ20ల్లో భారత్ తరఫున అత్యంత వేగంగా 50 పరుగులు సాధించిన కొద్దిమంది దిగ్గజ ఆటగాళ్ల సరసన ఈ యువ సంచలనం చోటు దక్కించుకున్నాడు.హరారే గ్రౌండ్‌లో రికార్డు నమోదు: హరారే వేదికగా టీ20 ఇన్నింగ్స్‌లో అత్యుత్తమ స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా కొత్త మైలురాయిని చేరుకున్నాడు.

భారత్ ఆధిపత్యం, సిరీస్ సమీకరణాలు..

గత కొన్ని టీ20 మ్యాచ్‌ల్లో హెచ్చుతగ్గులు ఎదుర్కొన్న టీమ్ ఇండియా, ఈ సిరీస్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో బరిలోకి దిగిన భారత యువ జట్టు, వైభవ్ ఇచ్చిన మెరుపు ఆరంభంతో మ్యాచ్‌పై పూర్తి పట్టు సాధించింది. జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా సేన భారత బ్యాటర్ల ధాటికి చేతులెత్తేసింది. బ్యాక్-టు-బ్యాక్ మ్యాచ్‌లతో కొనసాగుతున్న ఈ సిరీస్‌లో భారత్ తమ విజయ పరంపరను ఇలాగే కొనసాగించాలని పట్టుదలగా ఉంది.

## ఆల్‌టైమ్ రికార్డ్ ధరతో పోలిస్తే వెండి రూ.2 లక్షలు తక్కువ! ఇప్పుడు కొంటే..

భారత బులియన్ మార్కెట్‌లో గత కొద్ది నెలలుగా వెండి ధరలు తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నాయి. ఒకప్పుడు వరుస రికార్డులు సృష్టించిన వెండి ధరలు ఇప్పుడు భారీగా క్షీణించాయి. ఈ ఏడాది జనవరిలో వీజశలో వెండి ఫ్యూచర్స్ కిలోకు సుమారు రూ.4.39 లక్షల నుంచి రూ.4.57 లక్షల వరకు ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయిని తాకగా, ప్రస్తుతం ధరలు రూ.2.38 లక్షల నుంచి రూ.2.41 లక్షల పరిధికి పడిపోయాయి. అంటే గరిష్ఠ స్థాయి నుంచి దాదాపు రూ.2 లక్షల నుంచి రూ.2.16 లక్షల వరకు విలువ కోల్పోయింది.కారణాలేంటి?ఈ భారీ పతనానికి అనేక అంతర్జాతీయ కారణాలు ఉన్నాయి. అమెరికా డాలర్ బలపడటం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు ఎక్కువకాలం అధిక స్థాయిలో ఉండే అవకాశం, పెట్టుబడిదారుల భారీ ప్రాఫిట్ బుకింగ్, అంతర్జాతీయ మార్కెట్లలో రిస్క్-ఆఫ్




సెంటిమెంట్ వెండి ధరలను కిందకు లాగాయి. గతంలో వేగంగా పెరిగిన ధరల్లో ఊహాజనిత కొనుగోళ్లు కూడా ఈ పతనానికి కారణమయ్యాయని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే దీర్ఘకాలిక దృశ్యం మాత్రం పూర్తిగా ప్రతికూలంగా లేదని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. వెండి కేవలం విలువైన లోహమే కాదు, పారిశ్రామిక అవసరాలకు కూడా కీలకమైన ముడిసరుకు. సోలార్ ప్యానెల్లు, ఎలక్ట్రిక్ వాహనాలు (జుఎలు), బ్యాటరీలు, సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీలో వెండి వినియోగం ప్రతి ఏడాది పెరుగుతోంది. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా గనుల ఉత్పత్తి అంత వేగంగా పెరగకపోవడంతో డిమాండ్-సరఫరా అంతరం భవిష్యత్తులో ధరలకు మద్దతు ఇవ్వొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.కియోసాకి ఏం చెబుతున్నారంటే..?

రిచ్ డాడ్ పూర్ డాడ్ పుస్తక రచయిత, పెట్టుబడి నిపుణుడు రాబర్ట్ కియోసాకి కూడా వెండిపై ఇప్పటికీ ఆశావహంగానే ఉన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పెద్ద సంక్షోభం వచ్చే అవకాశాలను ప్రస్తావిస్తూ, సంప్రదాయ కరెన్సీల కంటే బంగారం, వెండి, బిట్‌కాయిన్



## నార్త్.. సౌత్.. అనే గొడవ వద్దు.. రాకింగ్ స్టార్ యశ్ స్పీచ్..

హీరో యశ్ తన తాజా చిత్రం టాక్సిక్ ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో ప్రసంగిస్తూ, దేశంలోని నార్త్-సౌత్ విభజనపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో యువతకు స్ఫూర్తినిచ్చే సందేశాన్ని అందించారు. "ఇండియన్ సిస్టంలో చాలా రాష్ట్రాలు ఉన్నాయి. అందరికీ తమ భాష అంటే చాలా ప్రేమ. అయితే, ప్రస్తుతం అందరూ కలిసి రావాల్సిన సమయం ఆసన్నమైంది" అని యశ్ స్పష్టం చేశారు. ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని చూసే వారిని, లేదా ఈ అంశంపై రాజకీయాలు చేయాలనుకునే వారిని ఎవరూ పట్టించుకోవద్దని ఆయన ప్రేక్షకులను, ముఖ్యంగా యువతను కోరారు"మీరు కష్టపడితే, మన దేశంలో ఏ రాష్ట్రానికి వెళ్లినా, ఎక్కడికి వెళ్లినా అదే ప్రేమ దొరుకుతుంది. మన దేశంలో ఎక్కడ నుంచి ఎవరైనా వచ్చి మంచి పని చేసినా, అంతే ప్రేమ మీరు ఇస్తారు. ఆ నమ్మకం నాకు ఉంది" అని యశ్ తన ప్రసంగంలో నొక్కి చెప్పారు. ఈ మాటలు ప్రాంతీయ భేదాలను పక్కన పెట్టి మానవత్వాన్ని, కృషిని గౌరవించాలని సూచిస్తాయి. తన సందేశానికి మరింత బలం చేకూర్చేందుకు, యశ్ ఒక చిన్న స్ఫూర్తిదాయక కథను పంచుకున్నారు. మొట్టమొదట స్టీమ్‌బోట్ ఇంజిన్‌ను ఆవిష్కరించినప్పుడు జరిగిన సంఘటనను ఆయన వివరించారు. "ఫస్ట్ టైం ఎవరో ఒక స్టీమ్‌బోట్ ఇంజిన్ ఇన్వెంట్ చేసినప్పుడు, దే వాంటెడ్ టు షో ఇట్ టు ది హోల్ వరల్డ్ అంట. అప్పుడు అక్కడ ఉన్న సిటీలో ఎవ్రీబడీ వెంట్ టు విట్నెస్ ఇట్. కానీ విట్నెస్ చేసే వెళ్లే మనిషి అందరూ ఏం చెప్పారంట, అరే ఇది ఎలా జరుగుతుంది రా. ఇది ఎలా జరగొచ్చు. ఏదో స్టీమ్ అంట. ఆ స్టీమ్ తో బోట్ ముందు పోతుంది అని. థిస్ విల్ నెవర్ హ్యాపెన్ అని మాట్లాడుతూ, దే వర్ స్పీకింగ్ అబౌట్ ఇట్" అని యశ్ వివరించారు.ప్రజలు స్టీమ్‌బోట్‌ను అనుమానించినా, అది మొదలైందని, ముందుకు కదిలిందని ఆయన గుర్తు చేశారు. "స్టార్ట్ అవ్వలేదురా, స్టార్ట్ అయ్యే ఛాన్సే లేదు అన్నవారు, అది స్టార్ట్ అయ్యాక నోరు మూయలేదు. మూవ్ అవ్వదు అన్నవారు, అది కదిలాక కూడా తమ మాట మార్చుకోలేదు. అది ఆగిపోదు, ఎక్కడో క్రాష్ అవుతుంది, మునిగిపోతుంది అన్నారు" అని యశ్ చెప్పగా, ప్రేక్షకులు ఆలోచనలో పడ్డారు. "సో, వాట్ ఐ యామ్ ట్రైయింగ్ టు టెల్ ఈజ్, లైఫ్‌లో, ఇన్ లైఫ్ మీరేం చేసేకి వెళ్లినా, ఇలాగే మాట్లాడేవాడు మాట్లాడుతూనే ఉంటారు. డోంట్ లిజన్ టు ఎనీబడీ. కీప్ గోయింగ్. సక్సెస్ విల్ బీ యువర్స్. విత్ మై ఎక్స్పీరియన్స్, ఐ హావ్ రియలైజ్డ్ దట్. సో, ఐ వుడ్ లవ్ టు షేర్ దట్ విత్ యు" అని యశ్ తన వ్యక్తిగత అనుభవాన్ని జోడించి యువతకు సందేశమిచ్చారు. జీవితంలో ఎలాంటి ప్రతికూల వ్యాఖ్యలను పట్టించుకోకుండా, తమ లక్ష్యం వైపు దృఢంగా ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ సందేశం సినీ రంగంలో, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనేందుకు స్ఫూర్తినిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఈ ఈవెంట్ హైదరాబాద్‌లోని మల్లారెడ్డి యూనివర్సిటీలో జరిగింది.

## జిమ్ చేయను.. కానీ రోజూ ఆ ఒక్క పని మాత్రం చేస్తా

తెలుగు చిత్ర పరిశ్రమలో న్యాచురల్ స్టార్ గా పేరు సంపాదించుకున్నారు హీరో నాని. వరుస హిట్లతో ఫుల్ జోష్ మీదున్నారు. ప్రస్తుతం ది ప్యారడైజ్ చిత్రంలో నటిస్తున్నారు. కొన్నినెలలుగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాను త్వరలోనే రిలీజ్ చేయనున్నారు. ఇదిలా ఉంటే.. నాని జిమ్ అసలు జిమ్ చేయరు. ఎప్పుడూ తన జిమ్ వీడియోస్, ఫిట్నెస్ వీడియోస్ సైతం షేర్ చేయరు. గతంలో ఓ ఇంటర్వ్యూలో నాని తన ఈ లుక్ వెనుక ఉన్న రహస్యాలను, తన వ్యక్తిగత ఫిట్‌నెస్ మంత్రాలను వెల్లడించారు. తాను జిమ్‌కు వెళ్లకపోయినా, ఎప్పుడూ ఫిట్‌గా, ఆరోగ్యంగా ఎలా ఉండగలరో ఆయన వివరించారు. కొత్త సినిమా హాయ్ నాన్నలో యవ్వనంగా కనిపించడం గురించి అడిగినప్పుడు, నాని దీనికి అనేక కారణాలు ఉన్నాయని తెలిపారు. "కొద్దిగా బరువు తగ్గాను. దసరా తర్వాత గడ్డం తీసి, హెయిర్ స్టైల్ మార్చడం వల్ల లుక్ మారింది. కొంచెం హెయిర్ గ్రూమ్డ్ గా ఉంది. చిన్న స్టబుల్ (గడ్డం) ఉండటం వల్ల కూడా నీట్‌గా కనిపిస్తుంది. అలాగే, నా కాస్ట్యూమ్స్, ముంబైకి చెందిన ఓ ఆపరేటెడ్ కంపెనీ డిజైన్ చేయడం వల్ల ఒక క్లాస్ ఉంది. అన్నిటికంటే ముఖ్యంగా, సినిమాటోగ్రాఫర్ సాను జాన్ వర్గీస్ ఒక మెజీషియన్ లాంటివారు. ఆయన బ్రిలియంట్ సినిమాటోగ్రఫీ వల్ల నాకు ఒక మంచి లుక్ వచ్చింది. ఇవన్నీ కలిపి నాకు ఈ యంగ్ లుక్ రావడానికి దోహదపడ్డాయి" అని నాని స్పష్టం చేశారు.శారీరక శ్రమ, ఆహారపు అలవాట్లపై తన అభిప్రాయాలను వెల్లడిస్తూ, తాను జిమ్‌లో అధిక వ్యాయామాలు, స్ట్రెంత్ ట్రైనింగ్ లేదా వెయిట్ లిఫ్టింగ్ చేయనని నాని తెలిపారు. "నేను కేవలం కార్డియో మాత్రమే చేస్తాను. నేను ఎప్పుడూ స్థిరమైన బరువును కలిగి ఉంటాను. దీనికి ప్రధాన కారణం నేను నిరంతరం పని చేయడమే" అని నాని అన్నారు. "పని చేయడమే అత్యంత ముఖ్యమైన విషయం. మనం ఇంట్లోనే కూర్చుంటే సహజంగానే బరువు పెరుగుతాం. పనిలో నిమగ్నమైతే మనం ఫిట్‌గా ఉండగలం" అని ఆయన వివరించారు.ఆహారపు అలవాట్ల విషయానికి వస్తే, నాని చాలా విలక్షణమైన పద్ధతిని అనుసరిస్తారు. "నేను ప్రతిదీ, ఏదైనా తింటాను" అని ఆయన చెప్పారు. ఆహార నిపుణుడిగా తాను చెప్పలేనప్పటికీ, తన పరిశీలన ప్రకారం, బరువు తగ్గడానికి డైట్లు పాటించేవారు, కొన్ని ఆహారాలు మానేసినవారు దీర్ఘకాలంలో తిరిగి బరువు పెరుగుతారని ఆయన అభిప్రాయపడ్డారు. "శరీరాన్ని టార్చర్ చేయకూడదు. మానేసి సలాడ్‌లకు మారితే శరీరం దానికి సిద్ధంగా ఉండదని, ఒత్తిడికి గురవుతుందని నాని హెచ్చరించారు. "ఇది నా అవగాహన" అని చెబుతూ, ఇప్పుడు మళ్లీ అందరూ తమ మూలాలకు తిరిగి వస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు డైట్ల పేరుతో అనేక పద్ధతులు ప్రచారంలో ఉన్నాయని, కానీ అవి దీర్ఘకాలంలో ఆరోగ్యానికి మంచివి కావని అన్నారు. "మీరు ఏదైనా తినండి, కానీ నియంత్రణ, క్రమశిక్షణ కలిగి ఉండండి. అదే జీవితంలో ముఖ్యమైనది" అని నాని తన ఫిట్‌నెస్ గురించి చెప్పుకొచ్చారు.





## నన్ను పెళ్లి చేసుకోవాలంటే ఒక్క మెసేజ్ చేయండి.

.హీరోయిన్ రేఖ వేదవ్యాస్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఆనందం సినిమాతో తెలుగులో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. అప్పట్లో తెలుగులో ఆమె క్రేజీ హీరోయిన్. అయితే చాలా కాలంగా సినిమాలకు దూరంగా ఉన్న ఆమె.. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితం, ప్రేమ, వివాహ బంధాలపై ఆసక్తికర విషయాలు పంచుకుంది. తాను ఇప్పటికీ సింగిల్‌గానే ఉన్నానని, బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌లాగే తాను కూడా సింగిల్‌గా మిగిలిపోతానేమోనని రేఖ సరదాగా అన్నారు. తన సింగిల్ స్టేటస్‌ను ఎవరూ నమ్మడం లేదని, ఎందుకంటే ఎవరో ఒకరు ఉంటారులే అని అందరూ అనుకుంటారని చెప్పుకొచ్చారు. తనకు కాబోయే జీవిత భాగస్వామి ఎలా ఉండాలనే ప్రశ్నకు రేఖ ఆసక్తికర సమాధానమిచ్చారు. పెద్ద ప్లానింగ్ ఏమీ లేదు. వంద పాయింట్ల లిస్టు అనేది యవ్వనంలో ఉండేది. ఇప్పుడు అంతా లేదు, అని ఆమె చెప్పారు. పర్‌ఫెక్ట్ హ్యూమన్ బీయింగ్ ఎవరూ కాదని, తానూ కాదని అన్నారు. కేవలం మంచి మనసున్న వ్యక్తి అయి, తనను ప్రేమించేవాడైతే చాలని రేఖ స్పష్టం చేశారు. భాగస్వామి ఎత్తు, రంగు వంటివి ముఖ్యం కాదని, హృదయం గొప్పదని, అదే శాశ్వతమని అన్నారు.మెసేజ్ చేయవచ్చని రేఖ ఆహ్వానించారు. అయితే, టైం పాస్ కోసం కాకుండా, సీరియస్‌గా పెళ్లి చేసుకోవాలనుకునేవారు మాత్రమే మెసేజ్ చేయాలని ఆమె షరతు విధించారు. లవ్, క్రష్, ఇన్ఫాట్యుయేషన్, ఆబ్సెషన్ మధ్య వ్యత్యాసాన్ని వివరిస్తూ, క్రష్ అంటే ఒక హీరోపై లేదా కాలేజీలో ఒకరిపై ఇష్టం

## ఆ ఒక్క హీరోతో 12 సినిమాలు చేస్తే పది హిట్ అయ్యాయి.



దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు సినిమాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వెంకయ్యనాయుడు వంటి ప్రముఖులు కూడా ఆయన సినిమాలు "స్వర్గాన్ని నేలమీదకు దించినట్టు" ఉంటాయని ప్రశంసించారు. ఒక హీరోయిన్‌ను ఇంత అందంగా మరే దర్శకుడు చూపించలేదని, హీరోయిన్ ఎంట్రీ షాట్‌లు పూల మధ్యలో చూపించడం తన ప్రత్యేకత అని వ్యాఖ్యాత అన్నారు. తన కెరీర్ తొలినాళ్లలో "జ్యోతి", "ఆమె కథ", "అమరదీపం" వంటి లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతో విజయం సాధించారు రాఘవేంద్రరావు. ఈ చిత్రాల తర్వాత ఇలాంటి అవకాశాలు చాలా వచ్చినా, కేవలం అలాంటి చిత్రాలకే పరిమితం కాకుండా సరైన సమయం కోసం వేచి చూశానని, అది "అడవిరాముడు" చిత్రానికి దారితీసిందని ఆయన వివరించారు.ఎన్టీఆర్ కథానాయకుడిగా రూపొందించిన "అడవిరాముడు" కేవలం 38 రోజుల్లో చిత్రీకరణ పూర్తి చేసుకుని, అప్పట్లో నాలుగు కోట్ల రూపాయల వసూళ్లతో, నేటి ఐదు వేల కోట్ల రూపాయలకు సమానమైన విజయాన్ని సాధించిందని తెలిపారు. ఈ చిత్రం కోసం ఎన్టీఆర్‌ను ఏనుగుపై చూపించే ఆలోచన, కథను అడవి నేపథ్యానికి మలచడం వంటి ఎన్నో



## అబ్బబ్బా.. క్రేజీ జోడి భయ్యా.. ప్రభాస్ సరసన ఆ స్టార్ హీరోయిన్..?

పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక యాక్షన్ డ్రామా 'స్పిరిట్' (రాజుఖతీఫ్). కాంబినేషన్ ప్రకటన నుంచే ఈ సినిమాపై సినీ ప్రియుల్లోనూ, అభిమానుల్లోనూ అపారమైన అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ఫిల్మ్ నగర్ వర్గాల్లో ఒక ఆసక్తికరమైన వార్త చక్కర్లు కొడుతోంది. ఈ భారీ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కత్రినా కైఫ్ ఒక పవర్ ఫుల్ పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన మాత్రం రాలేదు.

ఇప్పటికే ఈ చిత్రంలో కథానాయికగా 'యానిమల్' ఫేమ్ త్రిప్తి ద్రిమి నటిస్తున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా వెల్లడించింది. అయితే కత్రినా కైఫ్‌ను సెకండ్ హీరోయిన్‌గా కాకుండా, కథలో అత్యంత ప్రాధాన్యత ఉన్న, కథను మలుపు తిప్పే ఒక విశిష్టమైన పాత్ర కోసం సంప్రదించినట్లు టాక్. ఒకవేళ ఇది నిజమైతే, వెండితెరపై ప్రభాస్ – కత్రినా కాంబినేషన్ అభిమానులకు అసలైన విజువల్ ఫీస్ట్‌గా మారనుంది. కత్రినా కైఫ్‌కు తెలుగు పరిశ్రమతో పాత అనుబంధమే ఉంది. గతంలో ఆమె విక్టరీ వెంకటేష్ సరసన 'మల్లీశ్వరి', నందమూరి బాలకృష్ణ సరసన 'అల్లరి పిడుగు' చిత్రాల్లో నటించి తెలుగు ప్రేక్షకులను అలరించారు.

ఇప్పటికే ఈ చిత్రంలో కథానాయికగా 'యానిమల్' ఫేమ్ త్రిప్తి ద్రిమి నటిస్తున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా వెల్లడించింది. అయితే కత్రినా కైఫ్‌ను సెకండ్ హీరోయిన్‌గా కాకుండా, కథలో అత్యంత ప్రాధాన్యత ఉన్న, కథను మలుపు తిప్పే ఒక విశిష్టమైన పాత్ర కోసం సంప్రదించినట్లు టాక్. ఒకవేళ ఇది నిజమైతే, వెండితెరపై ప్రభాస్ – కత్రినా కాంబినేషన్ అభిమానులకు అసలైన విజువల్ ఫీస్ట్‌గా మారనుంది. కత్రినా కైఫ్‌కు తెలుగు పరిశ్రమతో పాత అనుబంధమే ఉంది. గతంలో ఆమె విక్టరీ వెంకటేష్ సరసన 'మల్లీశ్వరి', నందమూరి బాలకృష్ణ సరసన 'అల్లరి పిడుగు' చిత్రాల్లో నటించి తెలుగు ప్రేక్షకులను అలరించారు.ఆ తర్వాత పూర్తిగా బాలీవుడ్‌కే పరిమితమైన కత్రినా, చాలా కాలం తర్వాత మళ్లీ ఒక భారీ సౌత్ ఇండియన్ ప్రాజెక్ట్‌లో భాగం కాబోతుండటం విశేషం. ఇప్పటికే ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ, 'స్పిరిట్' షూటింగ్ దాదాపు 40 శాతం పూర్తయిందని వెల్లడించారు. ఇందులో ప్రభాస్ ఐపీఎస్ (ఖాా) ఆఫీసర్‌గా, మునుపెన్నడూ చూడని అత్యంత పవర్ ఫుల్ ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నారు. టి-సిరీస్ , భద్రకాళి పిక్చర్స్ సంయుక్తంగా అత్యున్నత

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com